



75
77
19
17
75
77
79
రంగాబాదు జిల్లా
పర్భని జిల్లా
బీదు జిల్లా
ఉస్మానాబాదు జిల్లా
బీదరు జిల్లా

వే. గు. శా. శ్రీయుత

దేశపాండ్యా గోవిందరావు గారు

(Mr. Govind Row, Despande)





పూలతోట గ్రంథమాలా ప్రచురణములు, ౨.

అచింతేంద్రవర విరచితమైన

వేయిస్తంభాలగుడిశాసనము

[శా. శ. ౧౦౮౪ చిత్రభాను సం॥ మాఘ
శు ౧౩ శనివారము.]

(చరిత్రాంశమూలానువాదసహితము)

పరిష్కర్తలు:

విద్వాన్ కం. అప్పన్న శాస్త్రిగారు

(ఆంధ్రచారిత్ర పరిశోధకమండలి, ఓరుగల్లు)

ప్రకాశకులు

పూలతోట గ్రంథమాల

హనుమకొండ, నైజాం.

1934

వెల రు 2-0-0

దీని వెల
రెండు రూపాయలు

మొదటి ముద్రణము 500 ప్రతులు

శ్రీ భావసంవత్సర చైత్రశుద్ధ శ్రీరామనవమి
మార్చి 1934

శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామినాయఁడుగారి
సరస్వతీ పవర్ ప్రెస్‌నందు ముద్రింపఁబడి

పూలతోఁట గ్రంథమాలా సంపాదకునిచే
ప్రకటితము

कृ त ज्ञ ता

अस्त्युत्तरस्यां दिशि दिव्य भूमौ
द्विजेन्द्र वंशेऽजनि देशपाण्ड्य:
सर्वेश भक्त स्सुविशाल भावो
गोविन्द राण्णाम गुणी गुणज्ञ: १

सङ्गीत शास्त्रेऽस्य तु सुप्रवेश:
प्रीत श्च सङ्गीत कला कलापै:
प्रागल्भ्य विज्ञान विशेषताभ्याम्
प्राप्नोति कीर्तिं च प्रभुत्व कार्ये। २

संस्तुत्य भूयो रसिकावतंसम्
तं भूरि सौभाग्य विभूतिमन्तम्
यो याचकानां विविधै: प्रदानै
स्तृप्तिं करो तीह सुधर्मयुक्तै: ३

तस्मै यशो भूषण भूषिताय
गोविन्दरायाय कृतज्ञतां मे
ग्रन्थस्वरूपेण समर्पयामि
पूज्येन भावेन तदङ्कितेन। ४

कं. अ. शास्त्री.

To

Mr. Govinda Rao Despande

Tahsildar. Warangal

H. E. H. the Nizam's Government.

THIS MONOGRAPH

IS

MOST RESPECTFULLY DEDICATED

BY

THE EDITOR.

*

వి ష య సూ చి క

ఛాయాపటముల వివరణ

దేశపటములు


విజ్ఞాపన

ఈ 'వేయి స్తంభాలగుడి శాసనము' వ్రూలతోఁట గ్రంథమాలలో రెండవ గ్రంథము. మొదటి గ్రంథమగు 'మల్లికార్జునరావు' అను నవలను ఇదివఱలో మా చందాదారులు చూచియే యున్నారు.

చిత్రపటముల దిమ్మెలు, దేశపటములు తయారు చేయించుటకు, విషయము సేకరించుటకు, ముద్రణాదికమునకు అయిన మొత్తమును బట్టి దీని కింకను హెచ్చువెల వేయవలసి యున్నను నేటి ఆర్థికసంకటమును బట్టి కొలది వెలయే యేర్పరచినాము. కావున మా చందాదారులు ఈ గ్రంథమును స్వీకరించి ఇంకను ఇట్టి ఉద్గ్రంథములను ప్రకటించుటకు మాకుఁ బ్రోత్సాహము కలిగింపఁగోరుచున్నాము. ఈ శాసనము ప్రకటించుటకు మా కనుమతి యిచ్చిన హైద్రాబాదు ఆర్షవిచారసంఘమువారికి మాకృతజ్ఞత వెల్లడించుచున్నాము. (Vide. L. No. 1215. 2–5–34. of Hyd. Arch. Dept. Hyd. Dn.)

ప్రకాశకులు

The Eastern gate of Thousand Pillared Temple with the inscription stone pillar to the left



వేయిస్తంభాలగుడి తూర్పుద్వారము ;
శాసన శిలాస్తంభము ఎడమ ప్రక్కనఁగలదు

Photo by R. S. Iyer.

పీఠిక

తలపెట్టినదన్ననో తలకు మించినపని. చేసెడిదన్ననో అనుభవముచాలని కృషి. ముందునకుఁ బోయినకొలది వెను కటి దోషములు గోరంతలు కొండంతలై గానవచ్చును. పరి ష్కర్త పడవలసిన పాట్లు పడరాని కష్టములు. నివాసస్థలమా చారిత్రికాధారములకు ఖని. ప్రకటింపవలసి వచ్చినపు డిది యూసరక్షేత్ర మనిన పరిహాసము గాదు. పరిశోధన మొదలు పెట్టినది మొదలు పరుగులెత్తుటయే కదా! పరిశోధించి చూచుకొనుటకుఁ బట్టుమని పది గ్రంథములైన లేని తావున నుండి యిట్టి పనికిఁ బూనికొన్నచో, పలుతావులఁ జేరి 'ప్రాథేయ' పడకుండ పని వెళ్లుటెట్లు? ఇట్టి క్లిష్టపరిస్థితు లలో గ్రంథప్రకటనకు దొరకొని నప్పు డెన్ని లోపము లుండ కుండును? త్రొక్కినదారియే త్రొక్కుట యగుటగూడ తొందఱలంతగా లేకపోయిన వనవచ్చును.

ఇది యిట్లుండనిండు. ఇంకఁ బ్రత్యక్షముగాఁ జూడఁ జాలని కాకతీయాంధ్రుల ప్రాచీనవైభవము పలుగురాళ్ల లోఁ బ్రతిధ్వనించు చున్నది. పట్టణములను గోలుపోయి పాడువడిన ప్రాతగుళ్ల నావరించినది కాఁబోలు. శిథిలావశేష మయ్యును, శిల్పిశిల్పచాతుర్యమును జిక్కులేకుండఁగఁ బ్రద ర్శింపజేయు శివాలయము లీ నిజాంరాష్ట్రమున లెక్కకు మిక్కిలిగా నున్నవి. అట్టి వానిలో మకుట మనఁ దగిన

దీ వేయి స్తంభాలగుడి. వేయి స్తంభాలగుడి యందున్న యీ శాసనమునకు మేము 'వేయి స్తంభాల గుడి శాసన' మని పే రిడితిమి. దీనిని జరిత్రకారులు రుద్రదేవుని అనుమకొండ శాసనమని పేర్కొనుచున్నారు.

శాసనప్రకటనోద్దేశ్యము :—

ప్రత్యక్షదర్శనమువలనను, పండితుల సహాయమువలనను నీ వేయి స్తంభాలగుడి శాసన శ్లోకములకు సరియైన పాఠములను బ్రకటించి కావ్యపాఠకులీ శాసనమునం గల కాకతీయరాజప్రశస్తిని—నీ కావ్యలేశమును—బఠించు ననుకూలము కలుగఁజేయవలె ననుట మా ప్రథమసంకల్పము.

పలువురు ప్రాచ్యపాశ్చాత్య పరిశోధకులు పరామర్శించి విడిచిన యీ శాసనకవి పేరు పదిమంది యాంధ్రులకైనను బరిచిత మయ్యెనా యని మా శంక! పటుతరకావ్య ప్రబంధములను మఱపించు పండితకవి యీశాసనకవి. పేరు? అచింతేంద్రవరుఁడు. ప్రస్తుతము మాకుఁ దెలిసినంతవఱకుఁ గాకతీయరాజప్రశస్తిని బ్రప్రథమమున గానముచేసిన దీ ప్రబుద్ధుఁడే. పండిత సాంప్రదాయమునకుఁ జెందిన శ్రీరామేశ్వర పండితుని కితఁడు తనయుఁడు. అద్వయామృతయతికి శిష్యుఁడఁట! స్వయముగా యతియునై, పంచమహాశబ్ద, మహామండలేశ్వ రే త్యాది బిరుదాంకితుఁడైన శ్రీమత్కాకతి రుద్రదేవునికిఁ బరమగురు వగుట వలనఁ గూడ మన కీయన కావలసిన వాఁడు. పండితుఁడును, కవియు, యతియు నైనట్టి అచిం

తేంద్రవరుని ప్రతిభావిశేషములం దెలిపెడి యీ శాసనమునకు 'అచింతేంద్రవరీయ' మను కావ్యనామమిడి యింతవఱకు శిలోట్టంకితమై యున్న యీతని దివ్యనామము కాకతీయాంధ్రుల సంతతివారమైన మన మనోఫలకములం జిత్రించుకొనున నవు గలుఁగఁజేయ వలె ననుట మా ద్వితీయ సంకల్పము.

వేలకువేలు వ్యయపరచి, మన నిజాం ప్రభుత్వమువారు పాడుపడిన దానిని బాగుచేయించి యుండ, ప్రతివారు నీ దేవాలయమును దర్శించి తద్విషయమైన చారిత్రికపరిజ్ఞానము ప్రత్యక్షము చేసికొనుటకు బదులు అచ్చటి శిలాశాసనముపైఁ గల లిపినిఁ జూచి, యది యే భాషలో నున్నదియో, యెట్లిది వ్రాసిరో, యెట్లిది మనకుఁ దెలియునో, తెలిసికొనఁబోయిన నే మగుదుమో యను నపాత్రపు శంకలను మాత్రము వెల్లడించెడి యనేకుల కీ శాసనములోని సత్యచరిత్రను దేశీయ భాషలో బ్రకటింపవలె ననుట మా తృతీయసంకల్పము.

చేసిన పని :—

పై మా మూడు సంకల్పముల నెఱవేర్ప నుపక్రమణికయే కాక చరిత్రాంశములను పేర, శాసన మందుఁ బేర్కొనఁబడిన చారిత్రిక స్త్రీ పురుషుల యొక్కయు, ప్రదేశముల యొక్కయు సంక్షిప్తములయిన వివరణములను [శాసనాధారముల వలన దేలిన యంశములనుబట్టి బలువు రక్కడక్కడ దెలిపిన వానిలోఁ గొన్నిటిని] నిందుఁ జేర్చితిమి. శాసన మూలము ఱాతిపై నున్న దున్నట్లిచ్చుచు, ఇప్పటి వ్రాత

పద్ధతికిం దెచ్చు తలంపుతోఁ జేసిన సవరణలు వృత్తాకారము ( ) లందును, ఆయి శిథిలమైన తావులందుఁ బూరించిన యక్షరములను, ఆయా శ్లోకములకుఁ జెందిన ఛందోవృత్తముల పేళ్ల తొలి యక్షరములను, శ్లోకముల సంఖ్యలను, వలయితములందు [ ] ను జేర్చి చూపితిమి. శాసనములను జదువు నలవాటుచేసి కొనఁబోవు నారంభకుల మనం బిడి కొనియే మంత విపులముగా సవరించితిమి.

అటుతరువాత, మూలమునందలి శ్లోకము, ఆశ్లోకము క్రిందనే, శ్లోకము ఆతి కేవైపున నెన్నవపఙ్క్తిని నున్నదియో తెలుపు సంఖ్యలను, అటుతరువాత దండాన్వయమును నిచ్చుచు వచ్చితిమి. అందందు నవసర మని తోఁచినవ్వా డెల్లను బుటయడుగు భాగమున 'ఫుట్ నోట్సు' జేర్చుచు వచ్చితిమి.

నిజాంరాష్ట్రమునందలి రాజ్యవిభాగములను దెలుపుటకు మండలముల క్రింద విభజింపఁబడిన పట మొకటియు, శాసనకాలమునాఁటికి కాకతీయరుద్రదేవుని రాజ్యవిస్తీర్ణమును గనఁబరచు దక్షిణహిందూదేశపట మొకటియు, నిజాంరాష్ట్రమున భాషలను బట్టి విభాగింపఁదగిన తెలంగానా, మరాట్వాడా భాగములను దెలుపుటయే కాక తెలంగానాలోని యిప్పటి చారిత్రిక ప్రదేశములను జూపు పట మొకటియు— ఇట్లు, నిజాంరాష్ట్రదేశపటములు రెండును, దక్షిణహిందూదేశ పటముతో గలిపి మొత్తము మూఁడు పటములను—పాఠకుల సౌకర్యముకొఱకు నిందు జతపరచితిమి.

తదుపరి, వేయి స్తంభాలగుడిశాసనములోని చరిత్రాంశముల కక్కరకువచ్చు మఱికొన్ని శాసనములను అనుబంధముగాఁ జేర్చితిమి. శాసనములోని విషయములను బున రవలోకనముకుఁ దెచ్చుకొనుట కనుకూలముగా నుండునట్లు అందలి ముఖ్యపదముల నన్నిటిని నకారాదిగా సమకూర్చిన యనుక్రమణిక గూడ నిచ్చితిమి. అన్నిటికన్న ముఖ్యముగాఁ జారిత్రకగ్రంథమున ఛాయాపటములు లేకుండగఁ జదువవలసివచ్చునంతటి చాద స్తపు బని చేసినవార మనిపించుకొనకుండునట్లు జక్కని ఛాయాపటములను గొన్ని సంగ్రహించి యిందుఁ గూర్చితిమి. చేయవలసినది లేక చెప్పుకొనవలసిన పొరపాట్లను శుద్ధపత్రమునందు జూపించితిమి.

ముఖ్యసవరణములు:—

శుద్ధపత్రములో నిచ్చినను, బీఠికలోఁ గూడ నెత్తి చూపఁదగిన కొన్ని గొప్ప ప్రమాదముల నీ క్రింద నిచ్చుచున్నాము.

౧. ఉపక్రమణిక మూడవ పుటలో మధ్య పేరాలో మొదటి యారు పఙ్క్తులను నిట్లు చదువుకొనవలెను.

“ఇతనికి ముందు రాజా ధర్మ వెంకటఅశ్వారావుగారు తెలుపఁగా బెంగాలు ఏషియాటిక్ సొసైటి జర్నలులో (vol. II-P. P. 901) దీనిని గూర్చి ఆ సొసైటి కార్యదర్శిగారు వ్రాయుచు శాసనకాలము ను శా. శ. ౧౦౫౪ అని తెలిపిరనియును, బొంబయి బ్రాంచి రోయల్ ఏషియాటిక్ సొసైటి జర్నలు (vol X-P. P. 46) లో డాక్టరు భావుదాజిగారనువారు దీని విషయమై వ్రాయుచు, శాసనకాలమును శా. శ. ౧౦౭౪ అని ప్రకటించిరనియును ఫ్లీటు పండితుఁడు తెలిపినాఁడు.”

౨. వే. గు. శా. పుట ౧౩. మొదటి పఙ్క్తి 'బెంగాలు ఏషియాటిక్ రోయలు సొసైటిలో' అనుదానిని 'బొంబయి బ్రాంచి రోయల్ ఏషియాటికు సొసైటి జర్నలు' అని మార్చుకొనవలయును.

౩. రుద్రదేవుని భార్య అన్నమదేవుల ప్రసక్తి తెచ్చిన స్థలమున (పుట ౨౫) చివర నాలుగు పఙ్క్తులనే కాక మఱియొక పుటలోనికిఁ బ్రాకిన ఆక్షేపాయంతయు 'బూర్తిగా విడిచివేయఁ దగిన దనియు' ఈ విషయమునే మరల ప్రసంగించిన ౩౪ వ పుటలోని చివర మూఁడు పఙ్క్తులలోను మాత్రమే కాక తరువాత పుటలోనికి నడచిన వాక్యాంతము వఱకుఁ గూడ విడిచివేయ దగినదనియుఁ బాఠకులకు విన్నవించుకొనుచున్నాము.

౪. ౩౯ వ పుటలోఁ జివర పఙ్క్తిలో 'ఈ శాసనకాలము శా. శ. ౧౧౪౧-౧౨౧౯-౨౦' అని యున్న దానిని శా. శ. ౧౦౪౧ అనగా ౧౧౧౯-20 అని మార్చుకొనవలెను.]

అరసున్నలు విడిచిన సందర్భములను శుద్ధపత్రములో స్థలసంకోచముచేఁ దెలుప మానితిని. అందునకు బండితులు మన్నింతురుగాక. దేశపటములో 'నది' యనవలసినచోట్ల 'నధి' యని యచ్చుపడినది. ఇట్లే మఱికొన్ని ప్రమాదములా పటములం దున్న వానిని పాఠకులు సవరించుకొనఁ బ్రార్థితులు.

మా కీ శాసనములోని శ్లోకములను సమన్వయించుకొనుటలో మిక్కిలి సహాయపడిన సంస్కృతపండితులకు మేము మాకృతజ్ఞతఁ దెలుపవలసిదని తెలుపుచు అందు ముఖ్యముగా నీ యిద్దఱినిఁ బేర్కొనకుండ నుండఁజాలము.

(1) బ్రహ్మశ్రీ వేమూరి సీతారామశాస్త్రిలుగారు,
ముక్కిరాలపాడుగ్రామము, పశ్చిమగోదావరిజిల్లా.

(2) శ్రీమాన్ కోయిల కందాళై రంగాచారిగారు,
వరంగల్, నైజాం.

మాకుఁ బరిశోధించుటకుఁ గావలసిన గ్రంథములను రిపోర్టులను తమయొద్ద నున్న వానిని మమ్ము జూడనిచ్చిన శ్రీయుత భావరాజు వెంకటకృష్ణారావుగారికిని, వేయి స్తంభాలగుడి 'హాఫ్‌టోనుబ్లాకు' (Halftone block) నీపుస్తకమునందు వేసికొన నెరు విచ్చిన మ. రా. శ్రీ కోకల సీతారామ శర్మగారికిని, ఇచ్చటి ఫొటోగ్రాఫరగు మ. రా. శ్రీ చంద్ర మౌళీశ్వరుగారి యొద్దనుండి ఫొటోలను గొన్ని తెప్పించి యిప్పించిన శ్రీయుత గోవిందరావుగారికిని, హానుమకొండ కోటలోని 'జైనశిల్ప' మను చక్కని ఛాయాపటము నిచ్చిన శ్రీ ఆర్. సుబ్రహ్మణ్య అయ్యరుగారికిని (B.Sc., B.T.) మా ప్రత్యేక కృతజ్ఞతాభివందనములు సమర్పింపవలసి యున్నది.

మేము సంకల్పించిన యీపనికి నాదరణపూర్వకముగా ధనసహాయము చేసిన శ్రీయుత గోవిందరావు దేశపాండ్యా గారు మాకుఁ గల్పవృక్షముకీతి సహాయపడి యుండనిచో మా యీ గ్రంథము ప్రకటించుటయే దుర్లభ మయ్యెడిది గావున శ్రీ గోవిందరావుగారికి మా సహస్రకృతజ్ఞతాభివందనము లర్పించుచు శ్రీవారికి బరమేశ్వరుఁ డాయురారోగ్యైశ్వర్యముల నిచ్చి సదా సంరక్షించుగాక యని వేవిధంబుల బ్రార్థించుచున్నవారము.

దేశపటములను జక్కగా ముద్రించి యిచ్చిన హైద్రాబాదు 'మక్తబె ఇబ్రాహీం పవరు ప్రెస్' వారికిని, మిక్కిలి యోపికతో ఇంతకుముందువలెనే యీ శాసనముద్రణవిషయమందును మిక్కిలి నేర్పుతో ముద్రించి యిచ్చిన సరస్వతీ పవర్ ప్రెస్ ప్రొప్రయిటరు గారైన శ్రీయుత అద్దేపల్లి లక్ష్మణస్వామినాయఁడుగారికిని మా కృతజ్ఞత వెల్లడిచేయకుండగ నీ పీఠికను ముగింపఁజాలము.

ఈశాసనము పరిష్కరించి ప్రచురించుటకు సహాయపడిన గ్రంథములను, పత్రికలను నీక్రింద నుదహరించి ఆపత్రికాధిపతులకును గ్రంథకర్తలకును మా కృతజ్ఞతను దెలుపుచున్నాము.

1. తెలంగానాశాసనముల సంపుటము ముఖ్యముగా వేయిస్తంభాలగుడిశాసనము (ప్రచురింపఁబడనిది)
2. Journal of Andhra Historical Research Society, (ఆంధ్రేతిహాస పరిశోధక సంఘపత్రికసంచికలు) especially the essay on 'The political History of Kakateeyas' by Mr. M. Ramarow B. A., (hons), B. Ed.
3. సుజాత పత్రికాసంపుటములు.
4. ఆంధ్రులచరిత్ర—II వ భాగము.
5. కళింగ సంచికలోని శ్రీయుత మః సోమశేఖరశర్మగారి "కాకతీయులు ; కళింగము" అను వ్యాసమును.

,6 Epigraphical Reports of Madras Government.
7. South Indian Inscriptions Vol. IV.
8. Epigraphica Indica Vol. IX.
9. Indian Antiquary Vol. XI.
(Monograph Edited by Dr. Fleet.)
10. ఆంధ్రకవుల చరిత్ర వ భాగము నూతనముద్రణము.
(శ్రీ కం॥ వీ॥ పంతులుగారిది)
11. Hyderabad Archaeological Series No. 3.
ఇతర గ్రంథములు, వ్యాసములును.

ఈ గ్రంథమున—బ్రమాదవశముననేమి యజ్ఞానవశముననేమి—దొర్లుట సంభవించిన ప్రమాదములను, లోపములను పండితులైనవారు సదయ హృదయులై వెల్లడించుచో, దగురీతి వారికి మా కృతజ్ఞతను దెలుపుకొని తప్పులయినవానిని సవరించుకొనఁగలమని ఆంధ్ర పాఠకులకు మనవిచేసికొనుచున్నాము.


ఇట్లు
పరిష్కర్త
వేయిస్తంభాలగుడిశాసనము.

ఈ గ్రంథమునందు వాడఁబడిన సాంకేతిక పదములు.

ప=పఙ్క్తి
శ్లో=శ్లోకము
చూ=చూడు
ప. సం=పరిశోధక సంఘము.
ఆ. చ. రెం. భా }
ఆం. చ. 2 భాగము } =ఆంధ్రుల చరిత్ర రెండవ భాగము.
ఆం. క. చ. మొ. భా=ఆంధ్రకవుల చరిత్ర మొదటి భాగము.
త. చో=తెలనాఁటి చోళులు (చూ. దక్షిణ హిందూదేశ పటము)
చేర. దే. చేరదేశము. ,,
కందా. కందారము. ,,
సం=సంపుటము. (పత్రికను బేర్కొనినప్పుఁడు)
శార్దూ }
శా. } =శార్దూల విక్రీడితమ్.
వసం=వసంతతిలకా వృత్తము.
ఆర్యా=ఆర్యా వృత్తము.
అ. పా. అతిపాఠము=అతిమీద అనుట.
మందా=మందాక్రాంత వృత్తము.
ద. పై.=దక్షిణపు పైపు.
తూ. పై=తూర్పు పైపు.
శా. ప. శాసన పఙ్క్తి.
68 శా. ప. 5-46 అని యున్న దానిలో 68, పుట సంఖ్యగాను, 5-46, మూలములోని శాసన పఙ్క్తిగాను పాఠకులు గుర్తింపవలెను: ఇట్లే అంతటను తెలిసికొనఁ దగు.

వే. గు. శా.

Thousand Pillared Temple; Anumakonda



అనుమకొండలోని వేయిస్తంభాలగుడి

By courtesy of Mr. K. Sitarama Sarma, Editor of Andhrabhyudaya

వేయిస్తంభాలగుడిశాసనము

ఉపక్రమణిక

ఈ శాసనము చెక్కఁబడిన ఱాయి అనుమకొండలోని సహస్ర స్తంభదేవాలయావరణములోఁ దూర్పుద్వారము కడ నెడమచేతి వైపునఁ గలదు. ఈ శిల నాలుఁగు పలకలు గలది. దీనిపైఁ గల యక్షరములు మిక్కిలి స్ఫుటముగా నున్నవి. ఇది యొక ఱాతి పీఠమునకు నిలువుగా నుండు నట్లు బిగింపఁ బడినది. ఈ శాసనశిల_శిఖరము, క్రింది పీఠము, గాక, శిల్పము అక్షరములు గల ఱాతిభాగము_కొలతలు ఈక్రింది విధముగానున్నవి.

మొదటివైపు (పశ్చిమము)

ఎత్తు 6 అ. 9 అం. వెడల్పు 2 అ. 2 అం. అక్షరములు గలభాగము 4 అ. 8 అం. ఎత్తు.

రెండవవైపు (దక్షిణము)

ఎత్తు 6 అ. 9 అం. అక్షరములు గల భాగము 5 అ. వెడల్పు 1 అడుగు.

మూడవవైపు (తూర్పు)

ఎత్తు 6 అ. 9 అం. వెడల్పు 2 అ. 2.5 అం. అక్షరములు శిల్పమునకు రెండువైపుల వ్రాయఁబడి మధ్య కొంత విడువఁబడినది. దానియెత్తు 1 అ. 6 అం. వెడల్పు 1 అ. 10 అం. నుండి 1 అ. 11 అం. వఱకు.

నాల్గవవైపు (ఉత్తరము)

ఎత్తు 6 అ. 9 అం. వెడల్పు 1 అ. 7 అం.

అక్షరములున్నభాగము 1 అ. 10 అం. ఎత్తు. 1 అడుగు వెడల్పు.

పై నాల్గువైపులగల శిల్పము :—

పడమట :—లింగము, పానవట్టము. లింగమునకు ఎడమచెయివైపు సూర్యుఁడు. కుడిప్రక్కన చంద్రుడు. ఆ పానవట్టమునకుఁ గ్రిందిభాగమున

నంది (పడుకొనియున్నది.) ఆ నందికి ఎడమప్రక్కన చేతులు జోడించుకొని వంగి నిలుచుండియున్నది ఒక భక్తుని విగ్రహము కాఁబోలు. అట్టిదే దానిముందు చిన్నది మఱొకటి. కుడిప్రక్కన కామధేనువు. వత్సమును గలవు.

దక్షిణము :—చతుర్బాహుఁడైన గణపతి ఆ విగ్రహమునకు దీక్షముగా నెలుకవాహనము.

తూర్పు:—చతుర్భుజుడైన విష్ణువిగ్రహము. కుడిచేతులందు గదయు శంఖమును. ఎడమచేతియందు చక్రము. మఱొకచేయి (ఎడమపైపు) శిథిలము గావింపఁబడినది. విష్ణువిగ్రహమునకు నొక యిద్దరు ద్వారపాలకులున్నారు.

ఉత్తరము :—చతుర్భుజుడైన విష్ణువు కుడిచేయి యొకటి విఱిగి పోయినది. ఎడమచేయి యొకటి—క్రిందకు—వాల్చియున్నదికూడ—నట్లే శిథిలము గావింపఁబడినది.

శిల్పమున్నచోట్ల ఱాతిస్తంభము శిరోభాగమున కొంచెమెత్తుగాను, వలయముగాను, చెక్కఁబడి యొక శిఖరమును గలిగియున్నది. శిఖరముతోగూడఁ గొలిచిచూచిన నించుమించుగా 7 అ. 7 అం. లనుండి 7 అ. 11 అంగుళముల వఱకుండును.

డాక్టరు ఫ్లీటు ఇచ్చిన కొలత లీ క్రింద నిచ్చుచున్నాను.

ముందటిభాగము. ఎత్తు 8 అ. వెడల్పు 2 అ. 2 అం. శాసనపఙ్క్తులు 1 నుండి 41 వఱకు.

దక్షిణము :—5 అ. 1 అం × $11\frac{3}{4}$ అం. పఙ్క్తులు 42-89.

తూర్పు :—6 అ. $10\frac{1}{2}$ అం. × 2 అ. $2\frac{1}{4}$ అం. పఙ్క్తులు 90-150.

ఉత్తరము :—1 అ. 10 అం. × $11\frac{1}{2}$ అం. పఙ్క్తులు 151–166. శిల్పమును గూర్చి యేమియు నతఁడీయలేదు.

ఈ శాసనము నింగ్లీషులోఁ బ్రచురించిన వారిలోఁ గడపటివాఁడయిన డాక్టరు ఫ్లీటుఅను సుప్రసిద్ధపరిశోధకాగ్రగణ్యుఁడు దీనిని మిక్కిలి

సమగ్రతతోఁ జర్చించి దండాన్వయయుక్తముగ ఇండియన్ యాంటిక్వేరియన్ ౧౧ వ సంపుటములో శాసనప్రతిబింబసహితముగాఁ బ్రకటించియున్నాఁడు. డాక్టరు ఫ్లీటు అదే పత్రికలో (10 సం. 211 పు. లు) నీ శాసనమునుగూర్చి సంగ్రహముగా దెల్పియున్నాఁడు.

ఇతనికి ముందు రాజాధర్మ వెంకట అశ్వారావుగారు బెంగాలు ఏషియాటిక్ జర్నలులో (Vol. VII–PP 901) దీనినిగూర్చి వ్రాయుచు నీ శాసనకాలమును శా. శ 1054 అని తెలిపిరనియును, బెంగాలురోయల్ ఏషియాటిక్ సొసైటిజర్నలు (Vol. X–PP 46) లో శ్రీభావుదాజిగారనువారు దీని విషయమై వ్రాయుచు దీనికాలమును శా. శ. ౧౦౬౪ అని ప్రకటించిరనియును ఫ్లీటు తెలిపినాఁడు. పై రెండుకాలములు సరియైనవి కావనియు, ఈ శాసనమందున్న యంకెలనుబట్టియు సంవత్సరమును బట్టియు శా. శ. ౧౦౭౪ అని తెలిపినవారిలో డాక్టరు ఫ్లీటే మొట్టమొదటివాఁడని యనుకొనుచున్నాను. శాసన శిలా సంభమొక ధ్వజ స్తంభమై యుండునని ఫ్లీటు తలంచుచున్నాఁడు. కాని యది నిజముకాదని తోఁచెడిని. ఇది కేవలము శాసనముకొఱకు గాను, దేవతాప్రతిష్ఠను దెలుపుటకు జేయు నొక శాసన సంభమనియే యెంచుచున్నాము. దీనిపైఁ గల యక్షరములు స్ఫుటముగాను జక్కఁగాను జెక్కఁబడియున్నవి. దక్షిణహిందూదేశ శాసనలిపి నేర్చుకొనఁగోరువారు దీనినిఁ జక్కఁగాఁ బరిశీలించి చూచిన లిపిజ్ఞానము కొంతవఱకు నలవడును. దీనినిఁబట్టి ముందు ననుకలకాలముల లిపులను బోల్చి చూచుకొనుట కిది స్థానికులకు మిక్కిలి యుపయోగకరముగా నుండును.

భాష, లిపి.

ఈ శాసనమందు వాడినభాష మొదటి యైనిమిది పద్యములలోఁ దప్పఁ దక్కినదంతయు సంస్కృతశ్లోకమయమై యున్నది. ఇందలి లిపి పండ్రెండవశతాబ్దము నాటిది. దీనినే చాళుక్యలిపి లేక సంధిలిపి యనికూడ నందురు. దీనిలోని యక్షరములు వ్రాయఁబడిన పద్ధతి యించుక గమనింపఁ

దగియున్నది. ఈ శాసనమందు నీ క్రింది యచ్చులు హల్లులతోఁగూడి మాత్రమే కాక విడిగాఁగూడ నుపయోగింపఁబడినవి.

అ = (* ప. 2, 5, 37, 112, 123, 153, 162).

ఆ = (ప. 143, 144).

ఇ = (ప. 11, 26).

ఈ = (ప. 55, 124).

ఉ = (ప. 68).

ఎ = (ప. 35, 38, 115).

ఓ = (ప. 1).

ఔ = (ప. 132).

ఈ ఇట్లుండక 'ర' వలె వ్రాసి దానిమధ్య నొక అడ్డుగీత గీసినట్లుండును. ఋూకార మెచ్చటను వాడియుండలేదు. వట్రువసుడి హ్రస్వరూపము చాలచోట్లుపయోగింపఁబడినది. కాని ౠ కారమొక హల్లుతోగూడి యొక్కసారే ప్రయోగించినట్లు 108 వ పఙ్క్తివలన దెలియవచ్చుచున్నది. ఏ కారమునకు బదులుగా ఎ కారము వాడబడినది. గుడిదీర్ఘము (ీ) ఓత్వము (ో) నీ యవలసిన చోట్ల సర్వత్ర హ్రస్వమే కావచ్చును. పడ. వైపు 31 వ పఙ్క్తిలో ఓత్వమొ (ో) క్కచోటనే యొట్లో పడినది. (ఉ. ధార్లోల్లసత్,) కాని హల్లున కేత్వమిచ్చి కొమ్మునకు దీర్ఘమిచ్చిన పట్ల దీర్ఘమైన ఓ కారము సూచింపఁబడినది.

హల్లులు.

క కారము కన్నడఅక్షరమువలె గానవచ్చును. ఈ రూపము తాటాకుల గ్రంథములందు సహితము గాననగును. దీనినుండి యేర్పడిన 'క' కార రూపమిప్పటికిని గొందఱు వ్రాయుచున్నారు. చ కారముక్రింద వత్తుగీత లేని ఛ కారమువలె వ్రాయఁబడియున్నది కావునను, వత్తక్షరములకు (వర్గ యుక్కులకు) వత్తుగీతనిచ్చు నాచారము లేదు కావునను చ, ఛ, భ అను

* ప అనగా శాసనపఙ్క్తి.

అక్షరము లొక్కరీతిగా నుండును. ఇట్లే ప, ఫ లొక్కరీతిగా నుండును. ఈ శాసనమున ఇకారమెక్కడను వాడియుండలేదు. టకారము పొట్టలో నడ్డుగీతలేని ఉకారవిధమున నుండును. డకారమునకును దకారమునకును గొంచెమే వ్యత్యాసముండును. ణకారము నకారమువలె నారంభమై ఓత్వముతో గూడిననకారమువలె నించుమించుగాఁ 'నో' వలె నుండును. ధ మాత్ర మిప్పటి 'ద' రీతిగా నుండును. ప, ష, లకుఁ గలభేదము షాకుఁదలకట్టు క్రింద నొకయడ్డుగీతవచ్చి రెండవవైపుతో కుడిప్రక్కను గలియుటయె. షా కట్లు కలియదు. అత్వయుక్తమగు శకారము 'లి' వలె వ్రాసి దానిపైన తలకట్టిచ్చిన నెట్లుండునో యట్లుండును. స యనునది తలకట్టంటని 'గు' వలెగాన నగును. 'హ' యను వర్ణము షా కుడితట్టున నొకవంపుండినట్లుండును. ళ, యెడమవైపునకు ద్రిప్పివ్రాసిన 'న' వలె నగపడును. ద్విత్వణకారము వ్రాయవలసినప్పుడు ణకారమునకుఁ గ్రింద నావత్తు ఇయ్యఁబడును. షా వత్తు (ఎ) వావత్తు (వ) ఒక్కవిధముగా నుండును. అకార, ఉకార, ఊకార, ఋకార, ౠకారములతో గూడియున్నప్పుడు తప్ప దదితరయచ్చులతో గూడియున్న బ, భ లకు భేదము కానరాదు. మ అను నక్షరమునకును 'వు' అనుదానికి నీ శాసన లిపియందేమియు వ్యత్యాసము లేదు. 'ప్రాముద్రువుః' అనునప్పుడు ప్రాదుద్రుమః అని యొకరు చదివిన నందు వింత యుండదు.

ఉభయాక్షరములు.

అఱసున్న వ్రాయవలసినచోట నిండుసున్న గలదు. ఈ శాసనకాలమునాటికి నఱసున్న వాడుకలోనికి రాలేదని తోఁచెడిని. ఇట్టి సందర్భమా శాసనారంభమునఁ గల తెనుఁగు గద్యయందు నేఁటియను నిప్పటివ్రాతకు విరుద్ధముగా 'నేంటి' యను ప్రయోగంబు గానగును. అట్లే నాఁడు అనుటకు నాండు అనియుఁగలదు. (చూ 6, 7 పఙ్క్తులు.) నిండుసున్న యొక్కొక్కప్పుడక్షరమునకుఁ గుడితట్టునను పై భాగమునను వాడుటయుఁ గొన్నిచోట్ల సరిగానే వ్రాయఁబడుటయుఁ జూడగలము. విసర్గ మవసరము

లేనిచోట లేఖకుని ప్రమాదవశమునఁ గాబోలు నొకసారి వాడఁబడినది. (చూ 23 పఙ్క్తి). నిందుసున్న పఙ్క్తి కారంభమున నుండుట వింతగా నున్నది. (చూ 41 వ పఙ్క్తి).

సంయుక్తాక్షరములు.

శ్రీయని వ్రాయఁదగినచోట్ల చాలసారులు హ్రస్వముగానే వ్రాయబడినది. కారణమప్పటి వ్రాతలో గుడికిని ఎత్వమునకును దీర్ఘమిచ్చి వ్రాయు నలవాటు లేమియని యనుకొనవలసి వచ్చుచున్నది. దీర్ఘాంతముగా వాడవలసివచ్చినప్పుడది మఱొకవిధముగా నుండుచు వచ్చినది. రకారయుక్తమైన హల్లులన్నియు నించుమించుగా ద్విత్వమై గానవచ్చుచున్నవి. ఉ:—శ్రీర్వ్వి, చంద్రార్క్కము, కర్మ్మః రిపువర్గ్గ. అని యిట్లే విరివిగా వాడఁబడినది. కాని రకారయుక్తమైన షకారమున కట్లు కాలేదు. ఉ:—శకవర్షములు (చూ. ప. 6.) రకారయుక్తమైన ణకారమునకు ద్విత్వాక్షరముక్రింద ణకారమునకు బదులు నావత్తు (౨) ఉపయోగింపఁబడినది. ఉ. సప్తార్ణ్ణవీయం. (చూ. పఙ్క్తి. 6.) రకారముతో గూడు థకారమునకు మాత్రము ద్విత్వమిచ్చుచో పైన తకారమును, క్రింద థకారమును వ్రాయుట సర్వసామాన్యము గానవచ్చు మఱియొక విశేషము. ఉ. పార్థివః=పార్త్థివః అని ఉండును. (చూ. ప. 119.) ఇట్లే 'బద్ధ' అని వ్రాయవలసినప్పుడు 'బద్ధ' అని పైయక్షరము వర్గయుక్తయిన ధకారమును గ్రింద థకారము నుండుట మనకు మిక్కిలి వింతగా దోపకమానదు. 'ప్రసన్న' అని వ్రాయుటకు బదులుగా ప్రసంన అని లిఖింపఁబడి యుండుటకూడ మరువదగినది కాదు. (చూ. ప. 130). రకారముతోఁ గూడికొనిన పావత్తు రకారము పైఁగల తలకట్టు దీర్ఘము సూచింపదలచిన యెడల వావత్తు వ్రాసి చూపును. ఉ. కందర్ప అనుచో ర్ప్ప అనియు, 'దర్పాపహం' అని వ్రాయునప్పుడు ర్ప్వ అనియు వ్రాయబడును. వర్గాన్త్యానునాసికములతోఁ గలిపి వ్రాయఁదగిన వర్గాక్షరములకు ముందనునాసికములకు మాఱుగాఁ బూర్ణబిందువు వాడఁబడినది. వర్గాన్త్యానునాసికముతోఁ గలిపి వ్రాయఁబడిన విధమొకటి రెండుచోట్ల గానవగును. (చూ. ప. 41.)

ఈ రీతిగాఁ బాఠకులుఁ పోల్చి చూచికొన్నచో నప్పటి వ్రాతపద్ధతి తెలిసికొనవచ్చును. తాతిమీద నున్నదియున్నట్లు (గుణింతవిషయమున) వీలయినంతవఱకు వ్రాసి మూలము చూపినాను. కావున నెవరిమట్టునవారే యీ విషయమును గమనింపఁగలరని యింతటితో నీ చర్చ విరమించుచున్నాను.

వ్యా క ర ణ ము, ఛ ం ద స్సు.

'కందూరోదయ' యని సంధిచేసినప్పుడు * మొదటిపదము 'కందూరము' అని యనికొనవలసివచ్చును. కాని కందూరిగోకర్ణదేవ మహారాజులని శాసనములందుఁ గానవచ్చుటచే నది 'కందూరు' అను పదమే యను నిశ్చయింపవలెను. కాగా నిచ్చట 'కందూరూదయ' యని సంధి చేయవలసియుండెను. కాని 'తెలుంగాధీశ' మొదలగు శ్రీనాథాదుల ప్రయోగములవలెనే యిదియు దోషముగలదిగా నెంచఁగూడదని యనుకొనవలెను గాబోలును. కెరవతి, † అంబుజ తీర్త్యాది వ్యాకరణ విశేషప్రయోగములతో నొక శ్లోకమును బూరిగా నింపివేయుటచే కవిత్వశైలి చదువరులకు వినోదమును బుట్టించునదిగా నగుచున్నది. సంభీషయన్ + శత్రూన్ (చూ. ప. 151) అనుచో సంధిచేయగా సంభీషయంచ్ఛత్రూన్ అని శాసనశిలపైఁ గలదు. దీనినిఁ సంభీషయంశ్ఛత్రూన్ అని యుండవలెనని ఫ్లీటు సవరించినాఁడు. కాని తాతిపాఠము తప్పుగాదని చూపుటకు 'సంభీషయం' అను పదాంతమున నున్న యనుస్వార మనునాసికమునకు మాఱుగాఁ బ్రయోగింప బడిన దని గ్రహింపవలెను. ఇట్లు ప్రయోగించుట యప్పటి వ్రాతపద్ధతి ననుసరించి యని కూడ మన మనుకొన వలయును. ఇట్టి సంధికి నాలుగు రూపములు గాన వచ్చుచున్నవి. 1 శితుక్ అను సూత్రము (8 అ. 3 పా. 31 సూ) 2 శశ్ఛోటీతిసూత్రమును వర్తింపఁజేసినచో,

1 సంభీషయ ఞ్ + ఛత్రూన్ అని కాని
2 సంభీషయ ఞ్ + చ్ఛత్రూన్ అని కాని

---

* చూ. ప. 107. † చూ. ప. 135.

3 సంభీషయ ఇష్ + చ్ శత్రూన్ అని కాని

4 సంభీషయ ఇష్ + శత్రూన్ అని కాని రూపనిష్పత్తియగును గాని డాక్టరు ఫ్లీటిచ్చిన రూపమెట్లేర్పడునో నేను గ్రహింపలేక పోతిని. వ్యాకరణజ్ఞులీ విషయమును గమనింతురుగాక!

'ప్రాతీచ్యాస్త్రాకటక నికటస్థాయినీ' యను సమస్తపదమందలి మొదటిపదము తద్ధితరూపము తప్పనియుఁ బ్రతీచ్యయని యుండవలెననియు ఫ్లీటు తెలుపుచున్నాఁడు. అట్లుండినచో ఛందోభంగమగును.

ఈ శాసనమందీ క్రింది వృత్తములు వాడఁబడినవి.

1 * శార్దూలవిక్రీడితము (మ, స, జ, స, త, త, గ గణములు)

1, 2, 4, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 17, 19, 20, 21, 22, 28, 29, 30, 31, 32, 33, 38, 39, 40, 41, 42, 46 శ్లోకములు!

2 వసంతతిలకా వృత్తము (త, భ, జ, జ, గ గ గణములు)

3, 16, 18, 24, 25, 26, 35, 36, 37, 43, 44, 45 శ్లోకములు.

3 ఆర్యావృత్తము 5 శ్లో.
4 అనుష్టుభ్ 27 శ్లో.
} శ్లోకేషష్ఠం గురుజ్ఞేయం సర్వత్రలఘుపంచమం, ద్విచతుః పాదయోర్హ్రస్వం సప్తమందీర్ఘమన్యయోః ||అనుష్టుభ్||

5 మాలినీవృత్తము:—34, 47 శ్లో. (న, న, మ, య, యగణములు)

6 మందాక్రాంతా:—48 శ్లో. (మ, భ, న, త, త, గ గ గణములు).

7 స్రగ్ధరా:—శ్లో. 23. (మ, ర, భ, న, య, య, య, గణములు)

8 రథోద్ధతా:—శ్లో. 49. (ర, న, ర, ల, గ, గణములు.)

---

1 * ఈ శ్లోకముల సంఖ్యమూలము ననుసరించి యీయఁబడినది. అర్ధయుక్తముగా నిచ్చినశ్లోకముల సంఖ్య శాసనారంభమున గల తెనుఁగుగద్యతోఁగలిపి లెక్కపెట్టఁబడినది కావున నొకటి యెక్కువగా నుండును.

ఈ శాసనకాలము శాలివాహనశకము ౧౦౭౪ చిత్రభాను సంవత్సర మాఘ శుద్ధ త్రయోదశీ శనివారము అనగా 19 జనవరి క్రీ॥ శ॥ 1163. ఆనాఁడు త్రయోదశీతిథి సూర్యోదయమయినతరువాత 2 గం. 20 నిమిషములకు నారంభమయ్యెను.

శా స న క వి.

ఈ శాసనము రచించినకవి అచింతేంద్రవరుఁడను నొక యతీశ్వరుఁడు. ఇతఁడు తనతండ్రి పేరును, తనగురువు పేరును చేర్చిన శ్రీరుద్రదేవుని వంశమును వర్ణించుచున్నానని శాసనారంభమున దైవప్రార్థనచేసిన తదుపరి వ్రాసికొనినాఁడు (చూ. శ్లో. 4.) ఇతనినిగూర్చి చరిత్రాంశములను శిరి కక్రింద వ్రాసిన చారిత్రక పురుషులను గూర్చి వ్రాయుసందర్భమునఁ దెలుపుటకై నిచ్చట తెలుపుట మానివేసితిని.

ఇతని కవిత్వము మృదుమధురపదభూయిష్ఠమై విలసిల్లుచున్నది. ఇతని శైలి వివిధాలంకారయుక్తమై ద్రాక్షాపాకమునం బడి రసికజనమనోరంజకముగా నున్నది. ఇతని కవితారసమొక్కింత చవిజూచినవారలకు మకరందనిష్యంద సందోహంబు భాతి నవనవోన్మేషమై మనోల్లాసమును గలిగింపజేయునదిగా నున్నదనిన నిందెంతమాత్ర మతిశయోక్తిలేదు. ఇతని రచనయందు దీర్ఘసమాసములును, దూరాన్వయమును నచ్చటచ్చట గాన వచ్చినను మొత్తముమీఁద నితని కవిత్వము మిక్కిలి శ్లాఘనీయమై రసవంతమై యొప్పుచున్నదనినఁ బాఠకులు నాతో నేకీభవించెదరని నమ్ముచున్నాను.

శాసనవిషయము, సారాంశము.

పడమటవైపునఁగల మొదటి యెనిమిదిపంక్తులలో నున్న తెనుఁగు గద్యయందు శాసనము వ్రాయించిన కాకతీయరుద్రదేవరాజుల బిరుదులు, దేవతాప్రతిష్ఠయుఁ దత్కాలమును దెలుపఁబడినవి. తరువాత మూఁడుశ్లోకములలో కాకతిరాజుల రాజముద్రిక చిహ్నమైన యాదివరాహమూర్తి యొక్కయు, గణేశునియొక్కయు, సరస్వతియొక్కయుఁ బ్రార్థనలను

జేసెను. నాల్గవశ్లోకమున శాసనకవి తన్నుగూర్చియుఁ దానువ్రాయఁబోవు విషయమును గూర్చియుఁ దెలిపియున్నాఁడు. అటుపిమ్మట కాకతిరుద్ర దేవుని వంశవర్ణనమున నతని పితామహునియొద్దనుండి యారంభించి రెండు శ్లోకములలో ముగించి, తక్కినయయిదు శ్లోకములలో ప్రోలరాజును, అతని శత్రురాజుల యోటమియుఁ గవి చక్కఁగా వివరించియున్నాడు. పండ్రెండవశ్లోకములో ప్రోలరాజు భార్యయైన ముప్పమను బ్రశంసించినాఁడు. ౧౩ వ శ్లోకమున రుద్రదేవుని జననము ప్రస్తావించి ౩౧ వ శ్లోకమువరకు అతని శత్రుసంహారణమును, అతని పరాక్రమాతిశయమును, అతఁడు కందూరోదయ చోడమహారాజు కుమార్తెయైన పద్మావతిని వివాహమైన విషయమును గడురమ్యముగా వర్ణించి కవి యంతటితోఁ దృప్తి నొందక యతనిని త్రిమూర్తులతోఁ బోల్చి శ్లేష, ధ్వన్యాలంకారములను గుప్పించి వైచినాడు. ౩౨ శ్లోకమునుండి ౩౭ వ శ్లోకమువఱకు రుద్రదేవుఁడు రాజ్యము చేయుచుండగా భూమండలమున నెట్టిస్థితి ప్రబలెనో, వివిధాలంకారములతో నతిశయోక్తిగా వర్ణించినాడు. ముప్పదియొనిమిదవ శ్లోకమున, గవి రుద్రదేవుని సముద్రముతోఁ బోల్చి దానియందుగల లోపమితనియందు లేదు కావున రుద్రదేవునితో స్పర్ధచేయవద్దని సముద్రుని హెచ్చరించినాఁడు. రుద్రదేవుని సృష్టించుటలో బ్రహ్మ యుపయోగించిన ద్రవ్యవిశేషములు లోకోత్తరములును, సుప్రసిద్ధములైనవియు నని కనఁబరచినాఁడు. నలుబదిరెండవ శ్లోకమువఱకట్లే వర్ణించుచు నక్కడనుండి కవి రుద్రదేవునికి అనుమకొండపట్టణము రాజధాని యని తెలిపి దానిని మహత్తరమైన యుపమానాలంకారములతో వర్ణించి, యాపట్టణమున నాకాలమునందు సుందరమైన స్త్రీలున్నారనియు, షడంగయుక్తముగ వేదాభ్యాసముచేయు బ్రాహ్మణోత్తములు కలరనియు, వేశ్యాగృహములయందు జరుగు విటుల సురతోత్సవచేష్టల ననుకరించు పక్షికూజితములు పగలుకూడ మానవులకు మన్మథోద్దీపనకారణము లగుచున్నవనియును బహుచమత్కారముగా నా కవివతంసుండుల్లేఖించియున్నాఁడు. ఇప్పటికి నలుబదియైదు శ్లోకములయినవి. తరువాత రెండుశ్లోకములలో, ఆ పట్టణమందలి పంచ

ధారలనియెడి యశశ్శ్రేష్ఠములను గొనియాడినాఁడు. నలుబదియొనిమిదవ శ్లోకమున శ్రీ మన్మహామండలేశ్వర కాకతీయరుద్రదేవరాజుల రాజ్యవిస్తీర్ణమును వివరించి చెప్పినాఁడు. నలుబదితొమ్మిదవదియుఁ గడపటిదియు నగు శ్లోకమున—రథోద్ధతాయను వృత్తమున—రుద్రదేవుఁడు ప్రతిష్ఠించిన దేవతాపూజకొఱకై యిచ్చిన మద్దిచెఱువుల యనియెడి గ్రామదానమును దెలిపినాఁడు. విద్యానాథుఁడు ప్రతాపరుద్రీయమనెడి యలంకారగ్రంథము వలన రెండవప్రతాపరుద్రుని కీర్తి భరతఖండమంతయు నెట్లు వ్యాపింపచేసి నాఁడో మనమందఱ మెఱింగిన విషయమే. అట్టి కవిత్వసంపద. నీశాసనము నను ఘటింపఁజేసి శాసనకవీశ్వరుఁడైన అచింతేంద్రస్వామి గూడఁదనను దనరాజును ధన్యులగాఁ జేసికొనినాఁడు. దానిప్రచారము తజ్జాతియందుద్భవించిన మనయాంధ్రులపై వదలి ఆ పుణ్యాత్ములిద్దఱు దివంగతులైరి.

డాక్టరు ఫ్లీటు (Dr. Fleet) గారి యభిప్రాయము

డాక్టరు ఫ్లీటు ప్రకటించిన యీ శాసనవిషయములు గల యిండియన్ యాంటిక్వేరియను సంపుటము ౧౧ వది చూచుటకు మాకు మొదట నవకాశము చిక్కక పుస్తకమంతయు సిద్ధమైన తరువాత లభ్యమైనందున వీరియభిప్రాయములను సవిమర్శనగా నిచ్చోటఁ బ్రత్యేకముగాఁ దెలుప వలసివచ్చినది. సాధ్యమైనంతవరకు వీరి సవరణ లాయాసందర్భమునఁ బుట యడుగున నిచ్చుచు గూడవచ్చినాను. అయినను సంతృప్తికరముగా నా పనిచేయుటకై మఱల నిచ్చుట చర్చించుచున్నాను.

డాక్టరుగారి కోరికపై హైద్రాబాదు ప్రభుత్వమువారు వెయ్యిస్తంభాలగుడి శాసనము ప్రతిబింబమును దీయించి వీరికిఁబంపిరి. అది దగ్గరపెట్టుకొని ఫ్లీటు తనయభిప్రాయములను బైనఁ బేర్కొనఁబడిన పత్రికారాజము నందు వెల్లడిచేసిరి. ఆవ్యాసమునుండి యీ క్రింది సంగతుల నెత్తిచూపుచున్నాను.

ఈ శాసనమందొక చోట కాకతిపోలిరాజు ప్రోలెరాజనఁబడుచున్నాఁడని ఫ్లీటుగారు తెలుపుచున్నారు. ఆ సందర్భమిది. 'ప్రోలారాజ

ఇతిప్రసిద్ధినుగమత్’ అను నేడవశ్లోకభాగమున ‘ప్రోలో’ అను నప్పుడు లాకునొత్వమిచ్చుటలో శాసనము చెక్కినవాడు సాధారణముగా నిచ్చు నట్లొత్వము చివర మిక్కిలి పెద్దవంపు నిచ్చియుండక కొంచెముగా నిచ్చి యున్నాడు. ‘లే’ అను వ్రాసిన యితరసందర్భములను బట్టి పోల్చిచూచిన నేత్వమిచ్చు తీరున నీ ‘లొ’ కు నేత్వమిచ్చి యుండలేదు. ఱాతిని ప్రత్యక్షముగాఁ జూచునప్పుడీ వ్యత్యాసము స్పష్టముగాఁ గానవచ్చును గావున నది ‘లో’ యనియే చదువవలసియుండును. 8 వ శ్లోకమున బేర్కొనఁబడిన తైలపుఁడు పాశ్చాత్యచాళుక్య ప్రథమతైలపుఁడని ‘రైసు’ (Rice) పండితుఁడెన్నాఁడట. అది సరిగాదనియు నతఁడు మూఁడవతైలపుఁడనియు ఫ్లీటు సవరించినాడు. దీనినే యందఱొప్పుకొనవలసియున్నది. ౧౦ శ్లోకమున బ్రశంసింపఁబడిన గుండరాజెవరో తనకుఁ దెలియదన్నాఁడు ఫ్లీటు. ఉదయరాజు (చూ: శ్లో. 9.) చోళవంశస్థుఁడనుచున్నాఁడు. జగద్దేవరాజు పట్టపుం బొచ్చపురవరాధీశ్వరుఁడైన సంతరా రాజులలో నొకఁడని తదితరవివరములతోఁ దెలిపినాడు. ఆ విషయములనే పద్మాక్షిశాసన పరిష్కర్తలగు శ్రీయుత కృష్ణశాస్త్రిగారును, ఆంధ్రులచరిత్రకారులు తమ యాంధ్రుల చరిత్ర 2 భాగములోను వివరముగాఁ దెలిపియున్నారు కావున మఱల వానిం జెప్ప టనావశ్యకము. ఈ విషయమై నా యభిప్రాయములు ‘చరిత్రాంశములను’ శీర్షిక క్రింద ఆ రాజు పేరెత్తఁబడిన సందర్భమునఁ దెలిపితిని. ‘పతిహితచరిత’ యని రుద్రదేవుని బిరుదములలోఁ గానవచ్చు దానిని ఆ రాజు పూర్వ్యులనుండిన వచ్చినదని డాక్టరుగారి యభిప్రాయము. దొమ్మరాజు లేక దోమ అను నాతఁడాదిహైందవజాతికిఁ జెందిన సంఘనాయకుఁడని వారితలంపు. ౧౬ వ శ్లోకమునఁ బేర్కొనఁబడిన భీమరాజెవరో తమకుఁ దెలియదనిరి. అతఁడు గోకర్ణునిఁ జంపుట వాస్తవమనిరి. రుద్రదేవుఁడు తగులబెట్టిన పట్టణాధిపతియైన చోడోదయుఁడు ప్రోలరాజు గోవిందరాజును దొలగించి రాజ్యమిచ్చిన ఉదయరాజయి యుండునేమో యని తెలిపిరి.

బెంగాలు ఏషియాటిక్ రోయల్ సొసైటిలో భావుదాజిగారీ క్రింది శ్లోకము నీ క్రింది విధముగా నిచ్చిరట :—

రాజ్యం ప్రాచ్యాంలవణజలధేస్తీర పర్యమస్య
శ్రీశైలాంతం ప్రచరతి సదాదక్షిణాశాం సమగ్రం,
ప్రాతీచ్యాంవాటకనికటస్థాయినీ రాజలక్ష్మీం
కావ్యేర్యా శాతాటవిలసి తామాల్యవంతం ప్రపేదే. (చూ. శ్లో. 48).

'ప్రాతీచ్యా' యను ప్రయోగము తప్పనియు, ప్రతీచ్యా అనియుం డవలెననియు ఫ్లీటు తెలుపుచున్నాఁడని యిదివరకే చెప్పియున్నాను. (చూ. వె. గు. శా పీఠిక వ్యాకరణము ఛంధస్సు అను శీర్షిక క్రింద). మాల్యవంతము మాల్యవాన్ పర్వతమనియు నది యిరుగుపొరుగు దేశమున నుండునది కావలెనని భావుదాజిగారు తెలిపిరట. బెంగాలుజర్నల్ సంపాదకులు బలేశ్వరమునకుఁ బడమటివైపున నున్న మల్యగిరులయి యుండునని వ్రాసిరట. ప్రొఫెసరు మానియర్ విలియమ్సుగారి సంస్కృతనిఘంటువులో నది హిందూదేశము (Proper) న మేరువునకు దక్షిణమున నున్న యొక చిన్నపర్వతమై యుండునను చున్నారట. 'కందూరోదయ చోడవంశవిలసత్తను' అను వ శ్లోకమునకు నర్థము చెప్పవలసినప్పుడు కాకతిరుద్రదేవుఁడు చోళవంశస్థుఁడని కాని చోళులను జయించెనని కాని యెట్లును జెప్పలేకపోవుచున్నానని ఫ్లీటుగారు తమ సందేహమును వెలిబుచ్చిరి. కందూరూదయ చోడవంశమందు బుట్టిన పద్మ (పద్మావతికి)కు ఆశ్రయభూతుఁడని * యాంధ్రులచరిత్ర కారుఁడు చేసిన యర్థమే సమంజసముగా నున్నది. నేనును దానినే గై కొంటిని. ఫ్లీటుకంటె పూర్వము వ్రాసినవారొకరు 'అనుమకొండ'కు అరుణకుండ యని చదివిరట. శ్రీ భావుదాజిగారు త్రిభువన శ్రీ మల్లదేవ (పఙ్క్తి. 24.) అనుదానిని 'త్రిభువనే శ్రీమల్లదేవయని చదివిరట. రెండవశ్లోకము చతుర్థపాదమునందు ఫ్లీటు 'దంతాంతికాంతాశ్రయః' అనుదానిని దంతామాతికాంతాశ్రయ! యను సంబుద్ధిగా సవరించినాఁడు. కాని యిట్లుచేయుటలో గణము తప్పుచున్నది. చివరనున్న విసర్గ

* ఆంధ్రులచరిత్ర 2 వ భాగము పుట 166.

పోవుటచే నంతమందు గురువుండవలెనను వృత్తనియమమునకు భిన్నమైనది. దంతాంతి అనుదానిని దంతాంతయని మార్చిన నర్థము చక్కగానే పొసగునని యట్లు చేసితిమి. ఎట్లయిన నేదియో యొకసవరణ యిప్పట్లవసరమైనది. 'ఏ డోడింభకవత్సలాయనపరో' యను ౧౦ వ శ్లోకభాగము నందలి ప్రథమపదమైన 'ఏడస్' శబ్దమునకు ఏడాయను రూపాంతరమున్నది కావున దానినైన గ్రహింపవచ్చునను సూచన ఫ్లీటు చేసినాడు.

'నతేభకః' (పజ్క్తి. 47.) అను దానిని నతోభకః యని ఫ్లీటు సవరించుటయే కాక యా శ్లోకమునకు 'కాముడెంతపాటివాడు' నలకూబరుడెంతవాడు అను నీ రీతిగా నర్థము చెప్పినాడు. ఇది సరియైనయర్థము కాదనియు మేము చెప్పినయర్థమే సమంజసముగా నుండుననియు మాకు దోచుచున్నది. 'కులే నహీనో' యను శ్లోకభాగమునకు (చూ. పజ్క్తి. 62) నర్థము చెప్పబోయి డాక్టరు ఫ్లీటు గోకర్ణుడు నీచకులపువాడను నర్థము వచ్చినట్లు చెప్పినాడు. కులమందు హీనుడుకాడని మేము చెప్పిన యర్థమే బాగుండునని యా సందర్భమును బట్టి తెలిసికొనవచ్చును. 'మేలాపనేయోజితః' అని ఫ్లీటు పాఠము. మేలాపనే యోజితః యని మా యన్వయము (చూ. పజ్క్తి. 89-90.) దృష్ట్వైవయను తాతిపాఠమును ఫ్లీటట్లే యుంచి చదివినాడు, దృష్ట్వైవా యని మా సవరణ (చూ. శ్లో. 30. ప. 113.) వ్యవహారజన్నో యను తాతిపాఠమును నతడు 'వ్యవహారజన్మో' యని చదివి దానిని 'వ్యవహారజన్మా' అని యుండవలెనని సవరించినాడు. (చూ. శ్లో. 36. ప 126.) వ్యవహారజమ్ + నో యని పదవిభాగము చేయవలెను.

'మద్దిచెఱువుల నామఖేటకమ్' అను 49 వ శ్లోకభాగమున ఫ్లీటు మట్టిచెఱువుల యని చదివినాడు. 'ది' 'టీ' లించుక భేదముతో నొక విధముగా నీ శాసనకాలమున వ్రాయబడుచుండుటయే దానికి గారణము. అయినను మేము తాతిమీద బాగుగ బరిశీలించిచూడగా టీకిని దీకిని చాల భేదము గనిపెట్టగలిగితిమి. టీలో పైకెత్తిపెట్టికొని యున్న నిలువుగీతను

నానుకొని గుడియిచ్చుటయు దీలో నట్టిగీత యుండదు కావున కేవలము గుడియే వచ్చుట కనఁబడి తక్కిన యక్షరభాగము టకారమువలెనే యుండుటయు గాననగు. అదిగాక 'మద్దిచెఱువుతో' సమానార్థకమై మద్దికుంట యను నామము పూర్వమున్నట్లు శాసనములవలన గ్రహింపనగును.‡ 'మట్టిచెరువు' అనుమాట మనకు వింతగాఁ దోపకమానదు.

33 వ శ్లోకమందున్న 'ద్విజేంద్రప్రియః' అను శ్లేషార్థమిచ్చు మాటకు డాక్టరు ఫ్లీటొక పక్షార్థమున 'ఘాములకు రాజయిన అనంతుని కిష్టుఁడైనవాఁ డనుభావము సూచించినాఁడు. 'గరుత్మంతుని కిష్టుఁడైనవాఁ డని మే మర్థము చెప్పినాము. ఏది సమంజసమైనదో పాఠకులే నిర్ణయింతురుగాక!

25 వ శ్లోకమునందలి 'దుర్యోధనస్య నృపతేరివ' యను వాక్యమునకు డాక్టరుచెప్పిన యర్థమునే మేమును నంగీకరించినాము. అతఁ డాశ్లోకమున కిట్లర్థమిచ్చినాఁడు.

Trembling with fear at his glances as the Pandava Prince Bhima trembled at the glances of Duryodhana and being disquieted in his body he, Bhima absconding with all his possessions etc.

(దుర్యోధనుని చూపులకువలెనే ఆతని (రుద్రదేవుని) కనుజూపులకు భయముచే వణకుచున్న భీముఁడు విహ్వలాంగుఁడై తనవారితో బారిపోవుచు etc.)

ఈ శాసన శ్లోకములలో కెల్ల మిక్కిలి క్లిష్టతరమైనదియు దూరాన్వయము గలదియునగు 'శ్రీహేరంబ యను రెండవశ్లోకమునకు ఫ్లీటు ఇట్లర్థమిచ్చినాఁడు.

---

‡ చూ. మంథెన తమ్మెకట్టచెఱువు శాసనము అను వ్యాసము. (గోల్కొండ పత్రిక 7 సం. 67 సం.)

"O Sree Heramba, be most graciously disposed to me, thou, who art the asylum of the multitudenous hummings of bees which are attracted by the fragrance poured forth by the cluster of opening buds of Jasmine which mingle with thy pendant tresses and who art the asylum of excessive splendour of that shining tusk, the single prowess of which entirely extinguishes the lustre of the tusk of the elephants of the regions."

దీనికి సరియైన తెనుఁగర్థము మేమిచ్చిన శ్లోకార్థమునకు సరిపోవును గావున ఇంగ్లీషు వాక్యములకుఁ దెనుఁగుఛాయ నీయనైతిమి.

ఇంకను నిట్టివి మఱికొన్ని గలవు. ముఖ్యమైనవి తెలిపినాము. ఫ్లీటు పరిష్కరించి ప్రచురించిన యీ శాసనము ఇండియన్ ఏంటిక్వెరియను సంపుటము ౧౧ నుండి నేను వ్రాసికొన్న నోట్సునుండి నాయీ వ్యాఖ్యానము సిద్ధముచేసితిని గనుక నింగ్లీషునందున్న దానిని వ్రాసికొనుటలో నేనైన తప్పులు దొర్లినవో యేమోయని సందేహముండి మరల సవరింప నవకాశము లేనందున బాఠకులు స్వయముగాఁ డాక్టరు ఫ్లీటు వ్రాసినప్రతి చూచి సంతృప్తి జెందఁగలరని యాశించుచున్నాము.

ప్రమాదవశమున నైన నేమి యజ్ఞానవశమున నైన నేమి నా వ్రాఁత యందు నేవేని తప్పులు దొర్లినచోఁ బండితులు సానుభూతితోఁ దెలిపిన నుచితరీతిని సవరించుకొందును.

కంభంపాటి అప్పన్న శాస్త్రి.

చరిత్రాంశములు

రామేశ్వరదీక్షితుఁడు, అచింతేంద్రవరుఁడు.

ఈ శాసనమందుఁ జెప్పఁబడిన చారిత్రక స్త్రీ పురుషుల యొక్కయుఁ బ్రదేశముల యొక్కయుఁ బేర్లును, వాని వివరములును దెలుపుచున్నాను.

శ్రీరామేశ్వరదీక్షితుఁడు

శ్రీరామేశ్వరదీక్షితుఁడు భారద్వాజసగోత్రుఁడు. శ్రౌతి. కాకతి రుద్రదేవుని శాసనకవియైన అచింతేంద్రవరునికిఁ దండ్రి. ఈ రామేశ్వర దీక్షితుఁడు రుద్రదేవుని జనకుఁడైన రెండవ ప్రోలరాజునకు గురువనియు, మహేశ్వరగ్రామణి యని పిలుఁవబడెననియు శ్రీయుత మారేమండ రామారావుగారు, అనుమకొండకు నుత్తరముననున్న మాదిరెడ్డి కుంట శాసనమును బట్టి తెలుపుచున్నారు*. ప్రస్తుతము మన కీయనను గూర్చి యింతకన్న నెక్కువ యేమియుఁ దెలియదనవచ్చును.

అచింతేంద్రవరుఁడు

అచింతేంద్రవరుఁడీ శాసనకవియు, శ్రీరామేశ్వరదీక్షితునికిఁదనయుఁడును అద్వయామృతయతికి శిష్యుఁడును, స్వయముగా యతియునై శ్రీమద్రుద్రనరేశ్వరుని వంశమును నతని పరాక్రమములను దనయనర్ఘకవితానైపుణ్యముతో వర్ణించినాఁడు. ఈయన పేరింతవరకు వెల్లడి కాకపోయినను నీ కవిపుంగవునిచే సంతరింపఁబడిన యీ శాసనభాగము నంతటినిఁగలిపి యొక ఖండకావ్యమని భావించి, దీనికి 'అచింతేంద్రవరీయ' మను నామమిడిన నీయన పే రచిరకాలములో భరతఖండమంతటికిఁ దెలియ రాఁగలదు. ఆంధ్రులును దీనినిఁ బలుమార్లు చదివి యిందలి స్వారస్యమును గ్రహించి కృతార్థులగుదురు గాక! ఈ శాసనమందలి తెనుఁగుగద్యను బట్టి అచింతేంద్రవరుఁ డుభయభాషాప్రవీణుఁడని మనము విశ్వసింపవచ్చును.

---

* (చూ. J. A. H. R.S. Rajahmundry Vol. VII–2 P. ఆంధ్రదేశేతిహాసపరిశోధక సంఘపత్రిక). pg. 217.

ఈ యన వ్రాసిన తెనుఁగువచనము సలక్షణమైన జాతీయభాషలో నున్నందున నీ మహాత్ముఁడాంధ్రభాష మాతృభాషగాఁ గలవాఁడని కూడ సగర్వముగాఁ జెప్పుకొనవచ్చును. ఈ యన కవిత్వసంపదను వెల్లడించు నొక ప్రత్యేకవిమర్శక గ్రంథమును బ్రకటించు తలంపు కలదు గావున నీ విషయమిచ్చట ప్రసంగింపఁ దొరకొనను.

కాకతీయరుద్రదేవరాజునకుఁ దాతయు రెండవ ప్రోలరాజునకుఁ జనకుఁడును, నగు శ్రీమత్త్రిభువనమల్ల బేతరాజు, రుద్రదేవుని శాసనమున నీ క్రింది విధముగాఁ బ్రశంసింపఁబడినాఁడు.

శ్రీమత్త్రిభువనమల్ల బేతరాజు క్రీ. శ. 1079_1115

“కాకతీయవంశమందు, మిక్కిలి బలవంతులైన శత్రురాజుల భార్యలకు విధవత్వమాపాదించుటయందు గురువైన శ్రీమత్త్రిభువనమల్లుఁడను (నొక) రాజుదయించెను. శ్రీకాకతీయరాజులలో శ్రేష్ఠుఁడును, శత్రురాజుల మనస్సులకుఁ దాపము కలుఁగఁజేయువాఁడును, యోగ్యతకలవానికే ధనము నిచ్చువాఁడును బ్రతిదినము తనభార్యలను సంతసింపఁజేయువాఁడును, పతివ్రతలు కాని స్త్రీలను దూషించువాఁడును, శివుని పాదపద్మము లర్చించువాఁడును దిరస్కరింపఁబడిన ప్రభువుకలవాఁడునునైన త్రిభువనశ్రీమల్లదేవుఁడు (త్రిభువనమల్లుఁడు) ప్రకాశించెను.’ (శ్లో. ౫, ౬) తిరస్కరింపఁబడిన ప్రభువనఁగాఁ బశ్చిమచాళుక్య చక్రవర్తియగు నారవ విక్రమాదిత్యుఁడు గావచ్చును. ఆట్లగుటచేతనే యతనిబిరుదమును బేతరాజు ధరించినాఁడని పై వాక్యములందు సూచింపఁబడినదని నే నూహించుచున్నాను.

ఇతని శాసనము లింతవఱకు మూఁడు గానవచ్చినవి. ఆ మూఁడును హనుమకొండకు నాలుగైదుమైళ్లలోపలనే దొరికినవి*. ఇతనిశాసనము

* ఒకటి ఖాజీపేట దర్గాశిలాస్తంభమున నున్నది. రెండవది ఖాజీపేట స్టేషనునకు అనుమకొండనుండి పోవుదారిలో బాటప్రక్క వడ్డేపల్లి చెఱువునొద్ద పాతనాకా సమీపమునఁ బడియున్న ఱాతిమీదనున్నది. మూఁడవది హనుమకొండకు నుత్తరమున శెలి పొలములోనున్న రాతిగుండు పైఁగలదఁట. ఆ శాసనప్రతి శ్రీమాన. రా. కవిగారు సంపాదించి 1924 భారతి. 9 సంచికలోఁ బ్రకటించినారు.

వే. గు. శా.


Jain Sculpture on the hill side west to the Padmakshi Temple.



పద్మాక్షి గుడికి పార్శ్వభాగమున గల గుట్టమీది జైనశిల్పము

వే. గు. రా.

Jain sculpture on the Padmakshi hill



పద్మాక్షిగుడికి గుడితట్టునగల కొండమీది జైనవిగ్రహములు

The W. A. H. R. Society.

తలో నొక్కదానియందుఁగూడఁ త్రిభువనమల్లుఁడను బిరుదున్నట్లు చెప్పఁకొ నలేదు. ఇతనికీ బిరుదున్నట్లు మనకుఁ దెలియఁజేయు మొదటిశాసనము రెండవ ప్రోలరాజుకాలము నాఁటిదగు పద్మాక్షి గుడిముంగటి శిలాశాసనము (చూ. ప. వై. పత్రిక 72) పద్మాక్షిగుడి శాసనము (Epig. Indica Vol. 9-256. Pg.) ఆ శాసనమం దితని బిరుదావళి యిట్లు చెప్పఁబడినది. చాళుక్యత్రిభువనమల్లుని విజయరాజ్య ముత్తరోత్తరాభివృద్ధి ప్రవర్ధమానమిత్యాది వాక్యముల తరువాత "తత్పాదపద్మోపజీవి. సమధిగతపంచ మహాశబ్దమహామండలేశ్వర నన్మకుండాపురవరేశ్వరం పరమమాహేశ్వరం, పతిహితచరితం, వినయభూషణం శ్రీమన్మహామండలేశ్వర కాకతిబేత భూపాల..." అని ఖాజీపేటకుఁ బోవుదారిలోఁ బడియున్న శాసన మాదించు మించుగా ఇట్లే యున్నది. (చూ. సుజాత ౨ సం. ౨ సంచిక).

వైజనదండాధినాథుఁ డొకఁడితనికి మంత్రిగా నుండెను. అతఁడు "కాకతిబేతభూపాలక్రమాగత, తదీయరాజ్యధురనిరూపిత మహామాత్యపదవిరాజమాన మానోన్నతప్రభు మంత్రోత్సాహశక్తిత్రయ సంపన్నుఁ"డని పద్మాక్షి గుడిముంగటి శాసనమునఁ గలదు. ఆ శాసనపరిష్కర్తలగు కృష్ణశాస్త్రి బి. ఎ. గారు వైజన మంత్రినిగూర్చిన శాసనభాగము నీ క్రింది విధముగా భాషాంతరీకరించిరి. "who does not extol the minister or the Mandalika Kakati Betha, Vijana—that minister of prodigious fame, who by (his) immeasurable prowess made amidst the applauses of the world, the renowned king Kakati Betha to successfully visit the feet of the Chalukya Emperor (Chakrin) and to rule by the favour of that Emperor, the Sabbi—one thousand district—in such a way as to attract the attention of the world" గొప్పకీర్తి మంతుండును, అగణితశౌర్యసంపత్సమేత మిక్కిలి ప్రసిద్ధిఁజెందిన కాకతిబేతరాజును జాళుక్యచక్రవర్తి పాదముల సందర్శించునట్లుచేసి, ఆ చక్రవర్తిదయను సబ్బిసాయిరమండలమును లోకాభిరామముగాఁ బాలించునట్లొనర్చిన వాఁడును, మహామండలేశ్వర కాకతిబేతరాజు ప్రధానియు నైన వైజనమంత్రి నెవరు వర్ణింపకుండ నుందురు?"

బేతరాజును బెత్మయనియు, భేతమయ్యలనియుఁ గొన్ని శాసనములందు వ్రాయఁబడియున్నది. శ్రీయుత మానవల్లి రామకృష్ణకవిగారు (ఎం. ఏ) ఆ 1924 సం, భారతి 9 సంచికలోఁ బ్రకటించిన బేతరాజు శాసనమున నిట్లున్నది. "శ్రీమాన్విక్రమచక్రి శ్రీ బద్ధమఙ్గలికోత్తమః। ప్రాదాత్ప్రోలేశ్వరాయ దీపమాచంద్రతారకం॥ స్వస్తిశకవర్షంబులు ౧౦౦౧ యగు సిద్ధార్థసంవత్సర సూర్యగ్రహణంబున శ్రీమన్మహామణ్డలేశ్వర భేతమయ్యలు బేతేశ్వరంబున......త, బ్రోలేశ్వరదేవునకు నందదివియలకు నిత్యం పండ్రెండు మానికలు నేయి యాచంద్రతారకంబుగా బోయనట్లుగా * * *"

విక్రమచక్రియన్న పదమునకుఁ గవిగారర్థము చెప్పఁబోయి 'విక్రమచక్రియనఁగాఁ బాశ్చాత్యచాళుక్యచక్రవర్తియగు త్రిభువనమల్లుఁడ'ని తెలిపిరి. కాని యిటీవల దొరికిన ఖాజీపేట దర్గాశాసనమున బేతరాజున కా బిరుదువచ్చినక్రమము స్పష్టముగాఁ దెలియఁజేయఁబడినది.

"శూ (సూ) నురస్య పరశూపదవాన్, చోళమాళవమదేభమృగేశః।
విక్రమేణభువి విక్రమచక్రి బేతభూపతిరితి ప్రథితోఽభూత్" *

బేతరాజన్మకొండ పురవాటియందు శివపురమనెడి తీర్థమునుద్రవ్వించి తనపేర నక్కడ నొకదేవాలయము స్థాపించెనని పైశాసనమున వ్రాయఁబడియున్నది. ఖాజిపేట స్టేషనునకుఁ బోవుదారిలో గల బేతరాజు శాసనము ప్రకారము. ఇతఁడు తనతండ్రి ప్రోలరాజు పుణ్యమునకు గాను వరుణదేవుని స్థాపించినట్లున్నదని శ్రీయుత మా. రామారావుగారు (M. A. M. R. A. S.) వ్రాయుచున్నారు†.

తెలంగాణాశాసనములలో నొకటియగు గూడూరిశాసనమున నొక బేతరాజు పేర్కొనఁబడినాఁడు. దానిప్రకారము 'దుర్జయాన్వయసుధాబ్ధి ననేకులు సనిన పిఱుంద వెన్నడును సంభవుఁడయ్యె' వానికి నెఱ్ఱభూపతి

* చూ. ఆంధ్రేతిహాస పరిశోధక సంఘపత్రిక సం. 7, 2 భా. పుట. 115 (రాజమండ్రి).

† Do శాసనముల పట్టిక పుట. 116.

యుదయించె. వానికి భీమరాజు పుట్టెను. వానికి మండలిక యొఱ్ఱన గలిగెను. 'అత డ్డని బొట్టబేత వసుధాధిపుఁజేకొని వానివైరి నుద్ధతమునఁ జంపి' యా కొఱవిదేశమునందు బ్రతిష్ఠసేసెను. వానియంగన గామసాని 'బేతభూవిభునిఁ గాకతివల్లభుఁ జేసి'నట్లుగూడ వ్రాయఁబడియున్నది. ఆశాసనముననే పల్లవరాయఁడొకఁడు భాస్కరవిభు చక్రవర్తి యొకఁడు నా సందర్భమున బేర్కొనఁబడినారు. "భాస్కరవిభుచక్రవర్తి గని కాకతి నిల్పుట కోటిసేయదే" యన్నవాక్యము నిజముగాఁ గోటిసేయునంతటిదే. కాని యా శాసనము ప్రకటించినగాని దానినిఁగూర్చి యేమియు నిదమిద్ధమని తెలుప వీలులేకున్నది. ఇందుఁ బేర్కొనఁబడిన బొట్టబేతవసుధాధిపుఁడీ రెండవబేతరాజగునేమో యన్నయూహ కడమిచ్చుచున్నది. కాకతిబేతరాజే యతఁడయినచో గాకతీయుల ప్రాచీనరాజ్య పాలనాంశములను గూర్చిన విశేషామూల్యవిషయము లెన్నియో బయలువెడలు ననుటకు సందేహముండదు. దీని విలువను శ్రీయుత మారే మండరామారావుగారిదివరకే గుర్తించియున్నారు. శ్రీయుత మా. రామకృష్ణకవిగారు భారతిలో బ్రకటింపఁజేసిన బేతరాజు శాసనకాలము శా. శ. ౧౦౦౧ అని యున్నది * కావునను, రెండవప్రోలరాజు మొదటిశాసనము శా. శ. ౧౦౩౭ అని యున్నది కావునను మనమీ కాకతీయ రెండవబేతరాజు క్రీ.శ. 1079 నుండి క్రీ. శ. 1115 సంవత్సరమువఱకుఁ బాలించినట్లు భావింపవచ్చును.

కాకతిప్రోలరాజు
(క్రీ. శ. 1115_1158 ?

కాకతిబేతరాజు కొమారుఁడైన రెండవప్రోలరాజు కాకతీయసామ్రాజ్యమునకు (బునాది) బున్యాది వేసినాఁడని చరిత్రకారులితనిని మిక్కిలి కొనియాడి యున్నారు. † శాసనములలో నితఁడు పోల. ప్రోలెరాజు, ప్రోడరాజ, పోళరసయను నామాంతరములతోఁ బేర్కొనఁబడినాఁడు. ♦ ఇతని ప్రశంస యనేక శాసనములలోఁ గానవచ్చుచున్నది కాని వానిలో రుద్రదేవుని వెయ్యిస్తంభాల

---

* Vide Ep. coll Pg. 316–1915 A. D.

† ఆంధ్రులచరిత్ర రెండవభాగము. ♦ Ep. Indica 9 సంపుటము పద్మాక్షి శా. 256 పుట.

గుడిశాసనమును, పద్మాక్షిగుడి ముందటిశాసనమును, ఖాజిపేట దర్గాశాసనమును ముఖ్యములైనవి. వానిలోని యంశములిచ్చుటకు ముందుగా నితని శాసనములను, నితనినిగూర్చి ప్రస్తావించిన యితరశాసనములను నిట జేర్చవలసియున్నది. ద్రాక్షారామశాసనములలో నొకటి వెలనాటి రెండవ చోడరాజు, ప్రోలరాజును దహించినట్లున్నదని కళింగసంచికలో 'కాకతీయులు, కళింగము'ను వ్యాసములో శ్రీయుత ము. సోమశేఖరశర్మగారు దెలుపుచున్నారు. (చూ. దక్షిణహిందూదేశశాసనముల సం. iv నెం 1242) అందులోఁ 'గాకతిప్రోలరాజ నిర్దహన' యని కలదఁట.

అందుచేతనే కొంఁబోలు ప్రతాపరుద్రచరిత్రలో వ్రాయఁబడినట్లు ప్రోలరాజును రుద్రదేవుఁడు పొరపాటున జంపినట్లు చెప్పినది విశ్వసింపక శ్రీయుత మారేమండ రామారావుగారు వెలనాఁటి చోడునిచే నతఁడు చంపఁబడినట్లూహించుచున్నారు. తెలంగాణా శాసనములలో నితనివి మఱికొన్ని యున్నవని తెలియుచున్నది. ఇనుగుర్తి, మాటూరిశాసనము లిందుకు దృష్టాంతరము. హనుమకొండ నుండి ఖాజీపేటకుఁ బోవుదారిలోఁ బడియున్న శాసనమును శ్రీయుత మా. రా. రావుగారు రెండుభాగములుగాఁ జేయుచున్నారు. వానిలో నొకటి యీ ప్రోలరాజు శాసనమనియు, రెండవది రెండవబేతరాజు శాసనమనియును వారు భావించుచున్నారు. * ఱాయి యడుగుభాగము శిథిలమైపోయినది. కావున నెట్లును నిర్ణయించుటకు వీలులేనిదయినను, ఖాజీపేట దర్గాశాసనమువలెనే యిదియుఁగూడ నంతయు రెండవబేతరాజు శాసనమయి యుండునని నేనూహించుచున్నాను. రెండవప్రోలరాజు ఇనుంగుఱితిని వాయువ్యపురము (నందు) జలంధేశ్వర భైరవునిం బ్రతిష్ఠసేయించెననియు, ఇతనిబంటు శ్రీమన్మహాసామంతా బోలబెడ్డ మల్లెనాయకుఁడు స్వస్తి శక వర్షములు ౧౦౪౩ శా (ర్వ) రి సంవత్సర చైత్ర శుద్ధ 3 వడ్డ వారమునాండు మల్లేశ్వరదేవరకు మల్లసముద్రమును ద్రవ్వించినట్లు నున్నది. ప్రస్తుతము ప్రకటింపఁబడు రుద్రదేవుని శాసనమునుబట్టి యీ క్రిందివిషయములు తెలియవచ్చుచున్నవి.

---

* చూ. ఆంధ్రేతిహాస ప. సం. పత్రిక సం. 6 భా-2. పుట 122.

ప్రోలరాజు శివపాదపద్మయుగళధ్యానామృతానంద భూతుఁడు. శ్రీమత్తైలపదేవచాళుక్యచూడామణిని యుద్ధరంగమున నేనుగుపై నుండఁగఁ బట్టుకొని, అతనియందలి భక్త్యనురాగములచే విడిచిపుచ్చెను (శ్లో. 8) కుంతోరదేశాధిపతిని గెలిచిన గోవిందరాజును జెఱఁబట్టి తరువాత విడిచి యతని రాజ్యమును, ఉదయరాజను మఱొకభూపాలునికిచ్చివైచెను. (శ్లో. 9) మంత్రకూట నగరాధిపతియైన గుండరా జితనిచేఁ బట్టుకొనఁబడి తలగొఱిగింపఁబడియు వక్షస్థలమున వరాహాంకముంపఁబడి తుదకుఁ జంపఁబడెను. (శ్లో. ౧౦) అనేకమండలిక రాజులతో ననుమకొండమీదికి దండెత్తి వచ్చిన జగద్దేవుఁడను మఱొక శత్రురాజుకూడ ప్రోలరాజు నెదిరింపలేక కింకర్తవ్యతామూఢుఁడై వెడలిపోయెను. (శ్లో. ౧౧) ఇతనికి ముప్పమయనియెడి పతివ్రతారత్నమైన భార్యయుండెను.

డాక్టరు భండార్కరుగారు తమ దక్కను చరిత్రలోఁ బశ్చిమచాళుక్యరాజులయిన జగదేకమల్ల (క్రీ. శ. 1138-1150) తైలప (క్రీ. శ. 1150-1165 ?) రాజుల కాలమున సామంతరాజు లవిధేయులైరనియు. ఆసంగతి కనిపెట్టి కాలచుర్యవంశస్థుఁడును, తైలపదేవుని యుద్ధాంగమంత్రియునగు బిజ్జనుఁడను * మాండలికరాజు చాళుక్యులసింహాసనము లాగుకొనఁ బ్రయత్నించినప్పుడు అతనితో నీ ప్రోలరాజు కలిసియున్నట్లువ్రాసి యీ రుద్రదేవునిశాసనమును నుదాహరించుచున్నారు†. ఇంతవఱకు మనకు లభ్యమైన ప్రోలరాజు శాసనములలో మొదటిది క్రీ. శ. 1115 సంవత్సరపుది కావునను, రుద్రదేవుని శాసనములు క్రీ. శ. 1158 వ సంవత్సరమునకు ముందువే వని పలువురు తెలిపిరి కాబట్టియు ప్రోలరాజు క్రీ. శ. 1115 నుండి క్రీ. శ. 1158 వరకు రాజ్యముచేసినట్లు నిర్ణయింపవలసియున్నను, రుద్రదేవునిభార్య అన్నమదేవులదాన శాసనము శ్రీరాజరాజ విజయరాజ్యము ౨ సంవత్సరమనగా శా. శ. ౧౦౭౦ వ సంవత్సరమునకు సరియైన క్రీ. శ. 1148 సంవత్సరకాలము నాటిది ద్రాక్షారామమునగలదని శ్రీయుత పుల్లంపల్లి సోమశేఖ

* Deccan History by Dr. R. Bhandarkar Pg. 157, 158

† బిజ్జలుఁడనికూడ వ్యవహరింపఁబడు చున్నాఁడు.

రశర్మగారు కళింగసంచికలో వ్రాయుచున్నారు. * (చూ. కళింగ సంచిక, కాకతీయులు కళింగము నుప్యాసము పుట. 378) కావునఁ బ్రోలరాజు క్రీ. శ. 1115 నుండి క్రీ. శ. 1148 వ సంవత్సరము వఱకుఁ బాలించి యుండవచ్చునని యనుకొనవలసి వచ్చుచున్నది.

రెండవప్రోలరాజు మిక్కిలి పరాక్రమవంతుఁడు. త్రిలింగసామ్రాజ్యసంస్థాపకుఁడు. స్వాతంత్ర్యప్రియుఁడు. తెలుఁగువారి యదృష్టరేఖ యితనియందు స్పష్టీకరింపఁబడినది. శివపూజాధురంధరుఁడని యిదివఱకే మనము తెలిసికొంటిమి. కాకతీయులెన్నటికిని జైనులుకారు. పద్మాక్షి గుడిముందటి శాసన మితనిమంత్రియైన బేతనప్రధానిభార్యయైన మైలమ్మది. ఆ మంత్రియు, మంత్రిభార్యయు జైనులగుట స్పష్టము. కాకతీయరాజులలో గణపతిదేవునికి ముందుగ తెంచిన ప్రభువులందఱును వీరశైవులు కాకపోవుటచే వారు సర్వమతసహనము గలిగి బుద్ధజైన వైదికమతముల నొక్కసమదృష్టితోఁజూచి ప్రజానురంజకులై భూమినేలి దిగంతవిశ్రాంతకీర్తులయిరి. చలమర్తి గండబిరుదమీ ప్రోలరాజునకు మాత్రమేకాక యితని పూర్వీకులను గలదని ఖాజీపేట దర్గాశాసనము వలనఁ దెలియుచున్నది. ఇతనికాలముననే బేతనమంత్రి భార్యయైన మైలమ్మచే హనుమకొండలోని పద్మాక్షి దేవాలయము కట్టింపఁబడెను. దీనికప్పటిపేరు 'కదలలాయబసది.' బసది యనగా జైనదేవాలయమని శ్రీయుత కృష్ణశాస్త్రి (బి. యే.) గారు వ్రాయుచున్నారు. బసదియనుపదము వసతియను పదమునుండి మారినదని శ్రీయుత చిలుకూరి వీరభద్రరావుగారి యభిప్రాయమైనట్లు వారి ఆంధ్రులచరిత్ర రెండవభాగము వలనఁ దెలియుచున్నది. పద్మాక్షి దేవాలయమన్న పేరు దానికెప్పుడు కలిగెనో దురూహ్యము.

పద్మాక్షి గుడిముందటి శాసనకాలము నాఁటికిఁ బశ్చిమచాళుక్య విక్రముఁడు బ్రతికియున్నాఁడు కనుకను, ఇతనికాలమునాఁటి (ప్రోలరాజుకాలము) దయిన నీశాసనమున చాళుక్యసంవత్సరము వేర్కొనుట బట్టియు, రెండవప్రోలరాజు నారవవిక్రమాదిత్యునికి సామంతరాజుగా నుండి

* Vide S. I. I. Vol iv No. I005.

యుండవచ్చునని కృష్ణశాస్త్రిగారూహించుచున్నారు. (Epi. gr. Indica Vol 9-256. P. P.) ప్రోలరాజున కయిదుగురు కుమారులుండినట్లు శ్రీ చి. వీరభద్రరావుగారు తెలుపుచున్నారు. అట్లని వ్రాయుటకేమి యాధారముకలదో తెలియకున్నది. ప్రోలరాజునకు గంగాధరుఁడను నొక బ్రాహ్మణమంత్రి యంతఃపురపరిపాలకుఁడుగ నుండెనని కరీంనగరము శాసనమువలనఁ దెలియుచున్నది. గ్రంథవిస్తర భీతిచేత నతనినిగూర్చి యిటనేమియు వ్రాయఁజాలకపోతిని.

తైలపదేవుఁడు. 1150-1162 or 1165 ?

రెండవ ప్రోలరాజుచే బంధింపఁబడి విడిచిపెట్టఁబడిన తైలపుఁడెవ్వరను ప్రశ్నయొకటి పుట్టకమానదు. పాశ్చాత్యచాళుక్య చక్రవర్తులలో నీ పేరుగలవారు ముగ్గురుగలరు. ఇతఁడు మూఁడవవాఁడని చరిత్రకారు లభిప్రాయపడుచున్నారు. కాని వారిలో నొక తైలపుఁడు మఱొకశాఖకు జెందినవాఁడని విశ్వసించినందున డాక్టరు భండార్కారుగారితనిని రెండవతైలపునిగాఁ బేర్కొనుచున్నారు*. తదితరులితనిని మూఁడవతైలపునిగానె పిలుచుచున్నారు గాన నేను నట్లే యొనరించుచున్నాను. ఈ మూఁడవతైలపునిని నూర్మడితైలపుఁడనిగూడ నందురు. ఇతఁడు సుప్రసిద్ధపాశ్చాత్యచాళుక్య చక్రవర్తియగు నారవవిక్రమాదిత్యునికి మనుమఁడును మూఁడవసోమేశ్వరునికి రెండవకుమారుఁడును, మొదటికుమారుఁడైన జగదేకమల్లునికిఁ దమ్ముఁడునునయి, యన్నయనంతరము క్రీ. శ. 1150 నుండి 1155 వఱకుఁ గళ్యాణమున రాజ్యమేలెను. ఆ కడపటి సంవత్సరమే యితని యుద్ధాంగమంత్రియగు కాలచురి బిజ్జన యితని సింహాసనమును లాగుకొనెను. అంతట నతఁడు మఱల క్రీ. శ. 1157 లో ధార్వాడజిల్లాలోని అన్నిగిరిలో రాజ్యస్థాపన చేసికొనెను. ఆ పట్టణమతని కప్పుడు రాజధానియయ్యెను. ఈ బిజ్జన మఱల తైలపునిమీదికి దండెత్తి వెడలగాఁ దైలపుఁడు మఱికొంత దక్షిణమునకుఁ బాఱిపోయి, వనవాసిలో రాజ్యమును స్థాపించుకొనెను. ఇతని రాజ్యావసాన

* డాక్టరు భండార్కారుగారి దక్కన్ చరిత్ర పుట. 158

కాలము క్రీ. శ. 1165 వ సంవత్సరము. ఈ సంగతులన్నియు డాక్టరు భండార్కరుగారి దక్కను దేశచరిత్రనుండి గ్రహింపఁబడినవి. రుద్రదేవుని శాసనము క్రీ. శ. 1162 కాలమునాటిదయియుండి దానిలో రుద్రదేవుని భయమునఁ జనిపోయిన తైలపదేవుని రాజ్యము భీమరాజు కొంతకాలమనుభవించినాఁడని కలదుకదా! ఈ సందేహనివృత్తి కొఱకై ఆంధ్రుల చరిత్రకారులగు శ్రీయుత చిలుకూరి వీరభద్రరావుగారు రుద్రదేవుని శాసనములోఁ జేర్కొనఁబడిన తైలపుఁడు నూర్మడి తైలపుఁడు కాక మఱొకఁడై యుండవలె ననుచున్నారు. ఇందలి సత్యనిర్ణయమునకుఁ గావలసిన పరిశోధనాసౌకర్య మింటిలో నాకు లభ్యమగునట్లు కానరాక పోవుటచే నవిషయ మింతటితో విరమించుచున్నాను. రుద్రదేవుని శాసనములోఁ బ్రోలరాజు తైలపునిఁ బట్టుకొని విడిచినట్లున్నది కదా! అదెప్పుడు జరిగియుండవచ్చును? ఇతని యన్నయైన జగదేకమల్లుని రాజ్యకాలము క్రీ. శ. 1138 1150. ఈ జగదేకమల్లుని రాజ్యకాలముననే తైలపదేవుఁడు పట్టుఁబడి యుండవచ్చుననియు, ఇతఁడు తాతగారి కాలమున కుమార తైలపుఁడని పిలువఁబడుచున్నట్లు క్రీ. శ. 1116 సంవత్సర ప్రాంతమున నితఁడు సిందవాడి యేలుచున్నట్లొక శాసనము చూపుచున్నదనియును, కృష్ణశాస్త్రి (బి. యె.) గారు పద్మాక్షిశాసనమును గూర్చి వ్రాసిన సందర్భమునఁ దెలియఁజేసినారు. క్రీ. శ. 1122 కాలమున వరంగల్ తాలూకాలోని నెక్కొండశాసనమున నితఁడు కుమార తైలపుఁడని వ్యవహరింపఁబడినాఁడు. కాకతిరుద్రదేవ మహారాజు రాజ్యారంభకాలము ద్రాక్షారామములోని అన్నమదేవుల దానశాసనమునుబట్టి క్రీ. శ. 1148 వ సంవత్సరమయి యుండుట సత్యమైనచో రెండవప్రోలరాజు తైలపదేవుని బంధించినది అతఁడు రాజ్యమునకు రాకమునుపు యువరాజుగానో సేనాపతిగానో యుండి కుమార తైలపుఁ డనిపించు కొనినప్పుడే జరిగియుండెనని తెలుపుటకు రుద్రదేవుని శాసనములోని చాళుక్యచూడామణి యన్న బిరుదాటంకము కలిగించునా? కలిగింపదని నాయూహ. కారణము—కుమార తైలపుఁడు చిన్నతనమునుండి మిక్కిలి పరాక్రమవంతుఁడై రాజ్యమునకు రాకమునుపే రాజప్రతినిధి

గానో లేక సామంతునివలెనో గొంతరాజ్యభాగము నేలినట్లుండుటయే. అయినను నితనిగురించి కొంతపరిశోధన యింకను నవసరమై యున్నది.

గోవిందరాజు

కాకతి ప్రోలరాజు రెండవశత్రువయిన గోవిందరా జెవ్వఁడో నిర్ణయింపవలసియున్నది. ఈ గోవిందరాజు పశ్చిమచాళుక్య చక్రవర్తియైన యారవ విక్రమాదిత్యుని సేనాధిపతియైన యనంతపాలునికి మేనల్లుఁడని చరిత్రకారులు నిర్ణయించినారు. ఇతఁడు పరాశరగోత్రజుఁడైన కృష్ణరాజునకుఁ బద్మలదేవియందు జన్మించెను. గోవిందదండేశుఁడనియు, గోవిందదండనాయకుఁడనియుఁగూడ నితఁడు వ్యవహరింపఁబడుచుండెను. మహాసామంతాధిపతియైన యీగోవింద దండనాయకుఁడు క్రీ. శ. 1101 లో హానుంగల్, బానవూర్, నాగరఖండజిల్లా లేలుచున్నట్లు అబ్బులూరిశాసనములోని 58_62 పంక్తులవలనను, క్రీ. శ. 1104 లో నితఁడు వనవాసి యేలుచు వడ్డరావుల సుంకమును ననంతపాలుని యాజ్ఞప్రకారము వసూలుచేసినట్లును ఆ శాసనములోని 75_76 పంక్తులవలనను దెలియుచున్నదని కృష్ణశాస్త్రిగారుదహరించుచున్నారు.* క్రీ. శ. 1120_21, క్రీ. శ. 1123_24 సంవత్సరపు ద్రాక్షారామశాసనముల ప్రకారము వేంగిదేశముపై దండయాత్రవెడలినట్లు తెలియుచున్నది. అప్పుడితఁడు కొండపల్లి నేలుచున్నట్లున్నది. నిజాం రాష్ట్రములోని పోచంచెర్లశాసనము † ప్రకారము క్రీ. శ. 1123 వ సంవత్సరము నం దితఁడు కొండపల్లి రాజ్యము నేలుచున్నట్లుండుట కూడ పైవిషయమును బలపరచుచున్నది. కందనోలి తాలూకాలోని క్రీ. శ. 1126_27 నాఁటి త్రిపురాంతకశాసనము వలన నితఁడు వెంగిపురముదహించినట్లును, వెల్నాటి (రెండవ) గొంకరాజు నోడించినట్లును వెల్లడియగుచున్నది. ‡ వెలనాటికి రాజధానిగా నున్న ధనదపురమును నా కాలమున

* Vide Ep. Ind. Vol. 9–256 P. P. ఎపిగ్రాఫికా ఇండికాలో పద్మాక్షి శాసనమునుగూర్చి వారు వ్రాసినది. 9 సం. 256. పుట.

† సుజాత 2 వ సం. సం. 3 హైద్రాబాదు.

‡ Epi. Indica Vol. 5–213 P. P. and A. R. 1905–06 40 th para 66 P. P.

వేంగిపురమని చెప్పుచుండిరి కాబోలునని యాంధ్రులచరిత్ర కారులు వ్రాయుచున్నారు. (చూ. ఆ. చ. రెం. భా. 5 ప్ర. 155 పుట.) ఇతఁడు గాక పరాశరగోత్రజుఁడైన గోవిందరాజొకఁడున్నట్లు బెల్లామితాలగుండె శాసనమువలన గ్రహింపనగు. అయినను మనప్రోలరాజోడించిన గోవింద దండనాయకుని వంశవృక్షమీ క్రిందివిధమున నున్నట్లు మద్రాసు ఎపిగ్రాఫీకల్ రిపోర్టువలన తెలియుచున్నది.

పరాశరగోత్రజుఁడు
కేశిరాజు
నీలప్ప లేక నీలాంబిక
|
దేశిరాజు = సోవలదేవి లేక సోమాంబిక
|
- కృష్ణరాజు = పద్మలదేవి
  |
  గోవిందరాజు
  (ప్రోలరాజుశత్రువు)
- రణరంగ భైరవ గోవింద దండేశుఁడు

తల్లిగారివైపు వంశవృక్షము.

మహేశ్వర దండనాయకుఁడు
= పంపనదేవి
|
- పద్మలదేవి = భర్త కృష్ణరాజు
  |
  గోవిందరాజు
  కొండపల్లి పాలకుఁడు
  ప్రోలరాజు శత్రువు.
- అనంతపాలుఁడు
- నారాయణ
- వామన
- అక్కన

ఈ గోవిందరాజు రుద్రదేవుని శాసనములలో గంద్రగొడ్డలిచేత మిక్కిలి పరాక్రమవంతుఁడై కుంఠోరిదేశాధిపతిని నవలీలగా నోడించినట్టి చతురుఁడని సూచింపఁబడినది. ఈ కుంఠోరిదేశాధిపతి యెవఁడో అతనిదేశమైన 'కుంఠోరి' యే ప్రాంతమున నుండెనో చరిత్రకారుల కవగాహనమగుటలేదు. ఇతనిరాజ్యము నూడలాగుకొని ప్రోలరాజు దానిని 'ఉదయరాజను మఱొకనికిచ్చి నట్లీశాసనమునందే కలదు.

ఉదయరాజు

ఆయుదయరా జెవ్వఁడు? ఈ ప్రశ్న చరిత్రపరిశోధకులను బాధించుచునే యున్నది.

ఇతఁడే యుదయచోడుఁడై యుండవచ్చునని కూడ నూహింపఁబడెను. చోడోదయుఁడు, కందూరోదయచోడుఁడు, అను రెండు పేర్లు రుద్రదేవుని శాసనమునఁ గానఁబడుచున్నవి.

చోడోదయుఁడు

ఉదయచోడుఁడు కులోత్తుంగచోడ గొంకరాజునకు సంబంధుఁడై యుండునని హాల్ట్జ ప్రభువు వ్రాయుచున్నాఁడని కృష్ణశాస్త్రిగారు (బి. యె.) తెలుపుచున్నారు. ఎలియట్సు కలెక్షన్ ఆఫ్ ఇన్స్క్రిప్షన్సును బట్టి యుదయచోడుఁడు గుంటూరునకు రాజయినట్లు శ్రీయుత చి. వీరభద్రరావుగారు తెలుపుచున్నారు*. ఈ చోడోదయుఁడే 'కందూరోదయచోడు'ఁడైనచో అతనికుమార్తెయైన పద్మావతిని రుద్రదేవుఁడు వివాహమాడుట ఉదయచోడుని మరణానంతరమా అంతకుఁబూర్వమేనా యనుశంక పుట్టును. కారణము చోడోదయుఁడు రుద్రదేవుని భయముచే ప్రాణములు విడిచినాఁడని (శ్లో. 17) చెప్పిన తరువాతనే 'కందూరోదయ' చోడవంశజయైన పద్మావతినిఁ బెండ్లాడెనని యీశాసనమునఁ గలదు. (శ్లో. 28) ఈ శంకయిట్లుండగా మన యీ రుద్రదేవుని శాసనకాలముతో సరిపోవు (క్రీ. శ. 1162) నాఁటి ఉద

* ఇట్లని నా నోటుపుస్తకములలో వ్రాసికొన్నప్పుడు వారు ఎక్కడవ్రాసినారో ఆరిఫరెన్సు వ్రాసికొనుట మఱచిపోయినాను.

యచోడుని జల్చూర్ శాసనము నెట్లు సమన్వయింపవలసియున్నదను మఱొక సమస్యబయలు దేరుచున్నది.

ఇట్టిసంశయములే రుద్రదేవునిశాసనమునఁ బేర్కొనఁబడిన భీముఁడు గోకర్ణుఁడను నిద్దఱుసోదరులను గూర్చి వ్రాయునప్పుడు మనల నెదుర్కొని ఇదమిత్థమని నిర్ణయించుట కొటంకములు కలిగించుచున్నవి.

ప్రోలరాజు గోవిందరాజును దఱిమి ఆరాజ్యము నుదయరాజున కిచ్చినాఁడని, ఆ ఉదయరాజెవ్వఁడై యుండుననుసమస్యలోఁబడి చోడోదయ భీమగోకర్ణులవృత్తాంతముల నెత్తికొని రుద్రదేవుని కాలమునకు వచ్చి పడితిమి. మనము మఱల వెనుకకుఁబోయి ప్రోలరాజు తక్కినశత్రువులెవ్వరో తెలిసికొనవలసి యున్నది.

రెండవ ప్రోలరాజు రెండవశత్రువు మంత్రకూటనగరాధిపుఁడైన గుండరాజొకఁడు కలఁడు. ఇతనికే మంథన్యగుండాధిపుడన్న వ్యవహారము కలదని పాలంపేట * శాసనమువలనఁ దెలియుచున్నది.

మంథన్యగుండాధిపుఁడు

ఇతఁడు నిజాంరాష్ట్రములోని కరీంనగరము మండలములోని మంథెనరాజధానిగా నా ప్రదేశము నేలుచుండెను. ఇతనికి నాగరాజను మంత్రికలఁడని యొకరు వ్రాయుచున్నారు. ఇతనిని, రేచర్లరుద్రిచమూపతి పితామహుండును, రెండవప్రోలరాజు సేనాపతియునైన కామచమూపతి చంపినట్లు పాలంపేటశాసనమునఁ గలదు. (శ్లో. 15) కాని రుద్రదేవుని శాసనమున నితనిని ప్రోలరాజు చంపినట్లున్నది. సేనాపతులు చంపినను నా గొప్పఁదనము వారిప్రభువులు చెప్పికొనుట యప్పటి యాచారమేమో?

ప్రోలరాజు శత్రువులలో ప్రబలుఁడైనట్టియు, తక్కిన శత్రురాజులకు నాయకుఁడైనట్టియు జగద్దేవుఁడను నొకరాజు ప్రోలరాజుచే నోడింపఁబడినట్లిదివరకే చెప్పియున్నాను. ఆ జగద్దేవుఁడెవ్వడో యించుకంత నిక్కడఁ జర్చించెదను.

---

* Hyd. Arch. Series No. 3. 15th Verse.

పశ్చిమచాళుక్యుల సార్వభౌమాధిపత్యమును ధిక్కరించి స్వతంత్రుఁడు కాఁ జూచిన కాకతిప్రోలరాజు (రెండవ)ను శిక్షించుటకుఁ జాళుక్యరాజులపక్షమున నితఁడు వచ్చియుండవచ్చునని జగద్దేవుఁడు కొంత ఊహించుచున్నారు. జగద్దేవుఁడు 'పట్టిపొంబుచ్చపురాధీశులగు సంతారరాజులలో నొకఁడగు మహామండలేశ్వర త్రిభువనమల్ల జగద్దేవుఁడే యని మ. రా. శ్రీ కృష్ణశాస్త్రిగారును', * శ్రీయుత చి. వీరభద్రరావుగారును గూడ నభిప్రాయపడుచున్నారు. † ఈ విషయమై చి. వీరభద్రరావుగారు వ్రాసినది గమనింపఁ దగియున్నది. దాని నిక్కడ నిచ్చుట చర్వితచర్వణమనిపించుకొనుననియు గ్రంథవిస్తరభీతి చేతను దానినిక్కడ నుదహరింపలేదు.

నిజాం రాష్ట్రమునందలి కరీంనగరమండలములోనిఁ లేంబాలవాడ (లేములవాఁడ) భీమేశ్వరుని గుడియందలి శా. శ. ౧౦౩౧ వ సంవత్సరపు నాటి శాసనమున నొక జగద్దేవుఁడు పేర్కొనఁబడినాఁడు. అందతనికిఁ గల బిరుదములిట్లున్నవి. "స్వస్తిశ్రీ లేంబాలవాడసనూ(?) వాసోసమస్తప్రశస్తోపేతసమధిగత పంచమహాశబ్దాద్యలంకారాద్యలంక్రి (కృ) తః శ్రీమహామండలేశ్వరం బా (శ్రీ) వాక (స) కులతిలకః శ్రీజగద్దేవర......" అని తెలంగానా శాసనములలో నొకటియగు నగునూరి కన్నడశాసనమున (క్రీ.శ. 1143 కావచ్చును) దొమ్మరాజు మేడరజులతోఁబాటు జగదేవుఁడొకఁడు ప్రసంగింపఁబడినాఁడు. వరంగల్ జిల్లాలోని మాటూరి గ్రామశాసనమునఁ గూడ 'జగద్దేవు' అనుమాటలు కానవచ్చుచున్నవి. ఇవన్నియుఁ బరిశీలించి చూడఁగా నీ జగద్దేవుఁడు లేంబాలవాడ (లేములవాడ) ప్రాంతపువాఁడై యుండునేమో యని నా కనుమానమగుచున్నది. ఈ జగద్దేవుఁడు ప్రోలరాజునకు మిక్కిలి పరాక్రమశాలియైన శత్రువే కాని సామాన్యుఁడు కాఁడు. కావుననే యితనిని గెలిచినఁ బ్రోలరాజు శౌర్యాతిశయము వలనఁ గలిగిన గౌరవము నేమని వర్ణింతునని రుద్రదేవుని శాసనకవి తెలుపుచున్నాఁడు.

* Epig. Indica Vol ix-256 P. P.

† ఆంధ్రులచరిత్ర. రెం. భా. 167, 168 పుటలు.

ప్రోలరాజు భార్యయైన ముప్పమ్మనుగూర్చిన చారిత్రకాంశము లేమియు రుద్రదేవుని శాసనమందుఁగాని మఱెచ్చటను గాని చెప్పఁబడలేదు.

ముప్పమ్మదేవి

ఈమెకును ప్రోలరాజునకును బుట్టినవాఁడే మన వెయ్యిస్తంభాలగుడిశాసన కర్తయు, మొదటి ప్రతాపరుద్రుఁడని చరిత్రకారులచే వ్యవహరింపఁబడిన వాఁడును నగు కాకతిరుద్రదేవమహారాజు. ముప్పమయే దేశపురాజు కుమార్తె? ఆమె కెంతమంది పిల్లలుబుట్టిరి? మున్నగుప్రశ్నలన్నియు నిరుత్తరములై యుండవలసివచ్చుట మిక్కిలి శోచనీయమయిన సంగతి.

శ్రీమన్మహామండలేశ్వర కాకతీయరుద్రదేవరాజు, రెండవ ప్రోలరాజు తరువాత, ననుమకొండ రాజ్యమును పాలించుటకు సింహాసన మధిష్ఠించెను.

కాకతి రుద్రదేవరాజు.

ప్రోలరా జెంతవఱకు రాజ్యము చేసియుండెనో స్పష్టముగాఁ జెప్పుట కాధారములింతవఱకును దొరకలేదు. కాని రుద్రదేవునిశాసనములలో మొట్టమొదటిదని చెప్పఁబడు క్రీ. శ. 1158 వ సంవత్సరపు నాఁటిదగు ద్రాక్షారామశాసనమం దిట్లున్నది. "స్వస్తిశ్రీ (మత్) త్రిభువనమల్లచక్రవ(ర్తి) రాజరాజదేవర విజయరాజ్య సంవత్సరంబులు ౧౩ శ్రాహి ౧౦౮౦ గు నేణ్డిమీనమాసమున శుద్ధ పంచ్చాదశియు బ్ర(బృ)హస్పతివారము నాణ్డు శ్రీమద్ద్రాక్షారామమున శ్రీ భీమేశ్వరమహాదేవరకు అన్మకొండ రుద్రదేవని ప్రగ్గడ ఇనంగల బ్రమ్మిరెడ్డి పెట్టిన అఖ(ణ్డ) లోహాదణ్డు(దివియ) ౧......" (చూ. S. I. I. Vol. IV. No. 1107–371 P. P. దక్షిణ హిం. దే. శా. సంపుటము 4_పుట. 371.). కాబట్టి యీకాలమువరకుఁ బ్రోలరాజేలినట్లును, ఇప్పటినుండి రుద్రదేవరాజు రాజ్యముచేసినట్లును శ్రీయుత మా. రామారావుగారు మొదలయినవారు కొందఱు వ్రాయుచున్నారు కాని ఇంతకుముందు తెలిపినట్లు రుద్రదేవునిభార్య అన్నమదేవులు ద్రాక్షారామమునందలి భీమేశ్వరునికి దీపదానముచేసినట్లున్న యచ్చటిశాసనమున రాజరాజదేవర 2(3) వ సంవత్సరమున్నది. కావున దీనిప్రకారము శా. శ.

౧౦౭౦ కు సరియైన క్రీ.శ. 1148 వ సంవత్సరము నాఁటికే రుద్రదేవుఁడు రాజ్యమునకువచ్చినట్లు నిర్ణయింపవలసియుండును. అంతియేకాని యాంధ్రులచరిత్ర రెండవభాగములోఁ జెప్పఁబడినట్లు రుద్రదేవుని రాజ్యారంభకాలము క్రీ. శ. 1140 అని తెలుపుట నిరాధారముకాదా? ఇట్లే యితని రాజ్యావసానకాలము క్రీ, శ. 1195 అని చరిత్రకారులు తెలుపుచున్నారు. కాని నర్సారావుపేట తాలూకాలోని కుంకలగుంట గ్రామములోని భోగేశ్వరాలయములోని శాసనమును * బట్టి శా. శ. ౧౧౧౯ అనగా క్రీ. శ. 1197 వ సంవత్సరమే రుద్రదేవుని రాజ్యావసానకాల మనవలసివచ్చునేమో యని సందేహపడుచున్నాను. దీనిని జరిత్రకారులెక్కువ విమర్శనగాఁ బరిశీలింపగలరు గాక !

రుద్రదేవుని శాసనము ద్రాక్షారామమున మఱొకటికలదు. అది శా. శ. ౧౧౦౮=క్రీ. శ. 1186 వ నాఁటిది. అందులోనున్నవని తెలిపెడు విద్యాభూషణయను మాటలు వినయభూషణయని చదువవలసియున్నది. (చూ. దక్షిణహిం. దే. శా. సంపు. IV నెం. 1155).

రుద్రదేవుని యనుమకొండ శాసనమందు డొమ్మరాజును, మేడరాజును మైళిగిదేవుని రుద్రుఁడోడించి వారిరాజ్యములు తనరాజ్యమందుఁ గలిపికొనినట్లు సూచింపఁబడినది (శ్లో. 15, 16, 17, 18).

రుద్రదేవుని శత్రురాజగు డొమ్మరాజు (దొమ్మరాజు) ఎచ్చటివాఁడో కొంత తెలిసికొనవలసియున్నది. ఇతనిపేరు రుద్రదేవుని శాసనములో

డొమ్మరాజు

డొమ్మరాజని వ్రాయఁబడినట్లు శాసనము పరిశీలనగా జూచినవారికి దెలియఁగలదు కాని యీ శాసనలిపిలో 'దా' కును 'డా' కును నించుకంతమాత్రమే భేదము గోచరించును.

కనుక యితనిపేరును నితరశాసనములను బట్టి నిర్ణయింపవలసివచ్చును. అదినాకు సాధ్యపడలేదు. ఇతనినిగూర్చి శ్రీయుత మారేమండ

* చూ. బొల్లయప్రెగ్గడ కుంకలకుంట గ్రామశాసనము భోగేశ్వరాలయము. Ref. List of Antiquaries by Sewell.

రామారావుగారు ఇతఁడు ధర్మపురి వేములవాడ (లేములవాడ) ప్రాంతము నేలుచు భద్రాచలమువరకు విస్తీర్ణముగల ప్రదేశము నేలినట్లున్నదని వ్రాయుచున్నారు. (చూ. వారి 'పొలిటికల్ హిస్టరీ ఆఫ్ కాకతీయాస్' (Political History of Kakateayas in J. A. H. R. S. Vol. V. 3 P.) నిజాం రాష్ట్రమునఁ గానఁబడిన నగునూరి శిలాశాసనములో నొక దొమ్మరాజు పేర్కొనఁబడినాఁడు. అందిట్లు వ్రాయఁబడియున్నది. "స్వస్తిశ్రీ (స) మస్తప్రశస్తసహితం శ్రీమనుమహామండలేశ్వరం దొమ్మరాజు, శ్రీమచ్చాళుక్య విక్రమగాద ఉత్తమవిస్వనాశ్కెనెద్దె ప్రమాదిసంవత్సరద వెసక బహుళ్చది వెలుపుయమగు సు(శు)క్రవారమునాండు మేడరాజు జగదేవుడుం ఎసఘయి వేలుతో పాడిచిగెలిచె." ఈ శాసనమున తెలుఁగు కన్నడ భాషలు కలిసి యుండుట విచిత్రముగా నున్నది. మూలము చూచి సరిచేసికొనవలసియున్నది కూడ. భావిపరిశోధనమునఁ గాని యితఁడెవరో తెలిసికొన వీలులేదు.

మేడరాజు

రుద్రదేవుని మఱొకశత్రురాజును సందర్భింతము. మేడరాజును రుద్రదేవుఁడు జయించెనని యీ శాసనమందే కలదుకదా (శ్లో. 16). నిజాం రాష్ట్రమునందనేకశాసనములను సంగ్రహించి ప్రసిద్ధిచెందిన సుప్రసిద్ధచారిత్ర పరిశోధకు లిట్లు వ్రాయుచున్నారు. "ఇతఁడుఁ (మేడరాజు) ప్రోలరాజుకాలమున యువకుఁడుగనుండి పాకాల తాలూకాలోని నరువట్టు మొదలుకొని గోదావరివఱకుఁ గలదేశమును బరిపాలించుచుండెను. పాఖాలతాలూకాలోని గోవిందపురములో నితనిమంత్రియగు నాగదేవరాజు పార్శ్వజినేశ్వరాలయము నిర్మించి తనవంశమును జెప్పుకొనియున్నాఁడు. మేడరాజు జైన మతాభిమాని. మాధవవర్మవంశమున జన్మించినవాఁడు. ఈ వీరుఁడు కాకతీయసామ్రాజ్యమును లెక్కింపక చాలకాలము స్వతంత్రుఁడుగానుండి వారక్యములో రుద్రదేవునిచే నోడింపఁబడినటుల గొన్నియాధారములచే (?) నిశ్చయింపవచ్చును..." *

* నిజాం రాష్ట్రప్రశంస పుట. 104 (1926 సం.)

తెలంగానాశాసనములు చూచిన మ. రా. శ్రీ మా. రామారావు గారును గొంతవరకు వీరితో నేకీభవించుచున్నారు. అయినను నాశాసనములు ప్రచురించిన తరువాతఁగాని దానిసత్యమును నిర్ణయించుటకు వీలు లేదని మా నమ్మకము. ఈ మేడరాజే హనుమకొండలో పద్మాక్షిగుడిముందర శాసనమున (క్రీ. శ. 1117) మాధవవర్మవంశజుఁడైన మేళరసుఁడను పేరుతోఁ జేర్కొనఁబడినాఁడని మా యూహ. ఇతనిపేరు నగునూరి శాసనమునఁగూడఁ బ్రసంగింపఁబడి నట్టిదెవరకు దొమ్మరాజును గురించి తెలిపిన శాసనములో జూపఁబడినది.

మైళిగిదేవుఁడు

రుద్రదేవుఁడోడించిన రెండవశత్రురాజు మైళిగిదేవుఁడనువాఁడు. మైళిగదేవుఁడెవరో యింతవరకుఁ జరిత్రపరిశోధకులకు సరియైన సంగతి తెలియలేదు. ఇతఁడు దేవగిరినేలిన యాదవ రాజులలో నొకఁడగు మల్లుగి (సింగనరాజు కొడుకు) యైనను లేక యతనికొమారుఁడైన యమరమల్లుగియైనను గావచ్చునని శ్రీ వీరభద్రరావుగారు తమ యాంధ్రుల చరిత్రలో (రెం. భా. 163 పుట) వ్రాసినారు. శ్రీయుత మా. రామారావుగారు వీరితో నేకీభవించుటలేదు. మైళిగదేవునిజయించి పొలవాసదేశవిభవమును రుద్రుఁడు పొందెనని (శ్లో. 15) యీ శాసనములోనే గలదు కావునను, రుద్రదేవుని శత్రురాజులందఱు అనుమకొండచుట్టుపట్లప్రదేశము నేలినవారే కాబట్టియు, పైనఁ జెప్పఁబడిన పొలవాస పట్టణమునకు నిప్పటిపేరు కాఁదగిన పొలాసగ్రామము కరీంనగరమండలములోని జగత్యాలతాలూకాలో జేరినది కనుకను, అతఁడుతప్పక నిజాం రాష్ట్రప్రాంతవాసుఁడయి యుండవచ్చును.

వీరిపైకి మాత్రమేగాక భీమరాజను గొప్ప బలపరాక్రమములుగల శత్రురాజుమీఁదికి సహితము రుద్రదేవుఁడు మిక్కిలి యట్టహాసముతో దండెత్తి వెళ్లవలసివచ్చినది. అట్లతనిమీఁదికి దండెత్తివెళ్లి రుద్రదేవనరపతి భీమరాజు రాజధానియైన వర్ధమాననగరమును మొట్టమొదట కొల్లవేసెను. (శ్లో. 25) ఇతనిమీఁద నింతపగఁబట్టి రుద్రదేవుఁడితనిపై దండెత్తి పోవుట

శ్లోక కొన్ని కారణములీ శాసనమందుఁ జెప్పఁబడినవి. గోకర్ణుఁడను సర్పము భీముఁడనెడి నకులముచే (గొప్పచీకటియం దెలుక పిల్లి పిల్లచే (శ్లో. 16) జంప బడినట్లు, జంపఁబడెనట. రుద్రదేవునిఁ భయముచేఁజచ్చిన తైలపుని రాజ్యము భీముఁడు క్షణకాలమనుభవించెనఁట. (శ్లో. 18) నక్కపిల్ల సింహముతో స్పర్ధించినట్లు, నరపశువును, సవతితల్లికిఁ బెనిమిటియైనవాఁడును, భోజనము చేయుచుండగాఁ సోదరుని జంపినవాఁడును నగు భీమనృపాధముఁడు రుద్ర దేవునితో స్పర్ధఁబెట్టుకొనినాఁడఁట. (శ్లో. 20) ఇటువంటి దుశ్చేష్టలెన్నియో భీమరాజు చేయుచున్నట్లు రుద్రదేవరాజు తనచారులవలన విని గొప్ప సేనను సమకూర్చుకొని యతనిమీదికి యుద్ధమునకు వెళ్లినట్లున్నది. ఈ భీమ రాజునుగూర్చి కొంతప్రస్తావించెదను.

భీమరాజు

రుద్రదేవుని శాసనములోఁ జెప్పఁబడినట్లు భోజనసమయమున తనసోద రునిఁజంపి సవతితల్లినిఁ బెండ్లాడినట్టియు, తైలపుఁడు మరణింపఁగా నతని రాజ్యపదవిని క్షణకాలమనుభవించినట్టియు రుద్రదేవుఁడు దండెత్తి వెడలినప్పు డతనికి భయపడి భ్రాతృమాతృవనితాసహితుఁడై య డవికిఁ బారిపోయినట్టియు, భీమరాజే భీమచోడుఁడనియు, వర్ధమానపు రమేలుచుండెననియు మనమూహింపవలసియున్నది. ఇతనికి నుదయాది త్యుఁడను నన్నయు, గోకర్ణుఁడను తమ్ముఁడును గలరు. క్రీ. శ. 1125 వ సంవత్సరపునాఁటి శాసనమొకటి కందూరి ఉదయనచోడమహారాజును బేర్కొనుచున్నది.

గోకర్ణుఁడు

గోకర్ణుఁడను నొకరాజు కందూరేలుచున్నట్లు శాసనాధారములు గానవచ్చుచున్నవి. కాని భావిపరిశోధనమున వర్ధమానపురము, కందూరు పట్టణములు తమకు రాజధానులుగాఁ జేసికొని రాజ్యమేలిన కర్ణాటచోడుల వంశవృక్షము పూర్తిగాఁ దేలినగాని వీరినిగుఱించి యేమి వ్రాసినను తొందఱపడినట్లగునని భయపడుచున్నాను. తెలంగాణాశాస నమున నొకటియగు పానుగల్లుశాసనమునందు సోమరాజునకు బెడగమ్మకు

నుద్భవించిన మేలాంబికకు ఉదయాదిత్యుఁడు, భీముఁడు, గోకర్ణుఁడు జన్మించిరనియు* వారిలో భీముఁడు మిక్కిలి దోర్విక్రమము కలవాఁడనియు వర్ణింపఁబడినది. అదిగాక మామిళ్లపల్లిశాసనములు, (తెలంగాణా శా.) ౪౦ డీవంశజులనుగూర్చి కొంత తెలుపుచున్నవి. * వీనిలో నొకటి సౌమ్యసంవత్సర పుష్య శుద్ధ సప్తమీసోమవారమునాం డుత్తరాయణసంక్రాంతినాండు స్వస్తి సమధిగత పంచమహాశబ్దమణ్డలేశ్వర వీరమాహేశ్వరదుర్వార వీరవారసూర్యవంశోద్భవకుల తిలక కాస్య (శ్య) పగోత్రకరికాలాన్వయ నామాది సమస్తప్రశస్తసహిత శ్రీమన్మహామండలేశ్వర కందూరి గోకర్ణదేవచోడమహారాజులతో నడిగి తత్పాదపద్మోపజీవుండైన హరిహరదాసుండు బోయదేవ దండనాయకుండు చంద్రకంటిచింత కుంటసలమునందు మంగళ్లకాము చేనులో వెరసి ఆరుపుట్లుబీజములు పండే వరిపొలమును దానముచేసినట్లు దెలియుచున్నది. ఇందు శకసంవత్సరము కాని మఱియేదియుగాని యీయలేదు మఱియొకశాసన మా గ్రామములోనిదే † "తీవ్రాంశకుల తిలకుఁడును, కరికాలకర్ణుఁడును" నగు గోకర్ణుఁడొకఁడు కలఁడనియు నతనికి, ఉదయాదిత్యుఁడు, భీముఁడు, గోకర్ణుఁడను ముగ్గురుకుమారులు కలిగినట్లును దెలియఁజేయుచున్నది. అందులో నుదయాదిత్యుఁడు చోడుఁడని ప్రసిద్ధికెక్కి మిక్కిలి ధర్మాత్ముఁ డనిపించుకొనెననియు, భీమగోకర్ణులు సూర్యచంద్రులవలె తేజోవంతులై నిస్సీమప్రేమబంధమును సమానసుఖులై వర్ధిల్లిరనియుఁ గలదు. వీరిలో భీముఁడు విళంబిసంవత్సర కార్తికమాసవిశుద్ధద్వాదశి తిథియందు 'తుమ్మటగ్రామసమీపమున నొకకొల్వ త్రవ్వించి చూత ఘోషాగ్రహారమునం దుండు నృసింహేశ్వరదేవరకు భూదానమును గోకర్ణుఁడు మడింగంటి గ్రామభాగమును దానమును చేసికొనిరి. ఈశాసన కాలము శా. శ. ౧౧౪౧ అనగా క్రీ.శ. 1919_20 సంవత్సరమునకు సరిపో

* సుజాత ౧ సం. 3 సంచి. 1 మేలాంబికకు ఉదయాదిత్యుడు పుట్టినట్లు అతనికే భీముఁడు గోకర్ణుడు కలిగినట్లు ఒకరు వ్రాయుచున్నారు. (చూ. సుజాత ౧_౩ సం).

† మామిళ్లపల్లి శాసనము సుజాత. ౧ సం.

వునని యొకమిత్రుఁడు చెప్పగా వ్రాసికొంటిని. అంతియే కాని దానిలో నే శకము చేర్పఁబడలేదు. దీనినిబట్టి చూడఁగా రుద్రదేవుని శాసనములోని చిక్కు. (చోడోదయ, భీమ, గోకర్ణ, కందూరోదయచోడరాజుల సంబంధమునుగూర్చిన చిక్కునుట) వదలిపోవునని తోఁచుచున్నది. మొదటి గోకర్ణుని పెద్దకుమారుఁడైన ఉదయనచోడుఁడు తండ్రియనంతరము కందూరేలుచు రుద్రదేవుని భయముచేఁ జనిపోఁగా నతనికుమార్తెయైన పద్మను రుద్రుఁడు వివాహమాడినట్లును రెండవకొమారుఁడైన భీమచోడుఁడు వర్ధమానమునకేగి తనకది రాజధానిగా నేలుచున్నట్లును, అన్నగారైన ఉదయాదిత్యమహారాజు చనిపోయినట్లు తెలిసి భీముఁడు ఉదయాదిత్యుని యనంతరము కందూరు నేలుచున్న గోకర్ణునిజంపి భీముఁడా రాజ్యమును తనరాజ్యములోఁ గలిపికొనినట్లును, ఆ సంగతి తెలిసికొని రుద్రదేవుఁడు భీమునిమీదికి దండెత్తిపోఁగా భీముఁడు భయపడి తనరాజ్యమునువదలి తనతల్లి సోదరుఁడు మొదలగువారితోఁ గలిసి యడవికి లేచిపోయినట్లును, దండెత్తివెళ్లిన రుద్రదేవుఁడు వర్ధమాననగరమును, తరువాత చోడోదయుని (ఉదయాదిత్యచోడుని) మహాపట్టణమైన కందూరిని, అంకోపట్టణమును నాంజనేయులు తగులఁబెట్టినట్లు, కాల్చివేసెననియు మన మూహింపవలసివచ్చుచున్నది. ఈ నాయూహకు రెండుప్రతిబంధకములు గానవచ్చుచున్నవి. ఒకటి—మామిళ్లపల్లిశాసనములో భీమగోకర్ణులు నిస్సీమప్రేమబంధనము గలవారని వ్రాయఁబడియుండగా భీముఁడు గోర్ణుని జంపుటెట్లు పొసఁగును? రెండు—జట్చర్ల శాసనములోఁ జెప్పఁబడిన ఉదయనచోడ మహారాజు క్రీ.శ. 1162 వ సంవత్సరమునకు ముందుగా జంపఁబడియున్నట్లయిన నతని పేరుతో రుద్రదేవుని శాసనకాలముననే మఱియొక శాసనమెట్లు పుట్టగలదు? అప్పటికతఁడు బ్రతికియైన నుండవలెను లేదా, ఆ యుదయనచోడ మహారాజు మఱొకఁడైన నయియుండవలెను. అనగా రుద్రదేవుని భయమునకు జచ్చిన చోడోదయుఁడు వేరు, పద్మావతితండ్రియైన .కందూరోదయచోడుఁడు' వేరని యనుకొనవలసివచ్చును. రుద్రదేవుని శాసనములో భీముఁడు భోజనకాలమందు సోదరునిజంపి సవతితల్లినిఁ బెండ్లాడినట్లున్నది. దీని

కేమి సమాధానము గలదని మఱియొకప్రశ్న పుట్టవచ్చును. దానికీ రీతిని సమాధానమీయ వలసియుండును. ఉదయాదిత్యునికి భీముఁడు (రెండవ), గోకర్ణుఁడు (రెండవ), అను నిద్దరు కొమారులు వేరు వేరు భార్యలం దుద్భవించిరనియు, గోకర్ణునికి కందూరురాజధానిగాను, భీమునికి వర్ధమానపురము రాజధానిగాను ఉదయాదిత్యుఁడు పంచియిచ్చినట్లు భావించుకొనవలెను. భీముఁడు దుర్బుద్ధిచే గోకర్ణునిజంపి అతని తల్లిని వివాహమాడినట్లును, ఆ సంగతి తెలిసి రుద్రదేవుఁడు భీమునిపైకి దండెత్తివెడలగా ఆభీముని కొమారుఁడు (రెండవ) ఉదయాదిత్యచోడుఁడు (అతఁడే చోడోదయుఁడై యుండవచ్చును) తండ్రిసహాయుఁడై వెడలి రుద్రదేవుని భయముచే ప్రాణములు వదలినట్లును మన మెంచవలసియున్నది. అట్లూహించినను జట్చర్ల శాసనములోఁ జెప్పఁబడిన ఉదయనచోడమహారాజెవ్వఁడో అతనికీ కర్ణాటచోడులతో నెట్టిసంబంధమున్నదో నాకు వివరింప సాధ్యపడకున్నది. పై నాయూహకు నాధారమైనవారి వంశవృక్షమీ క్రింది విధముగానున్నట్లొక మిత్రునియొద్ద నుండెగా నించుకమార్పుతో నేను వ్రాసి యుంచికొనినది యిచ్చుచున్నాను.

సోమరాజు
= బెడగాంబ
|
మైలాంబ
= భర్త. ?

ఉదయాదిత్యుఁడు I | భీముఁడు | గోకర్ణుడు

(ఉదయాదిత్యుఁడు I)
మొ. భార్యయందు గోకర్ణుఁడు
రెండవ భార్యయందు భీమచోడుఁడు

రెండవ ఉదయాదిత్యచోడుఁడు (చోడోదయుఁడు)

పైనఁ జేర్కొనఁబడిన వంశవృక్షమున కాధారములు తెలంగానా శాసనములలోని వగు పానుగల్లు, మామిళ్లపల్లి శాసనములును, రుద్రదేవుని యనుమకొండశాసనమును నయియున్నవి.

రుద్రదేవుని రాజ్యవిస్తీర్ణము

రుద్రదేవుని రాజ్యవిస్తీర్ణము తూర్పున సముద్రమువఱకును, దక్షిణమున శ్రీశైలమువఱకును పశ్చిమమునఁ గటకము (కళ్యాణకటకము) వఱకును, నుత్తరమున మాల్యవంతపర్వతమువఱకును వ్యాపించియుండెను. (శ్లో. 48) రుద్రదేవుని శాసనకాలము (1163 A. D. నాఁటికితని రాజ్యము తూర్పున సముద్రమువఱకు వ్యాపించియుండదని యాంధ్రుల చరిత్రకారుని యభిప్రాయము. అట్లు వ్రాయుటకు వారీకారణములు చెప్పుచున్నారు.—క్రీ. శ. 1163 నాటికి వెలనాటిచోళులు కాకతీయులకు లోబడకపోవుట. పైశాసనకాలమునకు ముందు గుంటూరు, కృష్ణా, గోదావరీమండలముల యందు రుద్రదేవునిశాసనములు గానరాకపోవుట. కాని వీరు వ్రాయునప్పటికి ద్రాక్షారామశాసనములు ప్రకటింపఁబడలేదు కాఁబోలు. రుద్రునిభార్య అన్నమదేవులశాసనము (1148 A. D. రుద్రదేవుని మంత్రియైన, ఇనంగల బ్రహ్మిరెడ్డిశాసనము క్రీ. శ. 1158) గోదావరిమండలములోని ద్రాక్షారామమునఁ గానవచ్చుచున్నవి కదా. అయినను శ్రీయుత, వీరభద్రరావుగారి యభిప్రాయము సరికాదని చూపుటకు జాలినంతప్రమాణము లేవియు నింతవరకు నాకు లభ్యముకాలేదు.


రుద్రదేవుఁడు తనతండ్రినిఁ జంపెననుట నిజమా?

రుద్రదేవుఁడు తనతండ్రియైన రెండవ ప్రోలరాజును బ్రమాదవశమున జంపెనని తెలిపెడి ప్రతాపరుద్రచరిత్ర వంటి గ్రంధములను విశ్వసించి చంపిన స్థలముననే వెయ్యిస్తంభాలగుడికట్టెనని వ్రాసెడివ్రాతలు * రుద్రదేవుని దుర్యశః పంకమునఁ బడవేయఁ జూచెడి వ్రాతలేకాని సత్యనిర్ణయము చేయఁదగిన చరిత్రపరిశోధ

---

* వరంగల్ ఉస్మానియా ఇంటరుమీడియేటు కాలేజిమేగజైను 'దైవఘటన' అను వ్యాసము. సంపు. ౧—౧వ సంచిక.

దక్షిణహిందూదేశము



తపతీ నది
అజంటూ
దేవగిరి
కృష్ణానది
తుంగభద్రా
శ్రీశైలము
ప్రవరము
కంచి
కాకతిరుద్రదేవు
ని రాజ్య విస్తీర్ణ
ము. 1163 A.D

కులు వ్రాయఁదగినవి కావు. ప్రోలరాజు వెలనాటి రెండవ చోడరాజుచే రణరంగమునఁ జంపఁబడి వీరస్వర్గమును జూఱగొనెనన్న యూహకు శాసనాధారమైనను గలదు. శిలోట్టంకితములైన శాసనములనైనఁ జూడక తండ్రితాతలు చెప్పుకొనెడి యితిహాసకథలు విని, చరిత్రపేరున వ్రాయఁబడిన వ్రాతలు నమ్ముకొని యట్లు వ్రాయుట కితరయాధారము లేనైన దొరకు వఱకు నోపికపట్టఁగూడదా ?

పూర్వకథలు, స్థానికచరిత్రలు చరిత్రపరిశోధకుల కత్యంతతోపయోగకరములగు ననుమాట వాస్తవమే కాని దాని నుపయోగించుకొనుటలోనే మన వివేచనాశక్తిని వినియోగింపవలసి యుండునని చెప్పుటకే నేనింతవరకు వ్రాయవలసి వచ్చినది.

ఇతని చావునకుఁ గారణము దేవగిరిరాజ్యాధీశుఁడైన జైత్రపాలుఁడు (క్రీ. శ. 1191_1210) అని డాక్టరు భండార్కరుగారు వ్రాయుచున్నారు. * కాని మ. రా, శ్రీ భావరాజు వెంకటకృష్ణారావుగారు (B. A., B. L. హేమాద్రిపండితుఁడు వ్రాసిన వ్రత ఖండమలంకారభూయిష్టమైయున్నది. కావున నందులో జైత్రపాలుఁడు రుద్రదేవుఁడను నొక యాంధ్రరాజును నరమేధయాగము చేసెనని చెప్పినదానికి గణపతిదేవుని పక్షమున దేవగిరి మీదికి దండెత్తివెళ్లిన కోటరుద్రదేవరాజు (రెండవకేతరాజు కొడుకు) జైత్రపాలునిచేఁ జంపఁబడిన టర్రము చేసికొనవలసియున్నదని సూచించినారు. † కాని రెండవ కేతరాజు క్రీ, శ. 1178_1209 వరకు రాజ్యమేలినట్లు శ్రీయుతరావుగా రొప్పుకొనిన సంగతియేకదా! కేతరాజు మరణకాలమును, జైత్రపాలుని రాజ్యావసానకాలమును నొక్కటియే కావున, రాజ్యమునకురాని కోట రుద్రదేవుని నాంధ్రరాజని వ్యవహరింపఁబడి యుండునా? కాకతిరుద్రదేవరాజు, జైత్రపాలుఁడు సింహాసనాధిష్టితుఁడయిన యేడెనిమిది సంవత్సరముల వఱకు బ్రతికియుండుటయు, జైత్రపాలుఁడు మరణింపకపూర్వమే

---

* Deccan History 186 P. by Dr. R. G. Bhandarker.

† ఆంధ్రదేశము, విదేశయాత్రికులు. పుట. 115. by Mr. B. V. Krishna Row B. A., B. L.

కాకతిరుద్రదేవరాజు పరమపదించుటయుఁ జూడఁగా నితఁడు, దేవగిరిరాజులతోఁ గలిగిన ఘోరయుద్ధమున దివంగతుఁడయ్యె ననుట సత్యమునకు సమీపముగునని నే నెంచుచున్నాఁడను. దానినే హేమాద్రిపండితుఁడు జైత్రపాలుఁడు నరమేధయాగము చేసెనని యతిశయోక్తిగాఁ జెప్పికొనియుండును.

రుద్రదేవుఁ డోరుగంటికి రాజధానిని మార్చుట.

మఱొక ముఖ్యవిషయమేమనగా శ్రీ మన్మహామండలేశ్వరుఁడైన కాకతిరుద్రదేవమహారాజులు అనుమకొండవిడిచి యోరుగల్లురాజధానిగాఁ జేసికొనెనని కొలని గణపతిదేవుని శివయోగసారమను గ్రంథమునుండి శ్రీయుత చి. వీరభద్రరావుగారుద హరించిన యీ క్రిందిపద్యము గమనింపఁదగియున్నది.

* తరల. అనుమకొండపురంబుగాదని ♦ యాదివిభుండిల నోరుగ
ల్లనుపురంబుఘటించి యచ్చటి ♦ కచ్చుగా నరు దెంచియ
మ్మనుజనాథుఁడు నాయకత్వము ♦ మల్లమంత్రికిఁ బిన్నమ
ల్లనకు ధారుణి పెద్దసంప్రతి ♦ నాతతంబుగ నిచ్చినన్.

ఇది యిట్లుండఁగా, ఉప్పరపల్లిశాసనములో (క్రీ. శ. 1236) గణపతిదేవుఁడు అనుమకొండరాజ్యము చేయుచున్నట్లు తచ్ఛాసనపరిష్కర్తలగు డాక్టరు బార్నెట్ గారు వ్రాయుచున్నారు. (Vide Hyd. Arch. Series No. 3.) హైద్రాబాదు అర్ష విచారసంఘ ప్రచురణము నెం. 3) నెల్లూరిశాసనములను బట్టికూడ గణపతిదేవుఁడు అనుమకొండలో రాజ్యము చేయుచున్నట్లున్నదని శ్రీ రామారావుగారు తెలుపుచున్నారు. కాని తెలంగానా శాసనములలో నొకటియగు బెక్కల్లుశాసనము (క్రీ. శ. 1196) లో రుద్రదేవుఁ డోరుగంటినుండి రాజ్యము చేయుచున్నట్లు వ్రాయఁబడినది. (చూ. J. A. H. R. S. 7 సం. 2 సం. కాకతీయశాసనముల పట్టిక.)

---

* సుభాషి ౧ వ సం. ౧ సంచి. పుట. 24. ఈ సుభాషిపత్రిక ప్రతియొకటి నా కడుగగానే యిచ్చిన తత్పత్రికాధిపతులకు నా కృతజ్ఞతాభిము ( ). అ. శా.

పై విషయముల నన్నిటి సమన్వయించి చూచినయెడల రుద్రదేవుఁడు, గణపతిదేవుఁడు, అనుమకొండయందును, నోరుగంటియందును గూడ, నుండుచు వచ్చి, ఓరుగంటికోట బాగుగా బలపరచిన తరువాత గణపతిదేవుఁడు తన రాజధానినిఁ బూర్తిగా నోరుగంటికి మార్చియుండును. అట్లయినపిదప కూడ నోరుగంటి మట్టికోట * నిర్మాణము చూచినయెడల అనుమకొండ కోట యావరణములోనికి వచ్చునట్లుగా నేర్పాటుచేయఁబడినట్లు తెలిసికొనవచ్చును. పద్మాక్షి గుడిముందఱగల పెద్దగవని బ్రవేశించినచో సిద్ధేశ్వరునిగుడి వెనుక నొక పెద్దద్వారముగుండ నోరుగంటికి శత్రువుల కంటఁబడకుండఁగఁబోవు నేర్పాటు చేసికొని యున్నారు. ప్రస్తుతము దక్షిణవైపు అనుమకొండ మట్టికోటను భేదించి కొండపర్తికి బోవుదారి చేయఁబడినది ఇది పూర్వమునుండి యున్నది కాదు.

కాకతిరుద్రదేవునికిఁ బ్రతాపరుద్రుఁడన్న పేరు చరిత్రకారు లెట్లు ప్రయోగించుచు వచ్చిరో కాని యితని నా పేరుతో బిలుచు నొకశాసనమైనలేదు. వాఙ్మయమందును నెక్కడను గానము. లోకములో మిక్కిలి ప్రసిద్ధిగాంచి చెప్పఁకొనెడివాఁడు ముమ్మడంబా తనయుఁడైన వీరప్రతాపరుద్రదేవమహారాజే కావున రుద్రదేవుఁడనిన రెండవవాఁడే యని భ్రమ లోకులకుఁ గలుఁగవచ్చునను కారణమునఁ గాఁబోలు మొదటి ప్రతాపరుద్రుఁడని చరిత్రకారులు రుద్రదేవమహారాజును బిలుచుటకు గడంగిరని యూహింప దగియున్నది. కాని మన రుద్రదేవుని ప్రతాపరుద్రుఁడని ప్రయోగించినందులకు నొక చిన్నయాధారము అనదగినట్టియు శ్రీయుత మానవల్లి రామకృష్ణకవిగారు సంపాదించిన బద్దెనకవి నీతిశాస్త్ర ముక్తావళిలోనిదని యుదహరించినట్టియు నీ క్రింది పద్యమును నాంధ్రకవుల చరిత్రలనుండి యెత్తి వ్రాయుచున్నాను.

---

* ఎటుచూచినను నోరుగంటికి నాలుగుమైళ్లుండి సుమారు 3½ మైళ్లు చుట్టుకొలతగలది అనుమకొండతో కలిపి వేయఁబడినది.

* చ. పరువడి నాంధ్రభాషగల బద్దెననీతియు సంస్కృతంబులో
బరగఁబ్రతాపరుద్ర నరపాలునిచే రచియింపఁబడ్డయా
నరవరు నీతిసారము వినం జమువంగడు మంచిదంచు జె
చ్చరగవి నీతిపద్ధతులు చేసె వినోదము బాలబోధకున్.

నీతిశాస్త్రముక్తావళి ప్రత్యంతరము గానవచ్చినపుఁడు దీనియందలి యీ యపూర్వప్రయోగముయొక్క నిజము కొంత వెల్లడికావచ్చును.


కాకతీయ రుద్రదేవుని గురించి శ్రీయుతులు చిలుకూరి వీరభద్రరావు గారును, మారేమంచె రామారావుగారును నిదివరకే చాలవఱకు దెలిపియు న్నారు గావున నితనిగుఱించి యధికముగా దెలిసికొన గోరువారు, వారు వ్రాసిన గ్రంథభాగములను జూచుకొనెదరు గాత! వివాదగ్రస్తములును జర్చనీయాంశములును నని నాకుదోచిన సంగతులను స్థాలీపులాకన్యాయ మునఁ గొంత తెలిపితిని. ఇప్పటికీ విషయము నింతటితో ముగించుచున్నాను.

---

* ఆం. క. చ. మొ. భా. పునర్ముద్రితము. 242 పుట.

వే. గు. శా.

The entrance gate of Anumakonda Fort



అనుమకొండ కోట ప్రవేశద్వారము

చారిత్రస్థలములు

ఇంతవఱకు నీ శాసనమునఁ జెప్పఁబడిన చారిత్రపురుషుల పేర్లు, వారి వివరములను వ్రాసియుంటిని. ఇఁకఁ జారిత్రికప్రదేశములఁ గూర్చి కూడఁ గొంతఁ గొంత వివరింపయత్నించెదను.

కాకతీయరాజులకుఁ దొల్లిటి రాజధాని నగరమైన యనుమకొండ పట్టణమిప్పుడు హానుమకొండ యనబడుచున్నది. ఇది నిజాం రాష్ట్రాంధ్ర భూభాగమునఁ గల వరంగల్ (ఓరుగల్లు) స్టేషనుకు నాలుగుమైళ్లు పశ్చిమోత్తరముగాను, ఖాజీపేట స్టేషనునకు నైదుమైళ్లుతూర్పుగాను నున్నది.

అనుమకొండ

అనుమకొండయను పేరీపట్టణమున కెట్లు వచ్చెనో ప్రాచీనగాథల ననుసరించి యాంధ్రుల చరిత్రకారులు తమ యాంధ్రులచరిత్ర రెండవభాగములో వివరించియున్నారు. శాసనాధారములను బట్టి నిర్ణయించుట కెంతవఱకట్టి ప్రమాణమును జరిత్ర పరిశోధకులకు లభింపలేదు.

శాసనాధారములనుఁ బట్టియే యీ పేరీపట్టణమున కెన్ని నామాంతరములతోఁ నొప్పుచున్నదో యించుక తెలిపెదను. అనుమకొండ ప్రస్తావనముఁ దెచ్చిన మొదటిశాసనము ఖాజీపేట దర్గాలోనున్న శిలాశాసనము. దానిలో 'అన్మకొండ' యన్నరూపము కానవచ్చుచున్నది. * దానితరువాత పద్మాక్షి గుడిముందటి శాసనములో (క్రీ. శ. 1117) నీక్రిందిరూపము లున్నవి.

౧. అన్మకుండా (పురవరేశ్వరం) చూ. ప. ౧౭ తూ. పై.)

౨. అమ్మకుండె (యల) (చూ. పడ. 75 ప. పై.)

---

* చూ. J. A. H. R. S. P. 115 Vol VII-2 P ఆంధ్రేతిహాస సంఘపత్రిక 7 వ సం. 2 పుట. భా.

వెయ్యి స్తంభాలగుడిశాసనమున 'అన్మకుండా' యనియు (2వ పఙ్క్తి) అన్మకొండయనియు (5వ పఙ్క్తి) ప్రయోగింపఁబడినవి. రుద్రదేవుని ద్రాక్షారామశాసనమందు (క్రీ. శ. 1186) అను(ము)కొండ యని కలదు. బ్రాకెట్టులో వేయఁబడిన 'ము' అనునది 'మ' యనికూడ భావింపవచ్చును. దీనికే హానుమద్గిరి యనుపేరు వాఙ్మయమందుపయోగింపఁబడుటకు గారణము మృగ్యము. హనుమకొండయని సాపురజనులు వాడినదానినట్లు సంస్కృతీకరించి మన పండితులువాడి యుందురు. అనుమఁడు, కొండఁడు అను నిద్దఱుక సోదరులవలన నీ పేరు వచ్చినదని ప్రాచీనగాథలయందు గలదఁట.

అన్మకొండ 'విషయము' కాకతీయుల కెట్లులభించినదియు మన ఖాజీపేట దర్గాశాసనమున నుండుట యొక గొప్పవిషయము. * అందిట్లున్నది.


శ్లో. జిత్వాపాస్తర మన్వయాపృథువనా గొడ్వ ర్తిదుర్గాత్మజం
హాత్వాజౌగుణ సాగరస్యపురకూ దేశంచగొన్నాహ్వాయం
త త్తద్భూయుతమన్మకొండవిషయం త్రైలోక్యమల్లక్షమా
ధీశాచ్ఛాసన బద్ధముద్ధత జ యాసంలబ్ధవాన్ శాశ్వతః.

మొదటి ప్రోలరాజు యొక్క పరాక్రమముల వర్ణించుచుఁ బై సంగతి చెప్పబడినది. మొదటి ప్రోలరాజు కొంతమంది శత్రురాజులను జయించి ఆయారాజుల రాజ్యభాగములతోఁ గూడికొనిన యన్మకొండ దేశమును నప్పటి పశ్చిమచాళుక్య చక్రవర్తియైన మొదటి త్రైలోక్యమల్లుని యొద్దనుండి శాశ్వతముగాఁ బొందినవాఁడని పైశ్లోకమును బట్టి తెలిసికొనవలసియున్నది. అట్లనుమకొండ 'విషయము' దొరికనది యనగా ననుమకొండ యప్పటికే యొక ప్రదేశమునకు రాజధానిగా నున్నదనియు, మొదటి ప్రోలరాజుకూడ బశ్చిమచాళుక్యులకడ దండనాథుఁడుగా నుండియే వారిపక్షమునఁ దాను బొందిన జయములకుఁ బ్రతిఫలముగా నన్మకొండను సంపాదించినాఁడనియు, మనమెంచు కొనవలసియున్నది. పై నుదాహృతశాసన

* చూ. ఆంధ్రేతిహాస పరిశోధకసంఘ పత్రిక 7 సం. 2 భా. 115పుట.

వే. గు. శా.

Nandi (the Bull) in the centre of Thousand pillared Temple.



వెయ్యిస్తంభాలగుడిలో మధ్యనిలబెట్టఁ బడిన నంది

మును బట్టి శాసనపరిశోధన యెంత తీవ్రముగాఁ జేసిన నన్ని క్రొత్తవిషయములు బయటపడి కాకతీయుల చరిత్రలోఁ గల యపూర్వవిషయములు లోకమునకుఁ బరిచితములగు ననుట కెట్టి సందియ ముండదు.

ఇది యిట్లుండనిండు. అనుమకొండ కాకతీయరాజుల సుప్రసిద్ధ రాజధానీ నగరమై వెలసియున్నందున, నది యొక గొప్పపట్టణమై యపూర్వవైభవములతోఁ దులదూగుచుండెనని వేయి స్తంభాలగుడి శాసనమునుఁ బట్టి తెలియఁగలదు (శ్లో. 42-46) ఇది ప్రస్తుతము నొక సుబాకుఁ బ్రధాన నగరమై యుండుటయే కాక దీనియందుగల మిక్కిలి విఖ్యాతమగు సహస్రస్తంభ దేవాలయముయొక్క ప్రశస్తి దేశదేశాంతరములకు వెల్లడియై యున్నందున విదేశయాత్రికు లీయనుమకొండకు రాకుండ తమ దక్షిణ హిందూదేశయాత్ర ముగింపరు.

దీనికి వేయి స్తంభాలగుడి యన్న పేరెప్పటినుండి వాడుకలోనికి వచ్చినదో తెలియుటలేదు. ఇది శా. శ. ౧౦౮౪ చిత్రభాను సంవత్సర మాఘశుద్ధ త్రయోదశీ శనివారమునాఁడు ప్రతిష్ఠింపఁబడినదని యచ్చటి శాసనమువలనఁ దెలిసికొనఁ దగియున్నది. దీనికిఁ గల వేయి స్తంభాలగుడి యన్న పేరును బట్టి యచ్చట వేయి స్తంభములున్నవని యూహింపరాదు. అనేక స్తంభములని యర్థము గ్రహించుచో వేయి స్తంభాలను పేరు వాడుకలోనికిఁ వచ్చుట కిదియే కారణమని యెంచవచ్చును. ప్రస్తుతమున్న వేయి స్తంభాలగుడి యనుపేరున బఱఁగునంతటి ప్రదేశము రుద్రదేవుఁడు స్థాపించిననాఁడుండి యుండదు. అందులోని శిల్పి శిల్పచాతుర్యమునుఁ బట్టి మధ్యభాగమున గానవచ్చునెత్తైన నంది విగ్రహమున కెదుటి మంటపమే మొట్టమొదట నిర్మింపఁబడినదనియుఁ దానివెనుక భాగమునగల విడి విడి స్తంభాల కట్టడము మొదటిదాని ననుకరించి మఱొకప్పుడు నిర్మింపఁబడినదనియు మనము నమ్మవచ్చును.

వేయి స్తంభాలగుడి
క్రీ. శ. 1162-3

ఈ వేయి స్తంభాలగుడికిఁ దూర్పు ద్వారము సమీపమున రుద్రదేవుఁడు చెక్కించినదియు, నీ గ్రంథమున కాధారభూతము నయినదియు

నగు శిలాశాసనము కడుచక్కని యక్షరములతో నాల్గువైపులు వ్రాయఁబడి చూపరుల దృష్టి తనవంక కాకర్షించుకొనుచున్నది. దాని వివరములు పాఠకులిక ముందు గ్రహింపఁగలరు. దీని సమీపమున నొక గొప్ప దిగుఁడుబావి పెద్ద పెద్ద బండలతో సిమెంటు, సున్నము మొదలగు పరికరము లక్కరలేకయే కడురమ్యముగా నిర్మింపఁబడియుండి యెంతమంది యాత్రాపరులు వేంచేసినను, వారికి స్నానపానాదులకుఁ గావలసినను, రుద్రేశ్వరుని మహారుద్రాభిషేకము లెంతమంది భక్తులెన్ని సార్లాచరించినను 'గైకొనకుండుట మీ లోపమే కాని నా కొఱత యేమియు లేద'ని చెప్పగల జలసమృద్ధితో నా వాపీ ప్రదేశ మొప్పుచున్నది. అది యిప్పుడే యిట్లుండ పూర్వమెట్లుండెనో! ఈ దేవాలయము చిరకాలము నుండి పూజా పునస్కారములు లేక ప్రస్తుతము హైద్రాబాదు నార్ష విచారసంఘమువారి పరిశీలన క్రిందనుండి బాగుచేయబడి శిథిలము కాకుండ రక్షింపఁబడుచున్నయది. మహాఘనత వహించిన నిజాం ప్రభుత్వమువారు మిక్కిలి వ్యయప్రయాసములకోర్చి దానినట్లు సంరక్షించుచున్నందులకు ఆంధ్రులమైన మన మెంతయో కృతజ్ఞత జూపవలసియున్నది. దీని నిర్మాణమును గూర్చియు, శిల్పకళను గూర్చియు మౌల్వీ జి. యాజ్దానిసాహేబుగారు మిక్కిలి కొనియాడిరి.

అనుమకొండలోని యింకొక దర్శనీయమైన ప్రాచీనదేవాలయము పద్మాక్షిగుడి. ఈ దేవాలయము మిక్కిలి యెత్తైన కొండమీద గలదు. కొండను దొలిచి పైన నొక శిఖరము నిర్మింపబడి, లోపల దేవీప్రతిష్ఠాపనఁ జేయఁబడినది.

పద్మాక్షిగుడి

దీనిని క్రీ.శ. 1117 వ సంవత్సరమునఁ బ్రోలరాజు మంత్రియైన బేతన ప్రగ్గడభార్య మైలమ్మ 'కదలలాయ బసది,' యను పేరున నిర్మింపించెను. పద్మాక్షిగుడి మొదట జైనదేవాలయముగ నుండి తదనంతరము శైవులవశమై దుర్గాలయమై పద్మాక్షి పేరుతో నిప్పటికినిఁ బూజాపునస్కారములు గలిగి భక్తుల నాకర్షించుచునే యున్నది. ఈ గుడి ముందర తన్నిర్మాణమును దెలుపు శాసనము గల ఱాయి యిప్పటికిని నిలిచియున్నది. దానిపైఁ గల యక్షరములు వానజల్లులచేఁ గొట్టబడి క్రమ

వే. గు. శా.

The Temple of Padmakshi




Photo by C. Mouli.

పద్మాక్షి దేవాలయము

ముగా నరుగుచు వచ్చుటచే నంత స్పష్టముగాఁ గానవచ్చుటలేదు. ఈ శాసనము ప్రత్యేకముగాఁ జర్చింపఁదగినది. ఈ శాసనశిలకుఁ బూర్వదిశయందున్న కొండకు జైన దిగంబర విగ్రహములు చెక్కఁబడి యుండుట కానవగును.

ఈ గుడికిఁ గ్రిందిభాగమున నొక తటాకము కలదు. దానిని పద్మాక్షి గుండమని లోకులు వ్యవహరించుచున్నారు. ఆ గుండము నంటియున్న వరిపొలమునఁ గొన్ని శిథిలము లయి పడి యున్న విగ్రహములలో నొకదానినిఁ జూపి, పద్మాక్షి నిజమైన విగ్రహమదే యనియు, ఇప్పుడు పద్మాక్షిగుడిలో గలది జైన విగ్రహము గాదనియు, దానినిఁ దీసిగౌరీదేవి బొమ్మ నచ్చట యుంచి యుందురనియుఁ గ్రిందటి సంవత్సరము కాకతీయ వర్ధంతి జరిగిన సందర్భమున వచ్చి చూచిన శ్రీయుత చిలుకూరి నారాయణరావు గారు M. A. Ph. D. మొదలయిన వారభిప్రాయ పడినారు.

జైనవిగ్రహము లొక్క పద్మాక్షిగుడి యొద్దనే కాక యనుమకొండ దక్షిణదిశ నానుకొని యున్న పెద్ద కొండపైన దక్షిణమైపున మిక్కిలి రమ్యముగాఁ జెక్కఁబడి యున్నవి.

ఈ విగ్రహము లుండు చోటునకు నాగ్నేయమూలగా సిద్ధేశ్వరుని గుడికలదు. ఇది యతిపురాతన దేవాలయము. ఇప్పటికినిఁ బూజాదికము లచ్చట జరుగుచునే యున్నవి. దాని ముందర నొక గుండమున్నది. దానిని సిద్ధేశ్వరగుండ మందురు. ఆ సిద్ధేశ్వరుని గుడివెనుక నున్న గుట్టపైన నొక చిన్నమఠము శిథిలావస్థలో నున్నది. దాని కెదురుగా కొండప్రక్క భాగము నున్నగాఁ జేయఁబడి దానిపై సుమారు రెండుగజముల పొడుగు దూరము, రెండుగజముల నిలువుగాను నొకశాసనము నాంధ్రాక్షరములతో వ్రాయఁబడియున్నది. దానిని శ్రీయుత మానవల్లి రామకృష్ణ కవిగారు భారతి ఆ 1924 సంవత్సరము 9 సంచికలోఁ బ్రచురించినారు. ఆ శాసనము సుమారిరువదియారు పజ్క్తులు గలది యనియు, దానొక్క పదియారు పజ్క్తులు మాత్రమే వ్రాసికొంటి మనియు వారు దెలిపి దానిని మాత్రమే ప్రచు

రించినారు. గ్రంథ విస్తరభీతిచే ననుమకొండ విషయమింతటితో విరమించి తక్కిన చారిత్రక ప్రదేశములను గూర్చి వ్రాయుచున్నాను.

కుంతోరి దేశమెక్కడిదో తెలియవచ్చుట లేదు. దానితరువాతఁ జేర్కొనఁబడిన మంత్రకూట నగరమును గురించి యించుక ప్రస్తావించెదను. మంత్రకూట మను పేరు, నిజాంరాష్ట్రము నందుగల మంథెన, కాళేశ్వరవరము లను రెండు సుప్రసిద్ధ పవిత్రస్థలములలో మొదటిదానికి వర్తించును. ఈ శాసనమునఁ జేర్కొనఁబడిన (మంథెన) మంత్రకూటము నూజవీడు తాలూకాలో జేరిన మంతెన యని కొందఱభిప్రాయపడిరి.* కాని యది పొరపాటని యిటీవలవారు గ్రహించిరి.

మంత్రకూటము (మంథెన)

మంథెన నిజాం రాష్ట్రము నందలి కరీంనగర మండలములోఁ జేరిన యొక గ్రామము. గోదావరితీరమునఁ గలదు. ఖాజీపేటనుండి బలార్షా బోవు నయోమార్గమధ్యమునఁ గల పెద్దపల్లి స్టేషనునందు దిగి మోటరు కారులో మంథెనకుఁ జేరవచ్చును. ఇది పూర్వమొక గొప్ప పట్టణమైనట్లును, దీనిని గుండరాజు పాలించినట్లును రుద్రదేవుని యనుమకొండ శాసనమునుఁ బట్టి తెలియవచ్చుచున్నది కదా. ఇది యిప్పుడొక బ్రాహ్మణాగ్రహారము వలెఁ గానవచ్చును. ఇచ్చట వెయ్యిమంది బ్రాహ్మణులుండెడివారని చెప్పుకొనెదరు. ఇచ్చట నుండు బ్రాహ్మణులు వేదాధ్యయనపరులును, సమస్తశాస్త్ర పారంగతులునై యుండిరి. ఇచ్చటి బ్రాహ్మణోత్తములు వేదాభ్యాసము నందు గొప్పకీర్తి సంపాదించి మంథెన్న 'ఘనాపాఠీ'లని తెలుగుదేశమున మిక్కిలి పేరు గాంచిరి. ప్రస్తుతమీ బ్రాహ్మణుల స్థితి యన్ని విధముల తీసికట్టుగా నయిపోయినది. ఇది యొక తాలూకా గ్రామమయి యున్నది. దీనితోఁ గలిపి చెప్పునది ధర్మపురి పేరు. మంథెనలోని బ్రాహ్మణులు బయట నుండు వారితో సంబంధములు చేయరు. అనగా తమ యాడు పిల్లలను బయట నీయరు. బయటనుండి

* ఆం. చ. 2 భాగము పుట.

బ్రాహ్మణకన్యలను వెచ్చుకొని యిప్పుడిప్పుడు వివాహము చేసికొను చున్నారు. ఎట్లయినను వారితరులతోఁ గలియక పోవుటచే నొకవిధమైన యాస వారి భాషయందు గానవచ్చును. వారి కట్టు, జుట్టు, బొట్టుమున్నగు వేషములను బట్టి వారు మంథెనవారని తెలిసికొను స్థితిలో నున్నారు. ఇప్పు డిప్పుడు, ఉర్దు, ఇంగ్లీషు భాషల నభ్యసించువారి వేషములందు, అభ్యాసములందుఁ జాల మార్పులు గలుగుచున్నను వారంద ఱొక ప్రత్యేకకుటుంబమునకుఁ జెందిన బ్రాహ్మణులుగా నుండు టొకవింత విషయము. అగ్రామమున నిప్పుడు కూడ కొన్ని శాసనము లున్నవి. వానిలో మంథెన్నతమ్మి చెఱువుకట్టశాసనము మిక్కిలి ప్రధాన మయినది. ఆ శాసనమును సంతరించి శ్రీయుత తిరుమలరంగం సాపయ్యశాస్త్రిగా రొకప్పుడు గోలకొండ పత్రికకు వ్రాసి పంపిరి. దాని సారాంశము నే క్రింద నిచ్చుచున్నాను. *

"ఈ శాసనము నాలుగడుగుల పొడవును, ఒక యడుగు వెడల్పును గలది. శిరోభాగముల యందు మొదట గణపతియు, రెండవ దిశకు సూర్యచంద్రులును, మూడవదిశకు గోవును, నాల్గవ దిశకు (నేమికలదో) సరిగా దెలియవచ్చుటలేదు...శాసనలిపి నాగరిభాష సంస్కృతము. క్లిష్టపద ప్రయోగములును, హ్రస్వదోషములును, బెక్కులుగలవు. గండివేగిలి, పల్లె, కొలువ, కుంట, ఇత్యాది తెనుఁగుపదములను ప్రాతిపదికములుగా వాడఁబడియున్నవి. శైలిప్రౌఢముగా గానరాదు. ప్రథమ, ద్వితీయభాగములు శ్లోకరచనతోడను. తృతీయచతుర్థభాగములు వచనరచనతోడను నున్నవి. * * * అల్లుం ప్రోలరాజుయొక్కయు, మల్లికార్జున సూరియొక్కయు, కేశవసూరియొక్కయు, కాకతీయ రుద్రదేవరాజు యొక్కయు, దానములు మాత్రమే చెప్పబడినవి. * * * మల్లికార్జున సూరిచే గణపతి దేవమహారాజ నామాంకితముగా స్థాపించిన యీ శాసనకాలము శా. శ. ౧౧౨౧ (క్రీ. శ. 1199-1200). గణపతిదేవ మహారాజు సింహాసనమునకు వచ్చిన సంవత్సరము గూడ పై (౧౧౨౧ శ.) సంవత్సరము గూడ సరిపోవుచున్నది. 'శ్రీ మంత్రకూట గోపీజనవల్లభాయనమః' అని శాసనము ప్రారంభించుటచేతను

* గోలకొండ పత్రిక 7 సం. 67 సంచిక. మొదటిపుట.

గోపీజనవల్లభదేవప్రశంస మనేకసారు లిందు పేర్కొనుటచేతను ఈ శాసనము గోపీజనవల్లభ దేవాలయము నొద్ద నుండఁదగినదని స్పష్టమగుచున్నది. * * *

ప్రథమశ్లోకమునందు సన్న్యస్తానము చేయుచున్న గజముఖుని వర్ణనమును, రెండవశ్లోకమునందు కాకతీయ వంశక్రమాగతముగా వచ్చుచున్న వరాహలాంఛన వర్ణనమును, మూడవశ్లోకమునందు అఖిలరత్నములకు నలకానుకారియైన ఆంధ్రనగరమగు ఓరుగల్లు వర్ణనము నాలవశ్లోకము నుండి ప్రథమభాగము కడవఱకు అఖిలనృపమౌళి వలయమణి కిరణతరంగతరంగిత పదాబ్జుండును, పయోధివేలారశనాభూమీశుఁడును నగు గణపతి నృపతి వర్ణింపఁబడినాఁడు. రెండవ భాగమగు దక్షిణమునందు నిగమాంతవాచా ప్రవీణులగు మనీషులతోడను, ప్రాసాదాగ్రములఁ గల్పించిన కనక కలశకాంతులతో రాత్రులంతయు సంధ్యారుణ ప్రభలతో నొప్పునదియు, సూరిగణములతో, మణిగణములతో, నవమౌక్తికస్రజములతో నొప్పు మంత్రకూటము కృష్ణనాయక సనాథయై మిగుల భూషింపఁబడినట్లు మంథెన వర్ణింపఁబడినది.

ఈ కృష్ణనాయకునకు జక్కమాంబ యందు మల్లికార్జునుఁడు జనితుఁడై తేజస్సుల కాకరమయిన రవివలె ప్రకాశించెను. ఈ మల్లికార్జునుఁడే మనశాసన కథాంశమునకు ప్రధానపాత్ర మనవచ్చును. ఇతఁడు కాకతీయ గణపతిదేవ మహారాజునకు మంత్రియో, ప్రధానియో, మండలేశ్వరుఁడో కావచ్చును. * * * శాసనకవి రఘుపతి యనుజన్ముఁడు గోపాలకవి. ఇంతటితో శ్లోకరచనా భాగము మూడవదిశ ప్రారంభముతో సమాప్తము. సకలదేశాచార్య కాకతీయ గణపతిదేవ మహారాజానుమతితో చెన్నూరు దేశపాలకుఁడును, ధర్మమూర్తియు నగు అల్లం ప్రోలరాజు చే గణపతిదేవ మహారాజ పురోహితుఁడగు త్రి...తమ విద్యావివేక మల్లభట్టోపాధ్యాయుని కొఱకు గ్రామతటాక నిర్మాణార్థము ధారాపూర్వకముగా నైకవింశతి శతోత్తరసహస్ర (౧౧౨౧) శకవర్షమగు సిద్ధార్థి సంవత్సర మకరసంక్రాంతి కాలమందు గోదావరీ ప్రణీతాసంగమమున నీ క్రింద

వ్రాయు చతుస్సీమల మధ్యగల ప్రదేశము దత్తము చేయఁబడినది, పూర్వమున వినాయక కుండి, దక్షిణమున గోదావరి, పశ్చిమమున అయ్యన ప్రోలి తటాకము, ఉత్తరమున పుచ్చకాయల వేగిలి. ఈ ప్రదేశము నొద్దనే మంచనార్యునిచే తటాకగ్రామముల రచియింపఁజేసి మంత్రకూటవాటికా వాసుఁడగు బ్రాహ్మణుని స్వకుటుంబము కొఱకు దత్తమీయఁబడినది. అచ్చట మహాదేవకేశవ ప్రతిష్ఠలు చేయఁబడినవి. శ్రీ మంత్రకూట గోపీజన వల్లభస్వామి కొఱకు ఆరామము దత్తము చేయఁబడినది.

నాకవలి మల్లికార్జున సూరి ధర్మము. మంత్రకూటము నందు గోపీనాథుని కొఱకు నాగవరమునం దేకమును, అంగలూరి యందు ఏకనివర్తనమును పడి, తటాకము పరిసరమునందు యావనాలక్షేత్రము సహదత్తము చేయఁబడినది. కాకతీయ గణపతిదేవమహారాజానుమత్యా అని అల్లుం ప్రోలరాజు యొక్కయు, మల్లికార్జున సూరి యొక్కయు నామములు పేర్కొనఁబడిన మూఁడవభాగము సమాప్తమైనది, * * * * * మల్లికార్జున సూరి మఱికొన్ని దానములు నాల్గవభాగము ఉత్తరతః గుండివాగుః అని ప్రారంభించుటచే పూర్వదక్షిణ పశ్చిమసీమలును, తత్సీమాంతర్గత దాన గ్రామమును, అయదృశ్యశిలా భాగమునందే కలవు. ఆ సమయమందే శివలింగప్రతిష్ఠ చేయఁబడెను. ఒక బ్రాహ్మణునివలన కొటపల్లిగ్రామ మానుకొని దానికి మల్లికార్జునపుర మని నామముంచి తటాకము నిర్మించి ఆ పుర తటాకములను బ్రాహ్మణ స్వకుటుంబముల కొఱకు దానమీయవలెను. మల్లికార్జున పురస్సీమములు పూర్వమున పోతుగలు, దక్షిణమున 'కట్టు నల పశ్చిమమున మద్దికుంటవాంగు ఉత్తరమున ప్రెగడపల్లివాగు. అచ్చటఁ దద ప్రభు నామాంకితముగా గణపతీశ్వర ప్రతిష్ఠయుఁ జేయఁబడినది. తదనుజుఁడైన కేశవసూరిచే అంబా నారాయణప్రతిష్ఠ చేయఁబడినది.

'మల్లికార్జున ఉపశ్రుత్యా' (ప్రోత్సాహముచే) కాకతీయ రుద్రదేవ మహారాజు వలన గోపాలసూరిచే మంత్రకూటదత్తము పరిగ్రహింపఁబడెను. మఱియు గిరిపురతటాకములు నిర్మించి (ఇచ్చట గిరిశబ్దము రూఢి వాచకము అని గ్రహించవలయును) శ్రీ నృసింహస్వామిని ప్రతిష్ఠించి వింశతిగృహ

ములను నిర్మించి (వింశతిగోత్రముల వారు కౌలోలు) ఆ గృహావాసులగు బ్రాహ్మణుని కొఱకు మంథెన్న వాలువ (కాలువ), ఎడ్లపల్లి, విలాసపురం, వీరపట్ల, నల్లబల్లి, కామిశెట్టి పల్లి, జంగవీడు, గుంజవడిగ, నాగవరం, ఉప్పట్ల, వడకుడులయందు మిజికొన్ని గ్రామములయందు యావనాలమాలి కల శింశి త్తని? ద త్తముచేయఁ బడినది. శ్రీ నృసింహస్వామి కొఱకు ప్రోలె డిపల్లె కుంద్నవరము లందు రెండువృత్తములును లింగాల గ్రామమందు ఏకనివర్తనమును, గుంబుబడిగ, కేసనపల్లె, అసాఢ ఉమామ, అని కొన్ని సంధిగ్ధాక్షరములతో నాల్గవభాగము సమాప్తమయినది. * * * ఈ శాసనము నె త్తి వ్రాయుటకు బ్రహ్మశ్రీ రాజవరంశేనం శాస్త్రిలవారును, శ్రీ శ్రీ శ్రీ నివాసరావు మున్సిఫ్ బి.యె. యల్. యల్. బి. (మంథెన)గారు ప్రోత్సాహకులై యున్నారు.''

మంథెన సంగతి యింతటితో విరమించి, వర్ధమాన నగరమును గూర్చి ముచ్చటించెదను. ఈ పట్టణమును గురించి శ్రీయుత చి॥ వీరభద్ర రావుగారు తమయాంధ్రుల చరిత్ర రెండవ భాగములో నిట్లు వ్రాసినారు 8 వ శతాబ్దములో రేనాటిని బరిపాలించిన ప్రాచీనాంధ్ర చోళులలో నొక శాఖవారు వర్ధమానపురము నుండి ప్రజాపరిపాలనము సేయుచుండిరి. * వర్ధమానపురము నైజాము రాష్ట్రములోని వనపర్తిసంస్థానమునకు సమీపమున శిథిలమై యున్న వడ్డమాని యను గ్రామము. ఇయ్యది పూర్వము మహాపట్టణమై యుండి యనేక దేవాలయములతో నొప్పుచుండెను. దీనిని 11 వ శతాబ్దాంతము నందుఁ గరికాలచోడాన్వయుఁడును, కాశ్యపగోత్రుఁడును నైన భీమచోడ నృపాలుఁడు పశ్చిమచాళుక్య చక్రవర్తులకు సామాంతమాం డలికుఁడై పరిపాలనము సేయుచుండెను.'' ఈ పట్టణమునకు వర్ధమానను నామాంతరము కలదు. ఇచ్చట మూడుశాసనములు గలవు. ఇప్పటి రాజకీయ విభాగమును బట్టి యీ గ్రామము మహబూబునగర మండలమున నాగర్కర్నూలు తాలూకాకుఁ జేరి యున్నది. పై చేర్కొనఁబడిన శాసనములలో మల్యాలగుండయదండనాథుని శాస

వర్ధమాన నగరము

నము ప్రతి హైద్రాబాదు ఆంధ్రపరిశోధక సంఘమువారికి లభించినట్లు తెలియుచున్నది. * శాసనకాలము శా. శ. ౧౧౬౭. అందులో కాక తీయ గణపతిదేవ రాజునకు గల సమస్తబిరుదములను దెలుపుటయే కాక యతఁ డోరుగంటి నేలుచున్నను ననుమకొండ పురవరాధీశ్వర యని చేర్కొనఁ బడినాడు. మల్యాలగుండయ యొక సామంతరాజునలె వర్ణింపఁ బడినాఁడు. గుండయకుఁ గల బిరుదములలోఁ గుప్పాంబామానస సరోవర విహారమాణ రాజహంసుఁ డని కూడఁ జేర్పఁబడినది. ఈ శాసన మనేక విధముల మిక్కిలి ప్రధానమైనదిగా భావింపవలసి యుండును. కాక తీయులు శూద్రులని చెప్పుటచే దీని ప్రాముఖ్యత యెట్టిదో పాఠకులకుఁ దెలియఁగలదు. కాకతీయులు చతుర్థకులజులని తెలుపు శాసనభాగము సుజాతపత్రిక నుండి యెత్తి యీక్రింద నిచ్చుచున్నాను.

"అస్సృజచ్చతురో వర్ణాన్ముఖ బాహూరుపాదతః
అన్యోన్యచ్చావ చాదీని భూతానిస్థావరాణిచ॥ ౪॥
అథస్వీకృత వర్ణోక్త ధర్మనిర్మలచేతసః
జాతాద్విజాతయః పశ్చాచ్చతుర్థ కులముజ్వలం॥ ౫॥
తత్రానేక నృపాలబాలలిఖితాం వీరాంకవర్ణోదధిం
దర్భందర్భమన గ్రథం సుచర త్రీప్రవః ప్రతాపానలః।
యస్యోదంచిత కాకతీశ్వరకులక్ష్మీరాబి సంవర్ధన
ప్రౌఢాహంకృతిచంద్రమా సమభవత్రోప్పిలాభిధానోనృపః॥౬॥"

వర్ధమానపురమును గూర్చిన వివరములింకను నెన్నియో తెలిసికొనఁ వగినవి కలవు. ప్రస్తుత మీవిషయ మింతటితోఁ జాలించి తక్కిన స్థల ములలో నంతగా దెలియని కందూరు పట్టణమునుగూర్చి యొకటిరెండు వాక్యములు దెలుపవలసి యున్నది. కందూరు

కందూరు.

పట్టణమును బాలించిన చోడరాజులకును వర్ధ మానపుర చోడులకును సన్నిహిత సంబంధ మున్నట్లు గానవచ్చుచున్నది. కందూరునేలెడి ఉదయనచోడమహారాజును

---

* సుజాత. ౧ సం. ౧ సంచి. పుట. 36-37.

బేర్కొనిన శాసనములో నొకటి కొండపల్లిలోను మఱొకటి జట్ప్రోల్లలోను గాన వచ్చుచున్నవి. ఈ రెండు శాసనములలోఁ బ్రశంసింపఁబడిన ఉదయనచోడుఁడు, కందూరి ఉదయనచోడుఁ డనఁబడినాఁడు. మామిళ్లపల్లి శాసనములలో నొకదానియందు కంధూరి గోకర్ణదేవచోడమహారాజుల్ల పేరెత్తఁబడినది. వర్ధమానపురము నేలుచున్న భీమరాజునకు గోకర్ణునకుఁ గల సంబంధ మిదివఱకే చర్చించియుంటిని. కాఁబట్టి యీ రెంటికిని సన్నిహితసంబంధ మున్నదని వ్రాసితిని. కందూరు వర్ధమానపురమునకు ౨౦ మైళ్లని యొకరు తెలుపుచున్నారు. కాని యీ పట్టణ మెక్కడ నున్నదో నే నింకను గనుఁగొనఁజాలక పోతిని. బళ్లారిమండలములో నున్నదని యొకరు వ్రాయుచున్నారు.

ఇఁక రుద్రదేవమహారాజు రాజ్యముయొక్క ఉత్తరపు సరిహద్దుగాఁ జెప్పఁబడిన మాల్యవంత మెక్కడ నున్నదియుఁ గనుఁగొనవలసి యున్నది.

మాల్యవంతము.

పూర్వ మీ పర్వతము సప్తకులాచలములలో నొకటిగాఁ జెప్పఁబడినది. ఇప్పటి భూగోళపటములలో నిది గాన వచ్చుట లేమిచే నంతగా గొప్ప పర్వతము కాదని తోఁచెడిని. ఇది ప్లీని తలంచిన మలియసు Maleus లేక మాల్యవాను పర్వతము కావచ్చునేమో? ఇది కళింగ సరిహద్దున నున్న వింధ్యపర్వతముయొక్క తూర్పు శిఖరములలో నొకటి. (చూ. కళింగ పంచిక 253 పుట. 2 వ కలము).

కటకము. (కల్యాణము).

కళ్యాణకటకము రుద్రదేవుని శాసనములో కటకమనియే వ్యవహరింపఁబడినది. ఇట్లే ప్రతాపరుద్రచరిత్ర మొదలగు గ్రంథములందుఁ గానవగును. పశ్చిమచాళుక్యచక్రవర్తుల ప్రప్రథమమున నేడవశతాబ్దమునుండి వాతాపి(బాదామి) పట్టణము రాజధానిగా సుమారు రెండువందల సంవత్సరములు రాజ్యము చెసినపిమ్మట, రాష్ట్రకూట రాజులు ప్రబలులై వారిలో నొకఁడు చాళుక్యుల నోడించి 'మాల్యఖేతము' (మల్ఖేడ్, నైజాం) ప్రధాన నగరముగా చాళుక్యరాజ్యము నంతటిని లోబఱచుకొని

రాజ్యము చేయుచుండెను. క్రీ. శ. 973 వ సంవత్సరమునఁ బశ్చిమచాళుక్యవంశమునకుఁ జెందిన తైలపుఁడను నొకరాజు (రెండవ తైలపదేవుఁడు) రాష్ట్రకూటులఁ బారఁదోలి తమరాజ్యమునకు గుల్బర్గా మండలములోని కల్యాణపట్టణమును ముఖ్యపట్టణముగాఁ జేసికొని తమ పూర్వులు పోగొట్టుకొనిన రాజ్యమును మఱల సంపాదించెను.

౧౧ వ శతాబ్దారంభమున రాజరాజచోడుఁ డీపట్టణమును గొల్లఁగొనెను. క్రీ. శ. 1052–53లో మొదటి సోమేశ్వరుఁడను పశ్చిమచాళుక్యచక్రవర్తి రాజాధిరాజను చోళరాజును కృష్ణానదియొడ్డున కొప్పులగ్రామమున యుద్ధములోఁ జంపివేసెను.* కాకతి ప్రోలరాజుచే (రెండవ ప్రోలరాజు) బట్టుకొనఁబడి, విడిచిపుచ్చఁబడిన తైలపదేవుఁడు(మూఁడవ)ను పశ్చిమచాళుక్యరాజు కల్యాణపట్టణము నేలుచుండగా గాలచురి వంశస్థుఁడైనట్టియు తైలపదేవునికి యుద్ధాంగమంత్రి యైనట్టియు బిజ్జను(లు) డనువాఁడు క్రీ.శ. 1157 సంవత్సరములో నితనిని రాజ్యభ్రష్టునిఁజేసి తానాపట్టణము నాక్రమించుకొని క్రీ. శ. 1162 నుండి రాజచిహ్నములు ధరించుచు భూమి నేలెను. బిజ్జలరాజ్యము చేయుచుండగా నతని మంత్రియైన బసవేశ్వరుని వీరశైవమత మాపట్టణమందు విరివిగా వ్యాపింప నారంభించుచుండగా జైనమత మావఱకే కల్యాణమున మిక్కిలి వ్యాప్తి యున్నందునను, బిజ్జన జైనమతాభిమాని కావునను, బసవేశ్వరునికిని రాజునకును సంఘర్షణ జరిగి తుదకు రాజు చంపఁబడెను. రాజధాని నగరమైన కల్యాణకటకమందు గొప్ప మతవిప్లవము జరిగెను. అప్పటికిని నిప్పటికిని నాపట్టణము మఱల దొల్లిటివైభవము నెప్పు డనుభవించియుండలేదు.

కల్యాణకటకము గొప్ప సామ్రాజ్య చక్రవర్తులకు రాజధానినగరమైనప్పు డాపట్టణ మెట్టియైశ్వర్యసంపన్నమై శోభిల్లెనో జైనగ్రంథములందును, వీరశైవ వాఙ్మయమందును గల యపూర్వ వర్ణనలను బట్టి తెలిసికొనఁదగియున్నది. ప్రస్తుత మది శిథిలావస్థలోనుండి యూరు, పేరు లేక నిలిచియున్నది. అచ్చట శిథిలములైన శైవమందిరములు, జైన దేవాలయ

* Vin. Smith's Oxford History of India p. (201–202).

చిహ్నము లధికముగాఁ గలవు. వింధ్యకు దక్షిణమున నంతటియైశ్వర్య మనుభవించిన పట్టణము మఱొకటి గానరాదని చెప్పిన నతిశయోక్తి కాఁ జాలదు. ఆంధ్రచారిత్ర పరిశోధకమండలి (ఓరుగల్లు) పక్షమున మేము సంపాదించిన యముద్రిత తాళపత్రగ్రంథములలో నొకటియగు ద్విపద గౌడపురాణములో కల్యాణకటకమును గురించిన వర్ణనము కలదు. దాని నిచ్చట నుదాహరించుచున్నాను.

"గౌడదేశమువారు గౌడభూసురులు
గౌడగృహస్థులు, గౌడసెట్లన్న
తడయక బసవన్న దర్శింపఁగోరి,
కడు భక్తియుక్తులై, కల్యాణమునకు
జనవర్గకుటుంబ సహితంబుగాను
జనుదెంచి పెక్కుయోజనములు గడచి
బోరునఁ గల్యాణపురి సమీపమున
జేరి తత్పురము వీక్షించి రచ్చెరువున,
గడునొప్పుచున్న శృంగారంబు దాని
తనరారు నందికేతనముల దాని
వర్ణన దివ్యసౌధంబుల దాని
శృంగారములచేత శోభిల్లు దాని
శైవవిద్వజ్జన సంఘంబు దాని
మహనీయమగుచున్న మఠముల దాని
విహితంబులగు హేమవీధుల దాని
వారణహయ భటవ్రాతంబు దాని
చారుకాహళశంఖ వాటంబు దాని
పటుతరచతురంగ బలముల దాని
సద్భక్తి విహితుల సంఘంబు దాని
నిశ్చలశివభక్తి నిశ్రేణిదాని

కనుగొనియాశ్చర్య కలితాత్ములగుచు
వినుతించి పురము ప్రవేశించిరంత॥
(మల్లికార్జున సిద్ధయోగివిరచిత ద్విపద గౌడపురాణము. ప్రథమాశ్వాసము.)

'శ్రీశైలము ద్వాదశ శివలింగక్షేత్రములలో సుప్రసిద్ధమైనది. ఇది ధాన్యకటకము (ధరణికోటకు) నకు ౧౦౨ మైళ్లు దూరమునను W.S.W. కందనోలునకు (Karnool) ౮౨ మైళ్లు దూరమునను (E. N. E.) నున్నది. ఇచ్చటగల శివునకు మల్లికార్జునస్వామియని పేరుగలదు. ఇది పూర్వము బౌద్ధపండితులకు నివాసస్థానముగా నున్నట్లు చరిత్రవలనఁ దెలియుచున్నది. ఇది యిప్పటికిని దక్షిణహిందూదేశమందలి మిక్కిలి గొప్ప శైవక్షేత్రమయి లక్షలకొలది తీర్థయాత్రాపరులను శివరాత్రికిఁ దనవంకకు నాకర్షించుకొనుచున్నది. దీనిని గుఱించిన యీ క్రింది సంగతులను బాఠకుల సౌకర్యార్థము ఆంధ్రపత్రికా ముద్రణాలయమున ముద్రింపఁబడిన శ్రీశైలక్షేత్రము' అను గ్రంథము నుండి యిచ్చుచున్నాను. *

శ్రీశైలము మహాభారతము నందు, రామాయణము నందును బేర్కొనఁబడినది. గోకర్ణస్వామి నవనాథసిద్ధుఁడు దీనియందు నివసించి యుండినట్లు గాథలున్నవి. శాలివాహన శకారంభమునకుఁ బూర్వము నాగార్జునుఁడు శ్రీశైలమున నివసించినట్లు బౌద్ధగ్రంథములు తెలుపుచున్నవి. ఆపర్వత శ్రేష్ఠమున నొక భాగము నాగార్జున కొండయను పేరుతో నొప్పుచున్నది. నాగార్జునుఁ డాంధ్రదేశస్థుఁడని చరిత్రకారు లభిప్రాయపడుచున్నారు. శ్రీశైలము బౌద్ధారామముగా నుండెను. ఆంధ్రరాజుల వినాశము, బౌద్ధమత సంక్షయము, శ్రీశైలక్షేత్రము క్షీణించుట, వరుసగా జరిగెనని చెప్పవచ్చును. 2 వ శతాబ్దమున చీనా యాత్రికుఁడు హ్యూయన్సాంగ్ శ్రీశైలబౌద్ధారామమును వర్ణించెను. శ్రీమచ్ఛంకరాచార్యుల వారు ద్వాదశ లింగస్తోత్రమునందు దీనిని స్మరించెను. 7 వ లేక 8 వ శతాబ్దమున ·మనిన అప్పర్ సుందరర్, సమ్మందర్, అను తమిళభక్తులు శ్రీశైలభ్రమరాంబికా

---

* దీని వెల ౧-౦-౦. దొరకుచోటు :—
పాణ్యం రామయ్యగారు, కోవెలకుంట్ల, కర్నూలుజిల్లా

మల్లికార్జునులను తేవారవృత్తములతోఁ గీర్తించిరి. 9 వ శతాబ్దమున కదంబరాజు యూరవర్మ శ్రీశైలప్రాంతమును స్వాధీనము చేసికొని యేలెను. తేవారమను ద్రవిడకావ్యము నందు శ్రీశైలమాహాత్మ్యము వర్ణింపఁబడినది. ౧౨ వ శతాబ్దమునందు అచ్చటి హొయసలరాజులు అచ్చటి పాతాళగంగనుండి లింగశిలను తెప్పించినట్లు శాసనములు కలవు. కాకతీయప్రతాపరుద్రునకు సంబంధించిన శాసనములు శ్రీశైలమునఁ గలవు. ప్రతాపరుద్రుఁడు దేవాలయము క్షేత్రపాలనమున వినియోగించెను. 14 వ శతాబ్దారంభమున నేమారెడ్డి పాతాళగంగకు సోపానములు గట్టించెను. హరిహర (ii) వీరప్రతాప ప్రౌఢదేవరాయలు, సాళువరాజులు మల్లికార్జునలింగమును బూజించి నూతులు, కోనేళ్లు మొదలయిన వానిని గట్టించిరి. కృష్ణదేవరాయలు శ్రీశైల మల్లికార్జునుని దర్శించి ఆ దేవునికి నగ్రహారము లిచ్చెను. ఇట్టి రీతిగా విజయనగర సామ్రాజ్యపతనము వఱకు నక్షేత్రము మహోన్నతదశయం దుండి ఆయా రాజులచేతను భక్తులచేతను దర్శింపఁబడుచుండెను. అచ్చటి బంగారపు నగలు మొదలగునవి చెంచు రాజులకాలమున దొంగిలింపఁబడి అమ్ముకొనఁబడియు నాక్షేత్రము మఱల క్షీణింపగా దానిని బునరుద్ధరింపఁ బ్రయత్నము లిప్పుడు తీవ్రముగా జరుగుచుండుట సంతోషావహమైన సంగతి.

ఇక ముఖ్యమైన 'మద్ది చెఱువుల' గ్రామమును గూర్చి కొంత వివరించెదను. రుద్రదేవుడు స్థాపించిన రుద్రేశ్వరుడు మొదలగు దేవతల పూజాదికము లవిచ్ఛిన్నముగాఁ జరుపుటకు నీగ్రామ మీనాముగా నియఁబడినది. (చూ. శ్లో. 48). ఈగ్రామమును డాక్టరు ఫ్లీటు మద్దిచెఱువుల గ్రామము, మట్టిచెఱ్వులయని చదివినాడు. ప్రస్తుతము వరంగల్ తాలూకాలో నిట్టిపేరుతో నేగ్రామమునున్నట్లు కనుపించుట లేదు. మొగిలిచెర్లగ్రామ మొకటి వరంగలునకు సమీపమున నున్నదికాని యిది యది యనిచెప్ప సందేహించుటతోఁ డాక్టరు ఫ్లీటు దానిని ప్రస్తావించి విడిచినాఁడు. ఈగ్రామ మెప్పుడో నశించి యుండును. ప్రస్తుత మిదమిత్థమని దీని గురించి యేమియుఁ జెప్పవీలులేదు.

మన నిజాంరాష్ట్రీయు లీరీతిగాఁ జరిత్రాంశములను బూర్వోత్తర సందర్భములతోఁ దెలిసికొనఁ బ్రయత్నింపవలెనని సూచించుచున్నాను.

The Goddess of Padmakshi inside the Temple worshipped at present.



ప్రస్తుతము పూజాదికములు జరుపఁబడుచున్న పద్మాక్షీ దేవి విగ్రహము.

వే. గు. రా.

The picture of Another Goddess inside the Padmakshi Temple.



పద్మాక్షి గుడిలోని మఱియొక స్త్రీ విగ్రహము.

వేయిస్తంభాలగుడిశాసనము

[మూలము; అనువాదము]

వేయి స్తంభాల గుడి శాసనము

ప డ మ టి వై పు

1. ఓం స్వస్తి శ్రీర్వ్వి (ర్వి) జయశ్చాభ్యుదయ శ్చ భవతు॥ సమధిగత పంచమ
2. హాశబ్ద మహామండలె (లే) శ్వర అన్మకుండా పురవరె (రే) శ్వర పరమ మాహె (హే) శ్వర
3. పతిహిత చరిత వినయ విభూషణం శ్రీమన్మహామండ లె (లే) శ్వర కాకతి (తీ)
4. య రుద్రదె (దే) వరాజుల విజయ రాజ్యముత్తరో (రో) త్తరాభి వృద్ధి ప్రవర్ద్ధః(ర్ధ) మా
5. నమాచంద్రార్క్క (ర్క) తారము [గా] అన్మకొండపట్టనమునందు సుఖసం
6. కథా వినోదంబున రాజ్యంబుసె (సే) యుచునుండ శకవర్షములు ౧౦౮౪ వునెం (నేఁ) టిచిత్ర
7. భాను సంవత్సర మాఘ శు ౧౩ వడ్డవారమునాం (నాఁ) డు తనపె (పే) ర రుద్రె (ద్రే)
8. శ్వరమును శ్రి (శ్రీ) వాసుదె (దే) వర శ్రి (శ్రీ) సూర్య్య (ర్య) దె (దే) వరా * ను ప్రతిష్ఠసె (సే) యించె.
9. [శార్దూ యస్యోత్తుంగ తరంగతాడిత (వి) యత్స్త్రార్ణ్ణ (ర్ణ) వి (వీ) యంజలం పాదాంగు
10. ష్ఠనఖాగ్రదఘ్న మభవ ద్బ్రహ్మాండలో (లో) ద్ధా (ద్ధా) రణె (ణే) దంష్ట్రాగ్రకో (కో) టికుటి (టీ) రకో (కో)
11. టరగతం త్త్రైలో (లో) క్య మబ్బిందు వ ద్బ్రహ్మాండా ఇవ రో

* దేవరను అని చదువవలెను.

(రో) మకంద నికరో † (రో) వందె (దే) వరా

12. హం హారిం॥[౧] శ్రీహెం (హే) రంబ విలంబి కుంతల మిలన్మల్లి (ల్లీ) దలత్కుట్మల వ్రాతో (తో) జృ (జ్జృ) ంభిత [।]

13. [౧౦] ధలుబ్ధమధు పధ్యానోత్కరస్యాస్పద స్ఫి (స్ఫీ) తప్రి (ప్రీ) త మనా భవ త్వ మిహ మె (మే) ది [।]

14. [గ్ద] ంతి దంతద్యుతిప్రో (ప్రో) ద్గామోద్గలనైక విక్రమల సద్గంతాంతి♦ కాంత్యాశ్రయః॥ [౨].

15. [వసం]. [భూ] తె (తే) వముగ్ధ (గ్ధ) లహరి (రీ) ఘుదంచతి (తీ) వ [।] దుగ్ధో (గ్ధో) దధె (ధే) రమృతది (దీ) ధతి నిమ్మ్రణ (మ్మణ) తె (తే) వ।

16. శి (శ్రీ) ఖండపిండ పరిపాండుర ఫు (స్ఫు) రాలి (లీ) వ [।] వక్రై (క్త్రే) వస త్వవిరతం తు సరస్వతి (తీ) నః॥ [౩]. [శా]. భా

17. రద్వాజకులశ్రియః పరివృఢ (ఢః) శ్రౌతక్రియాకమ్మఠ (మ్మఠ) ఠః। శ్రి (శ్రీ) రామె (మే) శ్వరది (దీ) క్షితో (తో)

18. జనయితా యస్యాక్షితావగ్రణి (ణీ)ః। సొ [సోఽ] చింతె (తేం) ద్ర వరో (రోఽ) ద్వయామృత య

19. తె (తే) శ్శిష్యో యతి (ః) శ్రద్ధయా శ్రి (శ్రీ) మన్మద్ర నరె (రే) శ్వర స్య సుమతె (తే) వ్వర్ణ (ర్ణ) శావలి (లీ)ం

20. వర్ణ్ణ (ర్ణ) యె (యే)॥ [౪]. [ఆర్యా]. శ్రీమత్రి (త్త్రి) భువన మల్లో (ల్లో) రాజాకౌకత్య వంశసంభూతః। ప్రబలరి

21. పువర్గ (ర్గ) నారి (రీ) వైధవ్య విధాయకాచార్య్య (ర్య)ః॥ [౫]. [శా] శ్రీకౌకత్యనర (రే) ంద్రబృందతిల

22. కో (కో) వైరి (రీ) ంద్రహృత్తాపకః [।] సత్పాత్రె (త్రే) వసుదాయకః। * ప్రతిదినం కాంతా మనోరంజ

---

† రా అని శిలాపాఠము. 'త' అని చదువవలెను.

♦ 'త' అని చదువవలెను.

* పాదాంతము నుండవలసిన గీత నిక్కడ లేఖక ప్రమాదవశమునఁబడినది.

23. కః [।] దుష్టాంతాచయ దూషకః పురహరః † శ్రి (శ్రీ) పాద
పద్మార్చన (చన) కొ (కో) [।] న్యగూఖతి (తీ) కృతనాయక త్రి
24. భువనశ్రి (శ్రీ) మల్లదె (దే) వోబబా (భో) ॥ [౯]. [శా]. తత్పు
త్ర (త్రో) ః శివపాద పద్మయుగళీధ్యానామృతానం
25. దభూ [।] ల్లున (లన)ంతాకొ (కో) రిపుసుందరి (రీ) జనమహా
సౌభాగ్యసంపచ్చి (చ్ఛి) యః ప్రొ (ప్రో)
26. లొ (లో) ‡ రాజఇతి ప్రసిద్ధి మగమ ద్వైరి (రీ) ంద్రదర్పా
(పా) పహో [।] నిశ్శంక ప్రధన ప్రబం
27. ధనమహా హంకొరలంకె (కే) శ్వరః॥ [౭], [శా]. హస్త్యారొ (రో)
హణకర్మణ (మణ) కర్మణ (మణ) తగతిం
28. చాళుక్యచూడామణిం [।] శశ్వద్యుద్ధ నిబద్ధగర్వారమతిం యుద్ధాబ
29. బంధతక్షణాత్ । శ్రి (శ్రీ) మత్తైలపదె (దే) వమంబుదని ష్ణంబె
(బే) రమసం క్షణా [।]
30. త్ప్రఖ్యాతొ (తో) రిపుకంఠ ఖండనవిధా శక్త్యానురాగాజ్జహా॥ [౮]
[శా]. యో * కుంఠొ (ఠో) రి
31. పతె (తే) రకుంఠ పరశూర్ణ్ణాగ్రధారో $ ల్లస [।] ద్ధారా పాతని
పాతనైక చతురం
32. [గో] విందరాజాహ్వయం। బధ్వా (ద్ధ్వా) న్మచ్యుతదొ (దో)
దయక్షితిభృతె (తే) రాజ్యం దదౌ [।]
33. [శ్రీ] లమూ లుంతాకొ (కో) విషయస్య తస్య సమరె (రే) సద్వి
(ద్వీ) ర ది (దీ) క్షాగురుః॥ [౯]. [శా]. క్రుద్ధ (ద్ధే)

---

† విసర్గములుండుట తప్పు.

‡ ప్రోలెరాజ అని డాక్టరుగారి పాఠము కాని గణసౌకర్యము కొఱకు
ప్రోలేరాజ అని వారు చదివియుందురు.

* యః అని యుండవలెను.

$ ఇక్కడ మాత్రమే ఓత్వమునకు దీర్ఘము కానవచ్చుచున్నది.

34. నోద్ధురమంత్రకూటనగరిం ♦ (రీ) నాథో (థో౽) థ యో నిస్త్రి
షా (షో) [1] గుండః ఖండిత ఏ (ఏ) వ గుం

35. డితశిరాః క్రో (క్రో) డాంకవక్ష (ః) స్థలః । ఏ (ఏ) డో (డో) డిం
భకవత్సలాయన పరో (రో) జాతో (తో) గతః

36. స్వాంపురి (రీ) [।] మాహూతో (తో౽) పి నృ (పే) శ్వరస్య
పురతః ప్రా (పో) లె (లే) నయుద్ధాయ యత్ ‖ [౧౦].

37. [శా]. అన్యచ్చానుమకొండ నామ నగరి (రీ)ం సంవె (వే) ష్ట్యయో
(౽) యం స్థితో (తో) [।] నానామండలికా

38. న్జితో (తో) భువి జగద్దె (ద్దే) వ స్స దె (దే) వప్రభః । స్సబ (బ)
స్సంభిత ఏ (ఏ) వకొయ్యా (య్యా) కరణౌ (ణో౽) శక్తః

39. క్షణాన్నిగ్గ (గ్గ) తః [।] శ్రి (శ్రీ) మత్ప్రోల నృపస్యతస్య
జయినః కి (మ్) బ్రూమహే గౌరవం‖ [౧౧].

40. [శా]. దె (దే) వి (వీ) ముప్పమనామధే (ధే) యసహితాయస్యాగు
ణాస్సారకాః [।] కి (కీ) ర్తి (ర్తి) ః శారద చ

41. ంద్రికె (కే) వ విలసత్కాంతె (తే౽) స్సునైవో (వో) పమా । కౌస
ల్యా (ల్యే) వ చ జానకి (కీ) వ చ సతి (తీ) కున్తి (న్తీ)

దక్షిణపువైపు

1—42. వపద్మె (ద్మే) వ సా పౌలో (లో) మి (మీ) వ చ చండికె (కే) వ చ

2—43. వరాతస్యా (౽) భవద్భామిని (నీ) ‖ [౧౨]. [శా]. తస్యాస్తస్య

3—44. సుతో (తో౽) జని (నీ) హ పరమానంద్దైక కందాంకు

4—45. రః [।] కామః కిం నలకూబరః శివసుతః

5—46. స్కందో (దో) జయంతో (తో౽) థవా । జిష్ణువ్వా (వా)
ప్రజధరో (రో౽)

♦ ఈ సున్న లాతిమీద నున్నదికాని ఫ్లీటుగారి కిచ్చిన శాసనప్రతి లో లేదు. ఇది అవసరము.

వే. గు. శా.

Jain sculpture in the Northern hill in the fort of Anumakonda




Photo by Mr. R. S. Iyyer.

అనుమకొండ దుర్గములోని ఉత్తరపు కొండమీఁగల జైనశిల్పము

6—47. ధవా వారి రయం ద్రసౌ కుమారా నతె (తే) [।] భ
7—48. క్తః క్షిగిరిశె (శే) హితాయ జగతః శ్రి (శ్రీ) ర
8—49. ద్రదె (దే) వొ (వో) నృపః॥ [౧౩]. [శా]. త్వంగత్తుంగ తురంగ
పుం
9—50. గవచయూరొ (రో) హక్రమె (మే) కమ్మ్రణ (మణ) తం [।] డొ
10—51. మ్ణం చారు పరాక్రమ క్రమభరం భ
11—52. జ్ఞా (జ్ఞ్యా) సక్ర్ష్లి (ల్లీ) లయా । కణ్ణ (ణ్ణ)ం పార్థ
(ర్థ) ఇవా
12—53. మల్లైః శరశతైర్విణ (విణ) ద్రావ్య విద్రావ్య యో ।
13—54. లె (లే) భె (భే) సర్వణ (వణ) విశె (శే) షయుక్తనగరగ్రామం
14—55. సరుద్రొ (ద్రో) నృపః॥ [౧౪]. [శా]. ఈడె (డే) మె (మే) డవి
డంబ డం
15—56. బరభరక్ష్మో దక్షమం క్ష్మాభృతాం [1] దువ్వాణ (వాణ)
16—57. రొ (రో) క్షురవి (వీ) రమంత్రసముయాదాస్సైకది (దీ)
17—58. క్షాగురుం । శ్రి (శ్రీ) మన్మ్నశిగిదె (దే) వసంగస
18—59. మయప్రొ (ప్రో) ద్భూతదప్పాణ (పాణ) పహం [।] ప్రాప్త
19—60. శ్రి (శ్రీ) పాలవాసదె (దే) శవిభవం శ్రి (శ్రీ) రుద్రదె (దే)
20—61. వం సదా॥ [౧౫]. [వసం]. బి (భీ) మె (మే) నబి (భీ) మ నకులె
(లే) న కు
21—62. లె (లే) న హీ (హీ) నొ (నో) [।] గ్రస్తో మమార గృహమూ
22—63. షకవత్తణె (ణే) న । మార్జార (జార) రడింభకవరె (రె)
23—64. ణ మహాంధకారె (రే) [।] గోకణ్ణణ (ణణ) నామభు
24—65. జగొ (గో) భువితూరమాని (నీ) ॥ [౧౬]. [శా]. శ్రి (శ్రీ) మద్రు
25—66. ద్రపరాక్రమోద్భవభయ వ్యామోహ
26—67. నా [1] ఖోల్లసచ్ఛస్త్రత్రస్త సమస్తగాత్ర
27—68. విలసచ్చొ (చ్చో) డొ (డో) దయక్ష్మాపతె (తే)ః । ఉన్మత్తా
28—69. ఇవ విస్మృతా ఇవ [1] మహాభూతాభిభూ

29–70. తా ఇవ [।] ప్రా (ప్రో) ద్భ్రాంతా ఇవ సంకులా ఇవ

30–71. తదా ప్రాణాః ప్రయాతా దివం ॥ [౧౪]. [వసం]. యాతె (తే౽)

31–72. పి త్రైలపన్న పె (పే) దివ మస్యభి (భీ) త్యా [।] సర్వార్ (వార్)

32–73. తిసారకబళి (ళీ) కృతగాత్రయష్టా (ష్టౌ) । శ్రి (శ్రీ) రు

33–74. ద్రదె (దే) వన్నృపతె (తే)ః పృథువిక్రమస్య భి (భీ) మో(౽)

34–75. పి రాజ్యపదవి(వీ)ం క్షణికాంసలె (లే)భే॥ [౧౫]. [శా]. ఏ [ఏ]
కొ (కో) జం

35–76. బుకడింభకొ (కో) లఘుతరైస్సావె (వే) ష్టితొ (తో)ం * జంబు

36–77. కై [।] రాజా (౽) హంకృతిధికృ (కృ) తక్షితితలస్సింహె
(హే) న సం

37–78. స్పర్ధ (ర్ధ) తె (తే) । ఫే † త్కారాకుళగర్జ (ర్జి) తైర్ముర్
(ముర్) ఖరయ న్స

38–79. ర్వార్ (వార్) దిశొ (శో) విహ్వాలొ (లో) [।] యాతః క్వాపి
సటావిధూన

39–80. నభరైః కంఠీరవస్యాతురః ॥ [౧౬]. [శా]. తద్వ్యాభ్బి (ద్భి) మన్నృ

40–81. పాధమో నరపశు మార్గ (మార్గ) తుః సపత్ని (త్నీ) పతి [।]

41–82. హర్గంతా భ్రాతృవరస్య బొ (భో) జనవిధాబి (భీ) మె (మే)

42–83. న సంస్పర్ధ (ర్ధ) తె (తే) । ఆకాశగ్రసనప్రయాస

43–84. నిరతః శ్రి (శ్రీ) రుద్రదె (దే) వె (వే) నయ [1] త్స్వర్ద్ధా (ర్ధా)
వర్ద్ధ (ర్ధ)

44–85. తిగర్వ్వ (ర్వ) పర్వతమహాశృంగాగ్రమారొ (రో) హ

45–86. తి॥ [౨౦]. [శా]. శ్రుత్వాబి (భీ) మన్నృపస్యరాజ్యవిభవంచా

46–87. రైశ్చదుశ్చె (శ్చే) ష్టితం [1] శ్రి (శ్రీ) మద్రుద్రనరె (రే) శ్వరొ
(రో౽) థ

---

* ఇక్కడనున్న జాతిమీద పొరపాటున వ్రాయఁబడినది.

† ఇది డాక్టరు ఫ్లీటుగారి పాఠము. దీనిని కొందఱు ఫూత్కార మనియు మఱొకరు ఫీత్కారమనియుఁ జదివిరి.

47—88. విజయప్రారంభసంభారభాక్ । జాతో (తో౽) జా

48—89. తరిపుః సమగ్రప్రతినామె (మే) లాపనె (నే) యో

తూర్పువైపు.

1—90. జితః [1] సద్యస్సజ్జబలాన్వితః ప్రముదితః శ్రీ । (శ్రీ)రఘుంశ్రియై

2—91. నిర్గ (ర్గ) తః॥ [౨౧]. [శా]. యస్యోద్యద్విజయప్రయాణ సమయె (యే) గంభి (భీ) ర

3—92. భె (భే) రి (రీ) భవద్భాంకారో (రో) ద్భవ సంభ్రమ వ్యతికర వ్యాజృంభణో (ణో) ద్వె (దే)

4—93. గతః । ప్రత్యంత్యప్రతియో శ్చలం త్యవనయో భ్రామ్యం త్యమి (మీ) భూ

5 94, ధరాః కూర్మ (ర్మ)ః క్వా * (క్రా) మ్యతి ముహ్యతి ద్విరసనః కుంభి దిక్కుంజరాః॥ [౨౨].

6—95. [స్రగ్ధరా]. కో (కో) శాన్గె (న్గే) హె (హే) ష్వముంచ న్నధిక రతురగా న్బాంధవా న్దర్ధ (ర్ధ) మార్గె (ర్గే) [1] దుర్గె (ర్గే)

7—96. ష్వ(ం)తఃపురాణి ప్రతిరవచకితా యద్రదె (దే) వస్యభి (భీ) త్యా యస్యో

8—97. ద్యోగె (గే) ద్రు మంతస్సమయ సమారంభగంభి (భీ) రభె (భే) రి (రీ) భాంకారా

9—98. కి (కీ) ర్ణ (ర్ణ) కర్ణ (ర్ణ) జ్వరభరతరలాః ప్రె (ప్రే) క్షి తాశాః క్షితి (తీ) శాః॥ [23]. [వసం]. గత్వా జవా

10—99. (త్త్రి) చతురాణి పదాని రాజా । సస్యస్యఖండనమివ ప్రథమా హుతిం

---

* క్షా అని ఫ్లీటుగారి పాఠము. క్షామ్యతి యను నర్థ మిక్కడ నెట్లు పొసగునో? క్రామ్యతియను మా సవరణయు నంత తృప్తికర మైనదికాదు.

11—100. వా। భ్రూభంగవి (వీ) క్షణవివర్ధి (ర్ధి) తకో (కో) పవహ్నా
య ద్వర్ధ (ర్ధ) మానన

12—101. గరి (రీ)ం ప్రథమం జుహావ॥ [౨౪]. [వసం]. యస్యాక్షి వి (వీ)
క్షణ భయాచ్చకిత స్స ఖి (ఖీ)

13—102. మా [।] దుయోర్గ (యోర్గ) ధనస్య నృపతె (తే) రివ విహ్వలాం
గః। స్వభ్రాతృమా

14—103. త్ర్వనితాసహితస్సమగ్రలక్ష్మి (క్ష్మీ)ం। విహాయ వనమె (మే) వ య

15—104. యౌ విలజ్జః॥ [౨౫] [వసం]. తస్ప్రపౌత్రో (త్రోఽ) నుజగామ
దదావ [।] రాజా చౌ (చో) డో (డో) దయ

16—105. స్యనగరి (రీ) మగరి (రీ) యసి (సీ)ం తాం। లంకామివామరపురి
(రీ) సదృశి (శీ)ం మృగాక్షి (క్షీ) [।] శ్రె (శ్రే) ణి (ణీ) విలా
సలలితామి

17—106. వ చాంజనె (నే) యః॥ [౨౬]. [అనుష్టు. శ్లో]. లులావచవసంత
స్య మగ్గ (గ్గ) మగ్గ (గ్గ) శవిభ్రమం। తథాగ మకరో
(రో) త్త్రత పురమధ్యే (ధ్యేఽ) మ్బు

18—107. తం మహత్॥ [౨౭]. [శా]. కందూరోదయచో (చో) డవంశ
విలస (స్తి) రాబ్ధి (బ్ధి) గర్భో (ర్భ) ద్భవ త్ప్రద్మెకాశ్ర
యరుద్రదె (దే) వ నృప

19—108. తె (తే)ః కిం వర్ణ్యె (ర్ణ్యే) తె (తే) విక్రమః [।] క్షుద్రక్ష్మా
త్రయలో (లో) న్నతిక్షయకృతః సర్వా (ర్వా) వని (నీ) శ్రి (శ్రీ)
భృతో (తో) [।] రామస్యె (స్యే) వ

20—109. కుఠారఖండితరిపు వ్రాతస్యపృథ్వి (థ్వీ) పతె (తే)ః॥ [౨౮]
[శా]. రంగత్తుంగతుర[ం]గం *(గ) పుంగవఖురక్షుణ్ణ (ణ్ణ)ం
జగన్మండలం

21—110. జ్యోత్స్నోల్లాసి సదాతపత్రనికరవ్యాప్తింనభో (భో) మండలం।
పూర్ణేం (ర్ణేం)దూత్కరచారుచామరచయైర్ది (ర్ది)

* ఇక్కడ సున్న ముందుపడవలసినది తరువాత పడినది. (తా. పా.)

22–111. జ్మండలం సంభృతం [।] దృష్ట్వా సైన్యవినిర్గ్గ (ర్గ) మంనర పతె (తే)ః ప్రాదుద్రుమ (వు) శ్శత్రవః ॥ [౨౯]. [శా]. కాంచి (చీ) మండలవింధ్య

23–112. మధ్యనిలయాభి (భీ) మాదయఃపార్త్థి (ర్థి) వా [।] యస్య శ్రొ (శ్రో) త్రపథంగతా అహరహః శ్రి (శ్రీ) రుద్రదె (దే) వస్య

24–113. తె (తే) । దృష్ట్వ (ష్ట్వే) † వానిమిషా బ భూపురమరీవర్గ్గా (ర్గా) స్సమత్యాశ్చిరం [।] ప్రత్యావృత్యతమె (మే) వరుద్ర నృప

25–114. తింప్రాప్తాశ్శరణార్త్థి (ర్థి) నః ॥ [౩౦] [శా] రుద్రంస్త్వామి నరె (రే) శ్వరంబుధశతానె (నే) కంశ్రియో భాజనం కృత్వాయః

26–115. స్యకదాపిచె (చే) తసిమదాశంకాన సంక్రామతి । ఎ (ఏ) కంశ్రి (శ్రీ) పురుషొ (షో) త్తమంకలకలైః కృత్వాశ్రియో

27–116. భాజనం [।] వి (వీ) చి (చీ) నాంకురుతె (తేఽ) ధునాపివసుధా ముజ్జాగరాం సాగరః ॥ [౩౧]. [శా]. న్యగ్భూతీకృతరాజహం

28–117. సనికరఃపద్మో (ద్మై) ద్భవై కాశ్రయః [।] శ్రి (శ్రీ) రుద్రశ్చతు రాననో బుధవరానందైకహె (హే) తుర్భృశం [।]

29–118. నానాశాస్త్రవిచారణైక చతురొ (రో) బ్రాహ్మె (హ్మే) విలా సాశ్రయః [।] కల్పాక్ష్మాపగతిఃక్షితా

30–119. విహాశతానందస్వ (స్వ్వ)ం♦ య (ం) పార్త్థి (ర్థి) వః॥ [౩౨] [శా] సత్యాసక్తమనా నిరస్తవరకక్లె (క్లే) శశ్చలక్ష్మ్యాశ్రయః[।]

---

† దృష్ట్వైవా అని చదువవలెను.

♦ ఇక్కడ నున్న 'య' తరువాత పడుటకు మారుగా 'స్వ' తరువాత పొరపాటున లేఖకుఁడు వ్రాసినాడు.

31—120. పృధ్వి (ధ్వీ) భృద్యదనంతం * భో (భో) గ నిలయః శశ్వద్ధ్వి (ద్ధ్వి) జె (జే) ం ద్రప్రియః । దుష్టారిష్ట † విమర్ద్ద (ర్ద) నస్స

32—121. మనసామస్యర్థి (ర్థి) తార్థ (ర్థ), ప్రదా (దో) [।] గా (గో) త్రప్రా (ప్రో) ద్ధరణః సుదర్శనకరో (రో) రుద్రస్వ (స్వ) యం కె (కే) శవః॥ [౩౩].

33—122. [మాలినీ] అసమసమరసంగా (గో) త్తుంగమాత [ం] గకు (ం) భ [।] స్థలవిగళిత ముక్తాహారభారాభిరామః భవ

34—123. భవభయభఙ్గో (ఙ్గోత్క) భామిని (నీ) శవ్యనె (నే) త్రా (త్రో) త్ప లదలచయభూషణః శ్రో (శ్రో) భతె (తే) రుద్రదెవ (దే) వః॥ [౩౪]
[వసం] అస్మి

35—124. న్నృశాసతిమహీ (హీం)భువిరుద్రదెవ (దే) వె (వే) [।] రాజ (జా) భిధాశశిని నైవనరో (రో) త్తమె (మే) షు [।] ఈశత్వమింగుతి

36—125. లకె (కే), నధనాకులె (లే) షు [।] తె (లే) జస్వితాదినకరె (రే) నచశాస్త్రవె (వే) షు॥ [౩౫]. [వసం]. కె (కే) శగ్రహాస్సురత సంగరసంభ్ర

37—126. మె (మే) షు [।] దండగ్రహోయతిషు నైవజనోత్కరె (రే) షు । శాస్త్రె (స్త్రే) వివాదకథనం వ్యవహారజన్మే [।]

38—127. నక్వాపిదుష్టమథనం మధనంత్వరణ్యాం ॥౩౬॥ [శా] దానందైన్య పరాభవావధిరిపుచ్ఛె (చ్ఛే) దావధిర్వ్వి (ర్వి) క్ర

39—128. మ [।] శ్చాతుర్య్య (ర్య)ంచతురాననావధి గుణగ్రామస్త్వ సంఖ్యావధిః । తె (తే) జోభాస్కరతాపనా

---

* ఇక్కడ సున్న జాతిమీద లేఖక ప్రమాదము వలన పడినది.

† అరిష్టుఁడను రాక్షసుఁడు వృషభరూపము ధరించి శ్రీకృష్ణునిచేఁ జంపబడెను.

40–129. ఏధియశో (శో) గాశిస్తురుద్రస్యయ [।] స్త్రైలో (లో) క్యక్ర
పణావధిర్న్ని (ర్ని) రవధిర్ద్ధ (ర్ధ) ర్మే (ర్మే) మతిఃశో
(శో) * భతె (తే) ॥ [౩౭]
41–130. [శా] ప్రాప్తాశో (శోఽ) పిమహత్తరో (రోఽ) పిమహతా మె
(మే) కౌశ్రయో (ఽ) పిశ్రియో [।] జన్మస్థానమపిప్రసంన † హ్యా
42–131. దపిత్వంరత్నధామాపిసన్ [।] పి (పీ) తః కుంభసముద్భవె (వే)
నజలధె (ధే!) క్షారఃసముద్రో (ద్రో) యతో (తో) [।] సై
43–132. వంరుద్రనచె (చే) శ్వరో (రోఽ) యమమునాస్పర్ద్ధా (ర్ధా?)
వృథామాకృథాః ॥ [౩౮]. [శా] ఔదార్య్య (ర్య) ంసుర
శాఖినః శి
44–133. ఖరిణః స్వర్ణ్ణా (ర్ణా) కృతె (తే) ర్గ్గా (ర్గ్గా) (ర్గా)
రవం [।] స్థైర్య్యే (ర్యే) ందాశరథె (థే) ర్బ్బ (ర్బ) లం
పురభిదో (దో) గాంభి (భీ) ర్య్యే (ర్యే) మంభో (భో) నిధె (ధే)
ః [।]
45–134. సౌందర్య్యే (ర్యే) ంమకరధ్వజాత్సురగురో (రో) ర్వ్వి (ర్వి)
(ర్వి) ద్యారతింకౌతుకా [।] దాదాయాబ్జసముద్భవె (వే) నర
46–135. చితం ♦ శ్రి (శ్రీ) రుద్రదె (దే) వో (వో) ధ్రువం ॥ [౩౯] [శా]
(ః) స్వాయత్తైరవతి (తీ) ంమరంబుజపతిః స్పష్టాంబుజత్వం
బరం [।]
47–136. లో (లో) లంని (నీ) లసరో (రో) జతిస్ఫుటయశో (శో) దుగ్ధో
(గ్ధో) దధాసంప్రతి । జ్యోతి (తీ) ంషిస్ఫుటబుద్బుదంతివారి
48–137. తఃకూలంతిలో (లో) కౌస్త్రయ [।] శ్ఛంచద్వి (ద్వీ) చిచయం
తియస్యజయతి శ్రి (శ్రీ) రుద్రదె (దే) వో (వో) న్భృతం ॥ [౪౦]

---

* మతిశ్శోభతే అని చదువవలెను.

† ప్రసన్న అని ఇప్పటివ్రాత.

♦ తః అని డాక్టరు ఫ్లీటు సవరించినాఁడు.

49—138. [శా] పాదన్యాసశిలాశ్శిరాంసిసమరె (రే) కృత్తానిఖడ్గై (డ్గై) నయ [।] చ్ఛత్రూణాం పతితానిమాంసవి

50—139. లసత్పంకె (కేఽ) ఫశంకె (కే) హ్యాహం। రక్తస్రోతసిరుద్రదె (దే) వజయినోన్నృత్యత్కబంధాః ప్లవా [।] అ

51—140. యాంత్యావిజయశ్రియశ్చసవిధంకి (కీ) ర్తెఽ (ర్తేఽ)ః ప్రయాంత్యాదిశః ॥ [౪౧]. [శా]. తస్యాస్తె (స్తేఽ) నుమకొండనా

52—141. మనగరి (రీ) శ్రి (శ్రీ) రాజధాని (నీ) వయా [।] యత్రొ (త్రో) ద్య * దఖండ ఖండపరశువ్యాజృంభణొ (ణో) జ్జృంభితా

53—142. కందర్పస్యపురి (రీ) వసారతిమతి (తీ) శృంగారభావాన్వితామా (హే) ంద్రి (ద్రీ) వచజిష్ణు విష్ణుస

54—143. హితారంభావిలాసొజ్జిఽ (జిఽ) తా॥ [౪౨]. [వసం]. యత్ర స్త్రీయోమకరకె (కే) తనరాజధాన్య [।] అని (నీ) లని (నీ) ర

55—144 జప (ఫ) లాశదృశః కృశాంగ్యః । త్రైలొ (లో) క్యసుందరదృశాంతిలకొయమానా [।] ఆపీనతుంగ

56—145. కుచకుంభభరాలసాంగ్యః ॥ [౪౩]. [వసం]. యత్రద్విజె (జేం) ద్రభవనె (నే) షునివార్యమాణాః [।] కి (కీ) రాః

57—146. పఠంతిపటవొ (వో) పటుభిస్సమె (మే) తాః । సర్వాఽ (వాఽ) ంగసంగత సమస్తవిచారచారు చారిత్ర

58—147. చచ్చిఽ (చిఽ) తపదక్రమయుక్తవె (వే) దాన్॥ [౪౪]. [వసం] వె (వే) శ్యాగృహె (హే) షుజాసురతొ (తో) త్సవజాతచె(చే) ష్టా [।] శబ్దా

59—148. నుకారిశుకశాబ † కలొ (లో) రుశబ్దాః । సర్వాఽ (వాఽ) దిశొ (శో) ముఖరయన్తి దివావిటానాం [।] కం

---

* సదఖండ అని ఫ్లీటుపాఠము.

† వ అని ఫ్లీటుగారి సవరణ.

60–149. దప్పర్ణ (ర్ప) దప్పె (ర్ప) తరలార్ణ్ణ (ర్ణ) వపూర్ణ్ణ (ర్ణ) చంద్రాః ॥ [౪౫]. [శా]. నాతిక్రామతి వైష్ణవం పదమితి ద్యాం

61–150. గౌరితిక్ష్మామిమాం [।] పాదై (ః) స్పృక్ష్యతినో తురంగమచయః శ్రి (శ్రీ) రుద్రదె (దే) వస్యయః [।]

ఉ త్త ర ము వై పు.

1–151. సర్వార్గ (వార్గ) శాఃపరిపూరయన్విజయతె (తే) నృ

2–152. త్యై (త్యే) నసంభి (భీ) షయం [।] చ్ఛత్రూన్యుద్ధ (ద్ధ) మహి (హీ) త

3–153. లె (లే) ప్రతిదినం విద్రావయన్మారయన్ ॥ [౪౬]

4–154. [మాలినీ] అతి రమణశరి (రీ) రాయె (యే) చని (నీ) చస్వారా

5–155. ఢ్యా (ఢ్యా) స్సకల తురగ శాస్త్రోద్భాసిసల్ల

6–156. క్షణాఢ్యాః । జవభర భరితాంగాస్సత్వ

7–157. సంపన్నగాత్రా [।] అతిచిర తరజి (జీ) వాః

8–158. పంచధారాస్తురంగాః ॥ [౪౭] [మందా] రాజ్యం ప్రాజ్యం* ల

9–159. వణజలధె (ధే) స్తి (స్తు) రపయ్యార్గ (ర్య) న్తమస్య [।] శ్రి (శ్రీ)

10–160. శైలాంతాం ప్రచరతి సదాదక్షిణాశాం

11–161. సమగ్రాం । ప్రాతి (తీ) చ్యాన్తా కటకనికట

12–162. స్థాయిని (నీ) రాజ్యలక్ష్మి (క్ష్మీ)ః [।] కౌబె (బే) య్యార్గ (ర్యా) శా

13–163. తటవిలసితె (తే) మాల్యవన్తం ప్రదె (దే) శె (శే) ॥ [౪౮] (రథోద్ధతా). అ

---

* ప్రాచ్యాం అని యుండిన బాగుండును

14—164. చ్చర్గ (చర్గ) నార్థ్గ (థర్గ) మిహద త్తవాన్మ హన్మద్ది † చెఱువు
15—164. లఖె (ఖే) టకం । శ్రి (శ్రీ) మహె (హే) శరవిశారిణ
16—165. స్థిరం [।] రుద్రదె (దే) వ నృపతిమ్మర్గ (మర్గ) తస్సతాం ॥ [౪ర్గ]

† మట్టి చెఱువులని ఫ్లీటుగారి పాఠము

మూలము - అనువాదము

ఓం

స్వస్తి. శ్రీర్విజయ శ్చాభ్యుదయ శ్చ భవతు. స్వస్తిసమధిగత, పం[1]చమహాశబ్ద, మహామండలేశ్వర, అన్మకుండా[2] పురవరేశ్వర, పరమమాహేశ్వర, పతిహితచరిత[3] వినయవిభూషణం, శ్రీమన్మహా మండలేశ్వర కాకతీయ రుద్రదేవరాజుల[4] విజయరాజ్య ముత్తరోత్తరాభివృద్ధి ప్రవర్ధమాన మా చంద్రార్కతారకము [గా],[5] అన్మకొండ పట్టనము నందు సుఖసంకథావినోదంబున రాజ్యంబు సేయుచు నుండ, శకవర్షములు ౧౦౮౪ వునేంటి చిత్రభాను సంవత్సర మాఘ శు ౧౩ వడ్డవారము నాండు,[6] తనపేర రుద్రేశ్వరమును, శ్రీవాసుదేవర శ్రీసూర్యదేవరాను[7] ప్రతిష్ఠ సేయించె. ౧. [ప 1-8]

---

[1] సున్న యక్షరమునకుఁ గుడితట్టునఁ బైన వ్రాయఁబడినది. ఇట్లే మఱి కొన్నిచోట్లను గలదు.

అర్థము :—క్షేమము, లక్ష్మియు, విజయము, అభివృద్ధియుఁ గలుగు గాక ! స్వస్తిసమధిగత...........వినయవిభూషణం (మొదలగు) బిరుదులు గల శ్రీమన్మహామండలేశ్వర కాకతీయ రుద్రదేవమహారాజుల విజయముతోఁ గూడికొనిన రాజ్యమానాఁటి కానాఁడు సూర్యచంద్రు లున్నంత కాల మభివృద్ధి చెందుచుండు నట్లుగా, అనుమకొండ పట్టణంబునందు సుఖముగా మంచికథలతో వినోదముగాఁ గాలక్షేపము చేయుచుండగాను, శాలివాహన శకము ౧౦౭౪ వ నాఁటి చిత్రభాను సంవత్సర మాఘ శుద్ధ త్రయోదశీ శనివారమునాఁడు తనపేర రుద్రేశ్వరలింగమును (వేయిస్తంభాలగుడిలోని పడమటి వైపు గుడి) విష్ణుదేవుని (ఉత్తరము వైపు), సూర్యదేవుని* (తూర్పువైపున) బ్రతిష్ఠ చేయించెను.

---

2 అన్మకుండా, అని ధీర్ఘాంతముగా నీపదము ప్రయోగించుటచింత్యము

3 పతిహితచరిత, అను బిరుదువచనము త్రిభువనమల్ల బేతరాజునకు గల దియే రుద్రదేవునకును వాడఁబడినది.

4 ల యను, బహువచన రూపము గౌరవార్థము.


5 ఇక్కడ తాయిగొంట్లు పడినను 'గా' స్పష్టముగాఁ గానవచ్చుచున్నది.

6 వడ్డవార మనగా శనివారము.

7 సూర్యదేవరను అని చదువవలెను.

* సూర్యవిగ్రహము జైనమత ప్రీతికై రుద్రదేవుడు ప్రతిష్ఠించి యుండగా వీరశైవ మనుమకొండ యందు వ్యాపించు దినములలో నా విగ్రహమునకు బదులు ఇప్పుడున్న పానవట్టమును, తొలగింపఁబడి ప్రస్తుతము కానరాని లింగమును బ్రతిష్ఠింపఁబడి యుండును.

The entrance of Rudreswara's Shrine, Thousand Pillared Temple



వేయిస్తంభాలగుడి

రుద్రేశ్వరలింగము గలిగి పడమటివైపున గల

గుడి ద్వారము

శార్దూల విక్రీడితమ్

యస్యోత్తుంగ తరంగతాడిత [వి] † యత్సప్తార్ణవీయంజలం,
పాదాంగుష్ఠ నఖాగ్రదఘ్న మభవద్భూమండలోద్ధారణే
దంష్ట్రాగ్రకోటి కుటీరకోటరగతం త్రైలోక్య మబ్బిందు వ
ద్బ్రహ్మాండా ఇవరోమకందనికరో ‡ వందేవరాహం హరిం. ౨.
[ప. 9–12]

అర్థము :— భూమండలమును (సముద్రమునుండి) పైకెత్తునపుడు, ఎత్తైన యలలచేఁ దాకఁబడిన యాకాశముగల సప్తసముద్రముల నీరు, ఎవని యడుగు బొటనవ్రేలి గోఁటికొన మునుఁగు నంతటి దాయెనో, లోకత్రయ మెవని దంతము కొన నుండు గుడిసెలోని యొక గుహను ప్రాపించిన నీటి బిందువు వలె (నుండె) నో, బ్రహ్మాండము లెవని (యొడలిమీది) వెండ్రుకల మూలదుంపల సమూహము వలె (నొప్పె) నో, (అట్టి) వరాహస్వరూపుఁడైన హరిని నమస్కరించు చున్నాను.

శ్రీహేరంబ! విలంబికుంతలమిలన్మల్లీదలత్కుట్మల
వ్రాతోజ్జృంభిత [గం*] ధలుబ్ధ మధుపధ్వానో త్కరస్యాస్పద [ః]
స్ఫీతప్రీతమనా భవ త్వ మిహ మే ది [గ్ద]ం♦తిదంతద్యుతి
ప్రోద్దామోద్ధలనైకవిక్రమలస ద్దంతాంతకాంత్యాశ్రయః 3.
[ప. 12–14]

† వి ఉండుచోట తాయి పగిలినది. కావున యిది మేము చూచిన ప్రతిలోని పాఠము. ‡ 'నికరా' అని డాక్టరు ఫ్లీటుగారి పాఠము.

* ఇట్లు డాక్టరుఫ్లీటుగారు పూరించేసినారు. ♦ ఇచ్చట తాయి పగిలిపోయినది. కావున పూర్తిచేసిన అక్షరములు బ్రాకెట్టులో నుంచినాము.

అర్థము :—వ్రేలాడు ముంగురులతోఁగలసి, కొంచెము వికసించిన మల్లెమొగ్గల సమూహమునుండి, విజృంభించుచున్న సువాసన కాసక్తిఁ జెందిన తుమ్మెదలఝుంకారచయమునకు స్థానమైన యో విఘ్నేశ్వరుఁడా! దిగ్గజముల దంతకాంత్యతిశయమున నడ్డు లేని రీతిగా భేదించి పైచుట యందు ముఖ్యమైన పరాక్రమమునే నొప్పు దంతముల కొనయందలి కాంతికి నాశ్రయమైన నీవు, ఇప్పుడు నాకు వెల్లడియగుచున్న సంతోషసాంద్రుఁడ వగుమా !

వసంతతిలకా

[భూ*]తేప దుగ్ధలహరీభి రుదంచ తీవ
దుగ్ధోదధే రమృతదీధితినిర్మి తేవ
శ్రీఖండపిండ పరిపాండురపు త్తలీవ
వక్త్రే వస త్వవిరతం తు సరస్వతీ నః ॥ ౪ ॥

[ప. 15—16]

అర్థము:—పాల తరంగముల చేతను గలిగినది వలెను పాలసముద్రము నుండి పుట్టినది వలెను, అమృతకాంతులతోఁ జేయఁబడినది వలెను, చందనపు ముద్దల యొక్క మిక్కిలి తెల్లనైన బొమ్మ వలెను, (నున్న) సరస్వతి మా ముఖము నం దెల్లప్పుడు నివసించుగాక !

---

* ఇక్కడ తాయిభిన్నమైనది. జా అని కొందఱిపాఠము. భూతేవ అనుట తాతిపాఠమునకు దగ్గర.

భారద్వాజకులశ్రియఃపరివృఢ[1] శ్రౌతక్రియాకర్మఠః,
శ్రీరామేశ్వరదీక్షితో జనయితా యస్యక్షితావగ్రణీః,[ద్ధయా
సో౽[2]చింతేంద్రవరో౽ద్వయామృతయతేశ్శిష్యోయతి[3]శ్చ
శ్రీమద్రుద్రనరేశ్వరస్యసుమతేర్వంశావలీంవర్ణయే ॥ ౫

[ప 17—20]

అర్థము :—భారద్వాజగోత్రసంపత్తున కధినాయకుఁడును. యజ్ఞయాగాది కర్మనిష్ఠుఁడును భూమిమీఁద ముందు నెన్నఁదగినవాఁడును నగు శ్రీరామేశ్వరదీక్షితుఁ డెవనికిఁ దండ్రియో, అచింతేంద్రవరుఁడను పేరు గలవాఁడను, అద్వయామృతయతికి శిష్యుఁడను, యతిని నైన యా నేను బుద్ధిశాలియైన రుద్రభూపతి వంశమును వర్ణించుచున్నాను.

ఆర్యావృత్తము

శ్రీమత్త్రి*భువనమల్లో రాజా కాకత్యవంశసంభూతః,
ప్రబలరిపువర్గనారీవైధవ్య విధాయకాచార్యః ॥ ౬

[ప. 20—21]

1 విసర్గములేదు. ద్విత్వశకారములేదు (తాతమీద అనుట) ఫ్లీటుగారు విసర్గము పెట్టినారు.

2 ఇట్టిగుర్తు శాసనమందెచ్చటను లేదు.

3 ద్విత్వశకారము లేదు (తాతిమీద)

* తా వత్తు తాతిపాఠములో లేదు.

అర్థము:—బలవంతులైన శత్రువుల సమూహముయొక్క స్త్రీల (భార్యల)కు వైధవ్యమునాపాదించువిధానము బోధచేయువాఁడు (అయి) శ్రీమత్త్రిభువనమల్లుఁడను (బిరుదుగల) రాజు (ఒకఁడు) కాకతీయవంశమునం దుద్భవించినాఁడు.

శ్రీకాకత్యనరేంద్రబృందతిలకో వైరీంద్రహృత్తాపకః,
సత్పాత్రేవసుదాయకః ప్రతిదినం కాంతామనోరంజకః,
దుష్కాంతాచయదూషకః పురహర* శ్రీపాదపద్మార్చకో
న్యగ్భూతీకృతనాయకస్త్రిభువనశ్రీమల్లదేవో బభౌ ॥ ౭

[ప. 21—24]

అర్థము:-శ్రీ కాకతీయ రాజవర్గమునందు శ్రేష్ఠుఁడును, శత్రురాజులమనస్సులకుఁ దాపము కలుఁగఁజేయువాఁడును, యోగ్యతకలవారికే ధనమునిచ్చువాఁడును, ప్రతిదినము (తన) భార్యలను సంతసింపఁజేయువాఁడును, పతివ్రతలుకాని స్త్రీలను దూషించువాఁడును, శివునిపాదపద్మంబుల నర్చించువాఁడును, తిరస్కరింపఁబడిన ప్రభువుకలవాఁడును నైన త్రిభువనశ్రీమల్లుఁడు (త్రిభువనమల్లుఁడనుట) ప్రకాశించెను.

తత్పుత్త్రః శివపాదపద్మయుగళధ్యానామృతానందభూః,
లుంఠాకోరిపుసుందరీజనమహాసౌభాగ్యసంపచ్ఛ్రియః,
ప్రోలో*రాజ ఇతి ప్రసిద్ధి మగమద్వైరీంద్రదర్పాపహో,
నిశ్శంకప్రథన ప్రబంధనమహాహంకారలంకేశ్వరః ॥ ౮ ॥

[ప 24—27]

* ప్రోలే అని డాక్టరు ఫ్లీటు గారి పాఠము. ప్రోలెరాజ అనియుండిన నచో గణముతప్పును.

అర్థము :—అతని కొమారుండు. శివపాదపద్మద్వంద్వము యొక్క ధ్యానమనెడి యమృతముచలన గలిగిన యానందమునకు స్థానమైనవాండును. శత్రువుల భార్యలయొక్క గొప్పదైన యదృష్టమును, ఐశ్వర్యమును, ధనమును నాశనము చేయువాడును, శత్రువుల గర్వ మణచువాండును, నిర్భయముగ యుద్ధము చేయుటయందు (నాయంత గొప్పవాండు లేండను) గొప్ప యహంకారముచేత రావణుండు అయిన వాడును (నై) ప్రోలరాజను పేరం బ్రసిద్ధిం జెందెను.

హస్త్యారోహణకర్మకర్మఠగతిం చాళుక్యచూడామణిం,
శశ్వద్యుద్ధనిబద్ధగహ్వరమతిం యుద్ధేబబంధక్షణాత్,
శ్రీమత్తైలపదేవమంబుదనిభస్తంబేరమస్థం క్షణాత్,
ప్రఖ్యాతోరిపుకంఠ ఖండనవిధౌ భక్త్యానురాగాజ్జహౌ॥౯॥

[27—30 ప.]

అర్థము :—ఏనుగు నెక్కుటయను వ్యాపారమునందు నిష్ఠ కలవాండును, చాళుక్యరాజులలో శ్రేష్ఠుండును. ఎల్లప్పుడును యుద్ధమందుం దగు లొక్కొనిన గంభీరమైన మనస్సుగలవాండును, మేఘమువలె నల్లనైన యేనుగు మీద నున్నవాండును నగు శ్రీమత్తైలపదేవుని, శత్రువుల కంఠము లను నరుకుటయను వ్యాపారమందు మిక్కిలి కీర్తిగలవాడు (ప్రోలరాజు) క్షణములోం బట్టుకొని; (అతనిమీది) భక్తిచేతను, ప్రేమవలనను విడిచి పెట్టెను.

యః ♦ కుంఠోరి పతేరకుంఠపరశుశ్లక్ష్ణాగ్రధారోల్లస
ద్ధారాపాతనిపాతనైకచతురం [గో]*విందరాజాహ్వయం
బద్ధ్వోన్ముచ్యతదోదయక్షితి భృతేరాజ్యందదౌ లీలయా
లుంఠాకోవిషయస్యతస్యసమరే సద్వీరదీక్షాగురుః॥ ౧౦ ॥

[30—33 ప.]

అర్థము :—కుంఠోరిదేశపు రాజుయొక్క మొక్కవోని గండ్రగొడ్డలి యొక్క తీవ్రమైన కొనవాడియందు దొప్పుచుండు తెగవేయఁబడుటను బడఁగొట్టుటయందు నేర్పుగల గోవిందరాజను వానిని యుద్ధమందుఁ గట్టివేసి, అప్పుడే (యా) రాజ్యమును, అతని రాజ్యమును నాశనము చేసిన వాడును, చక్కనిదైన వీరవ్రతముచేత గొప్పవాడును (నైన) ప్రోలరాజు ఉదయరాజునకు సులభముగా నిచ్చివేసెను.

కృద్ధేనోద్ధురమంత్రకూటనగరీ ‡ నాథోఽథయోనిస్త్రపో
గుండఃఖండితపనముండితశిరాః క్రోడాంకవక్షస్థలః,
ఏడోడింభకవత్పలాయనపరోజాతోగతస్స్వాంపురీ,[యత్
మాహాత్తోఽపిన్నృపేశ్వరస్యపురతః ప్రోలేన యుద్ధాయ

[33—36 ప.]

♦ రో అని రాతిపాఠము. * గో అనుచోట రాయి పగిలిపోయినది.

‡ నగరీం అను రాతిపాఠములోని కడపటి సున్న తప్పని నేనూహించి యిక్కడ విడిచినాను.

అర్థము :—ఎవఁడు (ప్రోలరాజు) గుండదణ్ణ యుద్ధమునకుఁ బిలువఁబడియు గొఱ్ఱెపిల్లవలెఁ బాఱిపోవు నాసక్తిగలవాఁడు (అయి,) తన పట్టణమునకు వెడలిపోయెనో, ఆ సిగ్గులేని మంత్రకూట (మంథెన) నగరాధిపుఁడైన గుండరాజు, కోపముగల ప్రోలరాజుచేఁ దల గొఱిగింపఁబడి, వరాహముద్రగల రొమ్ముగలవాఁడై, చివరకుఁ దల గొట్టఁబడిన వాఁడాయెను.

అన్యచ్చానుమకొండ నామనగరీంసంవేష్ట్యయోయంస్థితో
నానామండలికాన్వితో భువి జగద్దేవ స్స దేవప్రభః,
స్తబ్ధ స్తంభిత ఏవ కార్యకరణేఽశ క్తఃక్షణా న్నిర్గతః
శ్రీమత్ప్రోలనృపస్యతస్యజయినఃకింబ్రూమహేగౌరవం॥౧౨

[37—39 ప.]

అర్థము :—వెండియు, నెవఁడనేకమాండలికరాజులతోఁ గూడినవాఁడై, అనుమకొండపట్టణమును చుట్టుముట్టి నిలిచెనో, భూలోకమున దేవతల గొప్పదనమువంటి గొప్పదనము కలవాఁడైన యాజగద్దేవుఁ డేమి చేయుటకును దోఁచనివాఁడై, స్తంభించి, క్షణములోఁ బాఱిపోయెను. జయశాలియైన శ్రీమత్ప్రోలరాజుయొక్క గౌరవమునుగూర్చి యేమి (యెంతని) చెప్పగలము!

దేవీముప్పమనామధేయ సహితాయస్యాగుణాస్తారకాః
కీర్తిశ్శారదచంద్రికేవ, విలసత్కాంతే స్తునైవోపమా,
కౌసల్యేవ చ, జానకీవ చ, సతీ కుస్తీ*వ, పద్మేవ సా
పౌలోమీవ చ, చండికేవ చ, వరాతస్యాభవద్భామినీ॥

[పడమటి వైపు 40—41 వ. 1—2 ప.]

---

* ఇక్కడ కుంతీయని వ్రాయు నాచారమువిడిచి వర్గాంతమైన యనునాసికముతో గలిపి వ్రాయఁబడినది. 'కుస్తీ' అను పదమువఱకు పడమటివైపు దాయి 41 వ పఙ్క్తితోఁ బూర్తియైనది.

అర్థము :—ఏకత్ర (సు) గుణములు తారకలో, కీర్తి శరత్కాల చంద్రికయో, ప్రకాశించు కాంతికి సాటిలేదో ముప్పమ్మ యను పేరుగల యా దేవి, కౌసల్య వలెను, సీత వలెను, పతివ్రతయైన కుంతి వలెను, లక్ష్మి వలెను, ఇంద్రాణి వలెను, పార్వతి వలెను, నతనికి (ప్రోలరాజునకు) ఉత్తమురాలైన భార్య యయ్యెను.

త*స్యా స్తస్యసుతో౽జనీహ పరమానందైక కందాంకురః,
కామః కిం, నలకూబరశ్శివసుతస్స్కందో జయంతో౽థవా,
జిష్ణుర్వజ్రధరో౽థవా హరిరయం ద స్రకుమారౌ; న తే
భక్తశ్శ్రీగిరిశే, హితాయ జగతశ్శ్రీ రుద్రదేవో నృపః॥౧౪.

[ద. పై. 2–8 ప.]

అర్థము :—గొప్పదైన యానందమనెడి మూలదుంపకు మొలకయైన శ్రీ రుద్రదేవరాజు, మన్మథుఁడా యేమి? నలకూబరుఁడా? శివుని కుమారుఁడా, (గణపతియా) కుమారస్వామియా, జయంతుఁడా లేక యర్జునుఁడా, ఇంద్రుఁడా లేక యితఁడు హరియా, అశ్వినికుమారులా?—వారెవరును కాదు—లోకోపకారార్థమై శ్రీశైలాసాధిపతియందు భక్తుడు (అయి) యామెకును (ముప్పమ్మకును) యతనికిని (ప్రోలరాజునకు) నిలోకమున కుమారుఁడయి జన్మించెను.

త్వంగత్తుంగ తురంగ పుంగవచయాద్రో హాక్రమైకర్మఠం,
డొమ్మంచారుపరాక్రమక్రమభరం భజ్యాద్వ్యసకృల్లీలయా,
కర్ణంపార్థ ఇవాహమత్తైశ్శరశతై ర్విద్రావ్య, విద్రావ్య, యో
లేభేసర్వవిశేషయుక్త నగరగ్రామం స రుద్రో నృపః ॥౧౫.

[ద. పై. 8–14 ప.]

---

* తే వలె రాతిమీద గానవచ్చును. కాని అట్లుండుట తప్పగును.

అర్థము :— ఒలించుచున్న యశ్వశ్రేష్ఠములయొక్క సమూహము నెక్కుటయను వ్యాపారమందు నియమముగలవాఁడును, చక్కని శౌర్య పరాక్రమము యొక్క భారము కలవాఁడునునగు డొమ్మరాజు నొక్కసారి సులభముగా నోడించి, కర్ణుని బార్థుఁడు వలెనే నూర్లకొలది బాణములతో (నతనిని) బాఱఁదోలి, పాఱఁదోలి, యా రుద్రదేవరాజు సమస్త పరికరములతోఁ గూడికొని యున్న యాతని పట్టణముల సమూహమును బొందెనుఁ (స్వాధీన పరచుకొనెను.)

ఈడే మేడవిడంబడంబరభరక్షోదక్షమం క్ష్మాభృతాం,
దుర్వారోద్ధురవీరమంత్రసమయా దా నైక దీక్షాగురుం;
శ్రీమ న్నైల్లిగిదేవసంగసమయ ప్రోద్భూతదర్పాపహం,
ప్రాప్తశ్రీపాలవాసదేశవిభవం శ్రీరుద్రదేవం సదా॥౧౬॥

అర్థము :— మేషరాజుయొక్క మోసపుచ్చుటయందలి గర్వాతి శయమును పలుచగాఁజేయ సమర్థుఁడును, రాజులయొక్క నిరర్గళమై యతి శయమైన వీసల మంత్రదీక్షను లాగికొనుట యను నియమముచే గొప్ప వాఁడును. శ్రీమన్నైల్లిగి దేవుని యుద్ధసమయమందుఁ గలిగిన శౌర్య గర్వమును హరించిన వాఁడును, పొందఁబడిన శ్రీ పాలవాసదేశవైభవము కలవాఁడును నైన రుద్రదేవుని స్తుతించు చున్నాను.

వసంతతిలకా

భీమేన భీమ నకులేన కులేన హీనో *
గ్రస్తో మయూర గృహమూషక వత్తృణేన
మార్జారడింభకవరేణ మహాంధకారే
గోకర్ణనామభుజగో భువి శూరమానీ॥ ౧౭.

[ద. పై. ప. 20—24]

అర్థము :—గొప్పచీకటియందు గొప్పదైన పిల్లిపిల్లచే నింటియెలుక వలె, భూలోక మందు శౌర్యాభిమానములు గల వాఁడును, కుల మందు గొప్ప వాఁడును నగు గోకర్ణుఁ డను సర్పము భీముఁడను భయంకర మైన ముంగిసచేఁ బట్టు కొనఁబడి తత్క్షణమే మరణించెను.

శ్రీమద్రుద్రపరాక్రమోద్భవభయవ్యామోహనాఖ్యోల్లస
చ్ఛస్త్రత్రస్తసమస్తగాత్రవిలసచ్చోడోదయక్ష్మాపతేః
ఉన్మత్తా ఇవ, విస్మృతా ఇవ, మహాభూతాభిభూతా ఇవ,
ప్రోద్భ్రాంతా ఇవ, సంకులా ఇవ తదా ప్రాణాః ప్రయాతాదివం॥

[ప. పై. ప. 24—30]

అర్థము :—శోభాయుక్తుఁడైన రుద్రదేవరాజుయొక్క పరాక్రమము వలన గలిగిన భయ మనెడి వ్యామోహ మను పేర నొప్పు శస్త్రము వలన వణఁకుచున్న సమస్తశరీరము గల చోడోదయరాజు యొక్క ప్రాణములు

---

* డాక్టరు ఫ్లీటుగారు కులేన హీనో అనిన దానికి యర్థము వ్రాసిరి. ఇది గోకర్ణునికి విశేషణము కాబట్టి కులముచేత హీనుఁడని ఫ్లీటుగారు అర్థము చెప్పుట సమంజసముగా లేదని తోఁచెడిని.

పిచ్చిపట్టినవి వలెను, కళతప్పినవి వలెను, గొప్ప పిశాచముచే బాధింపఁబడినవి వలెను. భ్రాంతిమంతములైనవి వలెను, చెదరిపోయినవి వలెను, అప్పుడే స్వర్గమునకుఁ బోయినవారాయెను.

వసంతతిలకా

యాతేఽపి తైలపనృపే దివ మస్య భీత్యా
సర్వాతిసార కబళీకృతగాత్రయష్టౌ
శ్రీరుద్రదేవనృపతేః పృథువిక్రమస్య
భీమోఽపి రాజ్యపదవీం క్షణికాంసలేభే॥ ౧౯.

[ద. శై. పం 30–34]

అర్థము:—గొప్పదైన పరాక్రమము గల యీ రుద్రదేవరాజు యొక్క (వలని) భయముచే, అతిసారరోగముచే నంతటను గబళింపఁబడిన (కఱ్ఱ వంటి శరీరము గల తైలపరాజు స్వర్గమునకుఁ బోగా (పరమపదింపగా) ఆ భీముఁడును (తైలపుని) రాజ్యపదవిని క్షణకాల మనుభవించెను.

ఏకోజంబుకడింభకో లఘుతరై స్సంవేష్టితో[1] జంబుకైః,
రాజాఽహంకృతి ధి[2]క్కృతక్షితితల స్సింహాసనంస్పర్ధతే
(ఫే[3])త్కారాకుళగర్జితై ర్ముఖరయ న్సర్వాదిశోవిహ్వలో
యాతః క్వాపిసటావిఘూననభ[1] రైః కంఠీరవస్యాతురః॥ ౨౦.

(ద. శై. ప. 34–39)

---

1 తో తరువాతసున్న ఉండుట లేఖకప్రమాదము (ఱాతి పాఠము)

2 ధిక్కృత అనుచోట కాకు ద్విత్వములేదు (ఱాతి పాఠము)

3 ఇచ్చట ఱాయిపోయినది. ఫేత్కారమని యొకరు, ఘూత్కారమని యొకరు వ్రాయుచున్నారుకాని కొంతకొంత కానవచ్చుచున్న ఱాతిమీద యక్షరమునుబట్టి యది ఫేవలెనున్నట్లు మాకు గోచరించినది.

4 చ, ఛ. ఒకలాగుండును గాన పాఠనిర్ణయము కష్టము.

అర్థము :—ఒకనక్కపిల్ల (తనకంటె) చిన్నదైన నక్కలతోఁ జుట్టుకొనఁబడినదయి "నేనురాజు" ననునహంభావముచేతఁ దిరస్కరింపఁబడిన భూమండలము గలదయి సింహముతోఁ బోటీపడుచున్నది. (కాని) సింహముయొక్క ఫూత్కారముచేతనే భయకంపితములైన గర్జనలతో సర్వదిక్కులను ధ్వనింపఁజేయుచు, భీతి జెందినదియు, (సింహముయొక్క) విసరుటలయొక్క భారములచే తొందరపాటును గలదియు, (నగుచు) నెక్కడికో పోయినది (అగును).

తద్వ ద్భీమనృపాధమో నరపశు ర్మాతుస్స పత్నీపతి
ర్హంతా భ్రాతృవరస్య భోజనవిధౌ భీమేన సంస్పర్ధతే
ఆకాశగ్రసన ప్రయాసనిరత శ్రీరుద్రదేవేన య
త్స్పర్ధావర్ధిత గర్వపర్వతమహాశృంగాగ్ర మారోహతి॥ ౨౧.

[ద. శై. 39_44 ప.]

అర్థము:—ఆ రీతిగానే, మనుష్యుఁడనెడి మృగమైన వాఁడును, సవతి తల్లికిఁ బెనిమిటి యైన వాఁడును, భోజనకాలమందు సోదరునిఁ జంపిన వాఁడును, నగు భీమరాజను నీచుఁడు, ఆకాశమును మ్రింగివేయు టనెడి కష్టమం దాసక్తి గల వాఁడై, ఎవనితోడి స్పర్ధచేత వృద్ధి పొందింపఁబడిన గర్వ మనెడి పర్వతముయొక్క కొమ్మకొన భాగము నధిరోహించుచున్నాఁడో అట్టి భయంకరుఁడైన రుద్రదేవునితో స్పర్ధ (పోటీ) ను బెట్టుకొనుచు న్నాఁడు.

శ్రుత్వా భీమనృపస్య రాజ్యవిభవం చారైశ్చ దుశ్చేష్టితం,
శ్రీమద్రుద్ర నరేశ్వరోఽథ విజయప్రారంభ సంభారభాక్,
జాతోఽజాతరిపుస్సమగ్రపృతనా మేలాపనే యో‡జితః
సద్యస్సజ్జబలాన్వితః ప్రముదిత శ్రీశ్శ్రమం శ్రియై నిర్గతః॥ ౨౨.
[ద. వై. 45_48 ; తూ. వై 1_2]

అర్థము :— చారులచేత భీమరాజు రాజవైభవమును, అతని దుశ్చేష్టయును విని, అనంతరము విజయప్రారంభమునకుఁ గావలసిన సామగ్రి కలవాఁడును, అజాతశత్రువయిన వాఁడును, సంపూర్ణమగు సేనను సమకూర్చుకొనుట యందు నేర్పాటు గావించుకొనిన వాఁడును, అప్పటికప్పుడు సిద్ధమైన సేనతోఁ గూడికొన్నవాఁడును, సంతోషము కలవాఁడును నగు రుద్రదేవరాజు వెంటనే సంపత్తుకొఱకు బయలుదేరెను.

యస్యోద్యద్విజయ ప్రయాణసమయే గంభీరభేరీభవ
ద్భాంకారోద్భవ సంభ్రమవ్యతికర వ్యాజృంభణోద్వేగతః
భ్రశ్యంత్యభ్రచయాశ్చలన్త్యవనయో భ్రామ్యంత్యమీభూధరాః
కూర్మః క్రామ్యతి,* ముహ్యతిద్విరసనః, కుంఠన్తి ♦ దిక్కుంజరాః
[తూ. వై 2_5 ప.]

‡ ఇక్కడకు ద. వైపు పూర్తియైనది.

* 'క్రామ్యతి' లో 'కా' క్రింద క్రావడి తాటిమీద సరిగా లేదు. సావత్తువలె గాన వచ్చుచున్నది.

♦ తాటిమీద నిక్లే యున్నది. (న్తి) అని.

అర్థము :—ఎవని (ఏ రుద్ర రాజుయొక్క) యుద్యమించుచున్న విజయమునకై పోవు సమయమందు గొప్ప ఢంకాలనుండి పుట్టినధ్వని వలన గలిగిన తొందరపాటుతో గలిసికొనుటచేత నైన విజృంభణముయొక్క భయమునకు, మేఘసమూహములు జారిపడుచున్నవో, లోకములు కదలి పోవుచున్నవో, ఈ కులపర్వతములు తిరుగుడు వడుచున్నవో, ఆదికూర్మము తొలగిపోవుచున్నదియో, ఆదిశేషుఁడు మూర్ఛపోవు చున్నాడో, దిగ్గజములు క్రుంగిపోవుచున్నవో (ఈ శ్లోకమును ౨౧ వ శ్లోకముతో అన్వయించుకొనవలెను.)

స్రగ్ధరావృత్తము

క్రోశా న్గేహాన్వముంచన్పథి కరితురగాన్బాంధవా నర్థమార్గే
దుర్గే ష్వంతః పురాణి ప్రతిరవచకితా రుద్రదేవస్య భీత్యా
య స్యోద్యోగే ప్రభమంత స్సమసమయసమారంభగంభీరభేరీ
భాంకారాకీర్ణ కర్ణజ్వరభరతరలాః ప్రేక్షితాశాః క్షితీశాః॥ ౨౮.

[తూ. పై 6–9 ప.]

అర్థము :—ఎవని ప్రయాణమునందు, శత్రురాజులు ప్రళయకాలపు టారంభమునందలి గొప్ప ఢంకాల చప్పుళ్లచేత వ్యాప్తమైన కర్ణజ్వరముయొక్క భారముచేత జలించినవారయి తిరుగుడు వడుచున్నారో ఆరుద్రదేవుని భయముచేతనే, ధనములను నింట్లయందును, మార్గమధ్యమున నేనుగులను గుఱ్ఱములను బంధువులను, దుర్గములం దంతఃపుర స్త్రీలను, విడచిపెట్టి ప్రతిధ్వనుల చప్పుళ్లకు జడిసినవారై దిక్కులు సూచిరి. (అన్ని దిక్కులకుఁ బారిపోయిరనుట)

The Shrine of Vasudevara mentioned in the inscription of Thousand Pillared Temple



వేయి స్తంభాలగుడి

శాసనములోఁ జెప్పఁబడిన వాసుదేవర గుడి ద్వారబంధము

ఉత్తరపు వైపు.

వసంతతిలకా

గత్వా జవాత్త్రిచతురాణి పదాని రాజా
సస్యస్య ఖండన మివ ప్రథ మాహుతిం వా
భ్రూభంగవీక్షణ వివర్ధితకోప వహ్నౌ
య ద్వర్ధమాన నగరీం ప్రథమం జుహోవ ౨౫.
[తూ. వై 9_12ప.]

అర్థము :—(రుద్రదేవ) రాజు, మూఁడు నాలుఁగడుగులు పోయి, గడ్డిపరకను వలె లేదా మొదటియుద్ధను (బలిని) వలెను కనుబొమలు ముడుచుటతోడి చూపులచేత వృద్ధి పొందింపఁబడిన కోపాగ్నియందు వర్ధమాన నగరమును నది యేది కలదో (దానిని) మొదట వ్రేల్చివైచెను.

వసంతతిలకా

య స్యాక్షివీక్షణ భయా చ్చకిత స్స భీమో
దుర్యోధనస్య నృప తే రివ విహ్వలాంగః,
స్వభ్రాతృమాతృవనితాసహిత స్స మగ్ర లక్ష్మీం
విహాయ వన మేవ యయౌ విలజ్జః॥_౨౬_॥
[తూ. వై 12_15 ప]

* ఈశ్లోకమునకు ఫ్లీటువ్రాసిన యర్థమునే గ్రహించినాము. (దుర్యోధనస్య నృపతేరివ) యన్నదానికి పండితులెవరైన యింతకన్న మంచియర్థమున్న చెప్పిన బాగుండును.

అర్థము :—ఎవని (ఏరుద్రరాజుయొక్క) చూపులవలని భయము నుండి చలించిన భీమరాజు, దుర్యోధనుని చూపులవలన (పాండవ)భీముఁడు వలెనే వశముతప్పిన శరీరము కలవాఁడు (అయి) సంపూర్ణమైన సంపత్తు నంతయు విడచి తన సోదరులతోను, తల్లితోను, పెండ్లాములతోను, కలిసి యడవికి లేచిపోయెనో. (ముందుశ్లోకముతో అన్వయము)

వసంతతిలక.

తత్పృష్ఠతోఽను జగామ దదాహ రాజా
చోడోదయస్య నగరీ మగరీయసీం తాం
లంకా మి వామరపురీసదృశీం మృగాక్షీ
శ్రేణీవిలాస లలితా మివ చాంజనేయః॥౨౭॥

[తూ. వై. 15_17]

అర్థము :—రాజు (అరుద్రరాజు) ఉదయచోడుని యొక్క గొప్పదైన పట్టణమును ఆంజనేయు లమరావతి వంటిదియు, విలాసినుల సమూహముయొక్క క్రీడలచే నందమైనదియు నగు లంకాపట్టణమును వలెనే కాల్చివేసి యతనిని వెంటాడెను.

శ్లో. లులావ చ వనం తస్య, దుర్గ మర్గళ విభ్రమం
తడాగ మకరో త్తత్ర, పురమధ్యేఽద్భుతం మహత్॥౨౮.

అర్థము :—వెండియు, గడియమ్రానులచేఁ (ప్రతిబంధములచే) భ్రాంతికొలుపు నతనిదుర్గమును వనమును భేదించివైచెను. అక్కడ పట్టణమధ్యమమున నొక గొప్పవింత యొనగూర్చు తటాకమును చేసెను. (కట్టించెను)

కందూరో † దయచోడవంశ విలసత్ క్షీరాబ్ధిగర్భోద్భవ
త్పద్మాకాశ్రయరుద్రదేవ నృపతేః కిం వర్ణ్యతే విక్రమః
క్షుద్రక్షాత్రకులోన్నతి క్షయకృత స్సర్వావనిశ్రీభృతో
రామస్యేవ కుఠారఖండిత రిపువ్రాతస్య పృథ్వీపతేః॥ ౨౯॥
[తూ. వై 18_20 ప.]

అర్థము :—గండ్రగొడ్డలిచే నరకఁబడిన శత్రుసంఘము కల పరశురామునివలెనే, నీచరాజవంశముల యభివృద్ధిని క్షీణింపఁజేసినట్టియు, సమస్తమైన భూమండలము నందలి లక్ష్మిని భరించినట్టియు, గందూరూదయచోడుని వంశమందుఁ బ్రకాశించుచున్న పాలసముద్రమునఁ బుట్టిన పద్మాపతికి నాశ్రయభూతుఁడయి నట్టియు శ్రీ రుద్రదేవరాజు యొక్క విక్రమమేమని వర్ణింపఁబడును.

రంగత్తుంగతురం * గపుంగవ ఖురక్షుణ్ణాం జగన్మండలం,
జ్యోత్స్నోల్లాసి సదాతపత్రనికరవ్యాప్తం నభోమండలం,
పూర్ణేందూత్కరచారు చామరచయైర్దిఙ్మండలం సంభృతం
దృష్ట్వాసైన్యవినిర్గమం, నరపతేః ప్రాదుర్దువు ♦శ్ఛత్రవః॥
[తూ. వై. ప. 20_22]

---

† 'కందూరు' అను పేరయినప్పుడిక్కడ సంధి తప్పు. ఇది లేఖకప్రమాదము కానోపును.

* తురంగ అనుచోట తాళిమీద తురగం అని పడినది. పాఠపాటు.

♦ ప్రాదుర్ద్రుమ అని యున్నట్లు గానవచ్చును.

అర్థము :—చలించుచున్న యెత్తైన యశ్వశ్రేష్ఠముల డెక్కలచేతన లగఁద్రొక్కఁబడిన భూమండలము కలిగినట్టియు, వెన్నెలచే శోభగాం చునట్టియు, ఎల్లప్పుడు గొడుగుల పంక్తులచే నావరింపఁబడిన యాకాశమం డలము కలిగినట్టియు, బాల్యచంద్రునివలె యతిశయమైన సుందరములగు చామరసమూహములచే నిండిన దిక్కులు గలదియును నగు రుద్రదేవరాజు సైన్యప్రయాణమును జూచి శత్రువులు పలాయితులయిరి.

కాంచీమండల వింధ్యమధ్యనిలయా భీమాదయః పార్థివా
యస్య శ్రోత్రపథం గతా అహరహ శ్శ్రీ రుద్రదేవస్య తే,
దృష్ట్వైవ*వానిమిషాభభూవు రమరీ వర్గాన్సమర్త్యాశ్చిరం,
ప్రత్యావృత్త్యతమేవ రుద్రనృపతిం ప్రాప్తాశ్శరణ్యార్థినః॥
[తూ. సై. 22–25 ప.]

అర్థము :—కాంచీమండలమునకును, వింధ్యపర్వతమునకును మధ్య ప్రదేశము నివాసము గల భీముడు మొదలయిన రాజులు ప్రతిదిన మే రుద్ర దేవుని చెవిమార్గమున బడిన వారయిరో (ఏరాజులగూర్చి రుద్రదేవుఁడు వినుచుండెనో అనుట) వారలా రుద్రదేవుని చూచినంత మాత్రముచేత నే దేవతలయిపోయిరి. దేవతాసమూహములు మర్త్యులతోఁగూడి (యీలోక మునకు) చిరకాలమునకు తిరిగి వచ్చి శరణ్యుల గోరుచున్నవారయి యత నినే (శరణు) పొందిరి.

---

* దృష్ట్వైవా అని సవరించిన సరిగా నుండుననితోఁచుటచే నట్లొన రించినాము. శాసనమందు సత్వపుగుర్తు భాగము (ు) క్రింద లేదు. అప్పుడు దృష్ట్వేవా అని చదువ వలసి వచ్చును.

రుద్రం స్తౌమి నరేశ్వరం బుధశతానేకం శ్రియో భాజనం
కృత్వా యస్య కదాపి చేతసి మదాశంకా న సంక్రామతి;
ఏకం శ్రీపురుషోత్తమం కలకలైః కృత్వా శ్రియో భాజనం
వీచీనాం కురుతేఽధునాపి వసుధా ముజ్జాగరాం సాగరః॥

[తూ. వై. 25—27 ప.]

అర్థము :—ఏకైశ్వర్యసంపన్నుడైన విష్ణువును లక్ష్మీపాత్రునిగాఁ జేసి, అలల యొక్క కలకల ధ్వనులతో ఇప్పటికిని సాగరుఁడు (సముద్రుఁడు) భూమిని మేల్కొన్న దానినిగాఁ జేయుచున్నాడు. (కాని,) వందలకొలది పండితుల ననేకులను ఐశ్వర్యసంపన్నులగాఁ జేసియు, ఎవని మనంబునందు నెప్పటికి 'నేనంతపని చేసితి నను' అహంభావము ప్రవేశింపదో ఆ రుద్రభూపతిని స్తోత్రము చేయుచున్నాను.

న్యగ్భూతీకృతరాజహంసనికరః పద్మైకసద్మైకాశ్రయః
శ్రీరుద్రశ్చతురాననో బుధవరానందైకహేతుర్భృశం,
నానాశాస్త్రవిచారణైకచతురో బ్రాహ్మీవిలాసాశ్రయః
కల్పాక్షప్రగతిః క్షితావిహశతానందస్స్వ*యం♦ పార్థివః॥

[తూ. వై. 27—30 ప.]

N. B:—రుద్రుని అనగా శివునిపరముగాను అర్థము చెప్పవచ్చును.

* నందస్స్వయం అనుచోట ప్రతిమీాద ద తరువాత విసర్గములేదు. 'స' క్రింద సావత్తు లేదు.

♦ ఉన్నచోట ప్రతిమీాద 'స్వ' తరువాత పడినది.

అర్థము :—తిరస్కరింపఁబడిన రాజశ్రేష్ఠులు కలవాఁడును (క్రించుగాఁ జేయఁబడిన రాజహంసలు కలవాఁడును అని బ్రహ్మపరముగా) బ్రహ్మలకు ముఖ్యమైన యాశ్రయమైన వాఁడును, (చతుర్ముఖబ్రహ్మ, కశ్యప ప్రజాపతి మొదలగు నవబ్రహ్మల కాశ్రయుఁడైనవాఁ డనుట ప్రసిద్ధి) శ్రీ రుద్రదేవరాజు పండితశ్రేష్ఠులకు మిక్కిలి ముఖ్యమైన యానందకారణమై చతుర్ముఖ బ్రహ్మయై (శ్రేష్ఠులైన దేవతలకు .....ఆనందకారణమై) అనేక శాస్త్రచర్చలయందు ముఖ్యమైన నైపుణ్యము కలవాడును (బ్రహ్మ కూడ నట్టివాఁడే), వాఙ్మయమునకు సంబంధించిన వినోదములకు (సరస్వతి యొక్క వేడుకలకు) స్థానమైన వాఁడును, కల్పమంత దీర్ఘకాల మునికి గలవాఁడును నై, యీ లోకమునఁ గేవలము శతానందుఁడే (యయి) బరఁగుచున్నాఁడు.

సత్యాసక్తమనా, నిరస్తనరక క్లేశశ్చ, లక్ష్మ్యాశ్రయః,
పృథ్వీభృ ద్య దనంతభోగనిలయః శశ్వద్ద్విజేంద్ర ప్రియః,
దుష్టారిష్టవిమర్దన, స్సుమనసా మభ్యర్థితార్థప్రదో,
గోత్రప్రోద్ధరణ, స్సుదర్శనకరో, రుద్రస్స్వయం కేశవః॥౩౮.

[తూ. వై. 30—32 ప.]

అర్థము :—సత్యమునందాసక్తిగల మనస్సుగలవాఁడును, (సత్యభామయందు మక్కువగలవాఁడని కేశవపరముగా) పోఁగొట్టఁబడిన నరకమందలి బాధలుకలవాడును, (పోగొట్టఁబడిన నరకాసురుని బాధలుకలవాడును) సంపత్తునకు స్థానమైనవాడును, (లక్ష్మికి ఆశ్రయభూతుఁడును), రాజుల యొక్క మేరలేని సౌఖ్యమున కునికిపట్టయినవాఁడునుఁ (భూమిని ధరించు శేషుని పడగలు నిలయముగా గల వాఁడును,) సంతతము బ్రాహ్మణోత్త

ములకు నిష్ఠుఁడైన వాఁడును, (గరుత్మంతునికి ప్రియుఁడును), చెడు కష్ట ములను, బోఁగొట్టువాడును (మర్గార్గుఁడైన అరిష్టరాక్షసుని మర్దించిన వాడును) మంచి మనస్సుగలవారిచే కోరఁబడిన కోరికల నిచ్చువాఁడును (దేవతలచేఁ గోరఁబడిన కోరికలిచ్చువాఁడును) వంశోద్ధారకుఁడును (గోవ ర్ధనగిరి నెత్తినవాఁడును) మంచి (వారి) దర్శనము చేయువాడును (సుదర్శ నము చేతియందు కలవాఁడును) నగు రుద్రదేవుఁడు స్వయముగా విష్ణువే.

మాలినీ వృత్తము

అనమసమర సంగోత్తుం♦గ మాతంగకుం*భ
స్థలవిగళి తముక్తాహార భారాభిరామః ;
భవభవభయభఙ్క్తా భామినీ భవ్యనేత్రో
త్పలదలచయ భూష శ్శోభతే రుద్రదేవః ॥౩౫.

[తూ. శై. 33—34 ప.]

అర్థము:—సాటిలేని యుద్ధమందు దగులొక్కనిన యెత్తగు నేను గుల కుంభస్థలములనుండి జారుచున్న ముత్యాలహారముల యొక్క బరువు చేత మనోహరమైన వాఁడును, జన్మమువలనఁ గలుగు భయమును భంగము చేయువాఁడును, స్త్రీలయొక్క శోభాయుక్తమైన కన్నులనెడి యుత్పల ములయొక్క రేకల సమూహములే యలంకారముగా గలవాఁడునునగు రుద్రదేవుఁడు శోభగాంచుచున్నాఁడు.

♦, * ఈస్థలములందున్న సున్నలు తాతిమీద వ్రాయుట మరచి నాఁడు లేఖకుఁడు.

వసంతతిలకా

అస్మిన్ప్రశాసతి మహీం భువి రుద్రదేవే
రా*జాభిధా శశిని, నైవ నరోత్తమేషు ;
ఈశత్వమిందుతిలకే, న ధనాధిపేషు ;
తేజస్వితా దినకరే, న చ శాత్రవేషు. ॥౩౬.

[తూ. సై. 34—36 ప.]

అర్థము:—ఈలోకము నందు రుద్రదేవుఁడు భూమినిఁ బాలించు చుండగా రాజను పేరు చంద్రుని యందే; (కాని) మానవోత్తములందు కాదు (వర్తింపదు) ఈశత్వము శివునియందే (కాని) ధనాధిపతులందు కాదు; తేజస్సు గలిగియుండుట సూర్యునియందే కాని శత్రురాజులందు కాదు.

వసంతతిలకా

కేశగ్రహాస్ఫురత సంగర సంభ్రమేషు;
దండగ్రహో యతిషు, నైవ జనోత్కరేషు ;
శాస్త్రే వివాదకథనం, వ్యవహారజన్మో ;
న క్వాపి దుష్టమథనం, మథనం త్వరణ్యామ్ ॥౩౭.

[తూ. సై. 33—38 పం.]

అర్థము:—జుట్టు పట్టుకొనుట రతియుద్ధమందలి తొట్రుపాటులందును ; దండము (కఱ్ఱ) పట్టుట యతులయందే. జనసమూహములయందు కాదు. దెబ్బలాటఁగూర్చి చెప్పునది శాస్త్ర చర్చలయందే కాని వ్యవహారములకు సంబంధించి కాదు. దుష్టుల నెప్పుడు మథించు (నవసరము) టలేదు. మథించు టనునది అరణియందు (మాత్రమే.)

---

* జా పు తలకట్టు దీర్ఘము లేదు, (ఊహితపాఠము.)

దానం దైన్యపరాభవావధి, రిపుచ్ఛేదావధి ర్విక్రమ
శ్చాతుర్యం చతురాననావధి, గుణగ్రామ స్త్వసంఖ్యావధిః,
తేజో భాస్కరతాపనావధిః; యశో రాశి స్తు రుద్రస్య య
స్త్రైలోక్యక్రమణావధి; ర్నిరవధి ర్ధర్మో మతిశ్శోభతే॥ ౩౨.

[తూ. వై. 38–40]

అర్థము :—రుద్రదేవ మహారాజుయొక్క దానము (దీనుల) దైన్యము పోగొట్టువరకే; పరాక్రమము శత్రుచ్ఛేదనమగువఱకును. నేర్పు బ్రహ్మ పర్యంతము. గుణములసమూహము లెక్కపెట్టలేనంతవఱకును. తేజస్సు సూర్యునికాంతి వ్యాపించునంతవఱకు. కీర్తి యేదయితేకలదో (అది) మూడులోకములు దాటువఱకును; ధర్మబుద్ధి మేరలేనిదయి శోభించుచుండును.

ప్రాప్తాశోఽపి, మహత్తరోఽపి, మహతా
మేకాశ్రయోఽపి, శ్రియో
జన్మస్థానమపి, ప్రసన్నహృదపి,
త్వం రత్నధామాపిసన్
పీతః కుంభసముద్భవేన, జలధే
క్షార స్సముద్రో యతో
నైవం రుద్రనరేశ్వరోఽయ మమునా
స్పర్ధాం వృథా మాకృథాః॥ ౩౩.

[తూ. వై. ప. 41–43]

అర్థము :—ఓ సముద్రమా! దిక్కులను పొందినదానవైనప్పటికిని గొప్పదానవయినప్పటికిని. గొప్పవారికి ముఖ్యమైన యాశ్రయమైనదానవయినప్పటికిని. సుముఖమైన మనస్సుగలదానవైనప్పటికిని నీవు రత్నముల కాకరమవైనప్పటికిని అగస్త్యునిచే (కుండలోనుండి పుట్టినవానిచే) త్రాగఁబడిన దానవే. ఉప్పసముద్రమవే. ఈ రుద్రనరేశ్వరుఁ డట్లుకాఁడు. అనగా (సముద్రములోగల లోపముగలవాడు కాఁడనుట) ఇతనితో వృథాగా స్పర్థపెట్టుకొనకుము.

ఔదార్యంసురశాఖినశ్శిఖరిణ స్స్వర్ణాకృతేర్గౌరవం,
ధైర్యందాశరథేర్బలంపురభిదో గాంభీర్యమంభోనిధే
స్సౌందర్యంమకరధ్వజాత్సురగురో ర్విద్యారతింకౌతుకా
దాదాయాబ్జసముద్భవేనరచితం శ్రీరుద్రదేవో ధ్రువం॥౮౦

[తూ. పై. ప. 48–46]

అర్థము :—కల్పవృక్షమునుండి యుదార స్వభావమును, బంగారు రూపముగల పర్వతమునుండి (మేఱువునుండియనుట) గురుత్వమును, రామునినుండి ధైర్యమును, ఇంద్రునినుండి బలమును, సముద్రమునుండి గాంభీర్యమును, మన్మథునినుండి యందమును, దేవతలగురువువలన (బృహస్పతినుండి) విద్యాసక్తియును, గోరికయుండుటవలన (గోరికతో) దెచ్చి పద్మసంభవుడు (నిచే రుద్రదేవుఁడు చేయబడుట) రుద్రదేవుని సృష్టించుట నిశ్చయము.

స్ఫాయత్కైరవ, తీ*ందురంబుజపతి స్స్పష్టాంబుజత్యంబరం
లోలంనీలసరోజతి, స్ఫుటయశో దుగ్ధోదధేసంప్రతి, [య
జ్యోత్స్నింపిస్ఫుటబుద్బుదంతి, హరితః కూలంతి, లోకాస్త్ర
శ్చంచద్వీచిచయంతియస్యజయతి శ్రీరుద్రదేవోఽద్భుతం॥
॥ ౪౧ ॥ [తూ. చై. 46—48 ప.]

అర్థము :—ఎవని స్పష్టమైన యశస్సనెడి సముద్రమం దిప్పుడు చంద్రుడు ప్రకాశించుచున్న కలువపువ్వగుచున్నాడో, సూర్యుడు పద్మమగుచున్నాడో ఆకాశము చలించుచున్న నల్లతామరయగుచున్నదో, నక్షత్రములు బాగుగా నేర్పడిన బుడగలగుచున్నవో, దిక్కులొడ్డులగుచున్నవో, మూడు లోకములు కదలుచున్న యలలగుచున్నవో, ఆరుద్రదేవుడద్భుతముగా జయముగాంచుచున్నాడు.

పాదన్యాసశిలా శ్శిరాంసి సమరే
కృత్తాని ఖడ్గేన య
చ్ఛత్రూణాం పతితాని మాంసవిలస
త్వం కేఽథశం కేహ్యాహాం ;
రక్తస్రోతసి రుద్రదేవజయినో
నృత్యత్కబంధాః ప్లవా
అయాంత్యా విజయశ్రియ శ్చ సవిధం
కీర్తేః ప్రయాంత్యాదిశః॥ ౪౨.
[తూ. చై 49_51 ప.]

---

* కైరవతి=కైరవమివాచరతి
సూ : ఆచారార్థమందు క్విప్.

అర్థము :—జయశాలియైన రుద్రదేవుని సమీపమునకు వచ్చుచున్నట్టియు దిక్కులకుఁ బోవుచున్నట్టియు విజయలక్ష్మి యొక్క కీర్తికి, యుద్ధమందుఁ గత్తితో నరకఁబడి, మాంసము తోడ నొప్పుచున్న బురదయందు రాలిపడిన తలలు పాదము లుంచుకొనెడి రాళ్లుగాను (దాటిమెట్లనుట), అటు పిమ్మట రక్తప్రవాహములందు నాట్యము చేయుచున్న (తేలియాడుచున్న) మొండెములు పడవలుగాను, నే నూహించుచున్నాను.

తస్యాస్తేఽనుమకొండ మనామనగరీ శ్రీరాజధానీవ యా
యత్రోద్యత్సదఖండ ఖండపరశు* వ్యాజృంభణోజ్జృంభితా
కందర్పస్య పురీవ సా రతిమతీ శృంగారభావాన్వితా
మాహేంద్రీవ చజిష్ణు, విష్ణుసహితా రంభావిలాసోర్జితా. ౪౩

[తూ. పై 51-54 ప.]

అర్థము :—కుబేరుని పట్టణమువలె నెచ్చోట విక్రమించుచు, పెద్దముక్కలుగాఁ జేయు నెవని గండ్రగొడ్డలి యొక్క వ్యాప్తిచే నేది ప్రకాశించుచున్నదో (ఎవనిపట్టణము సంపూర్ణుఁడైన శివునియొక్క తాండవముతో బ్రకాశించు చున్నదో అని యర్థాంతరము), మన్మథుని పట్టణమువలె శృంగారభావములతోఁ గూడియున్నదై, సుఖము నాస్వాదించునదియో (రతీదేవి కలదో), ఇంద్రుని పట్టణమువలె జయకాంక్షగల జయశీలియైన భూమీశునితో గూడియున్నదో (ఇంద్రోపేంద్రులతోఁ గూడికొన్నదో), అరఁటి చెట్లనెడు వేడుక వస్తువులతో బ్రకాశించుచున్నదియో (రంభయొక్క వేడుకలతో నొప్పుచున్నదో) ఆ యనుమకొండ పట్టణమతనికి (రుద్రదేవునికి) గలదు (రాజధానిగా).

* 'ఖండపరశు' అనగా శివుఁడని యర్థము కలదు.

వసంతతిలక

యత్ర స్త్రియో మకరకేతన రాజధాన్యా
ఆనీలనీరజపలాశదృశః కృశాంగ్యః ;
త్రైలోక్యసుందర దృశాం తిలకాయమానా
ఆపీనతుంగ కుచకుంభ భరాలసాంగ్యః॥ ౭౭.

[తూ. వై. 54—60 ప.]

అర్థము :—ఎచ్చోట స్త్రీలు మన్మథుని ముఖ్యపట్టణములో, అంతటను నల్లనైన నల్లకలువ పత్రములవంటి చూపులుగలవారలో, సన్నని నడుముకలవారలో. మూడు లోకములయొక్క చక్కని చూపులుగలవారలకు (సౌందర్యవతులకు) చుక్క బొట్టువంటి వారలో బాగుగా బలిసినవియు నెత్తైనవియునగు స్తనములనెడి కుండలయొక్క బరువులచే సుక్కిన యవ్వనములుగల వారలో.

వసంతతిలక

యత్రద్విజేంద్రభవనేషు నివార్యమాణాః
కీరాః పఠంతి పటవో వటుభి స్సమేతాః
సర్వాంగసంగత సమస్తవిచార చారు
చారిత్రచర్చిత పదక్రమయుక్తవేదాన్॥ ౭౮.

[తూ. వై. 56—58 ప.]

అర్థము :—ఎచ్చోట బ్రాహ్మణశ్రేష్ఠుల యిండ్లయందు, నివారింపఁబడినప్పటికిని జారుకైన చిలుకలు బ్రహ్మచారులతోఁగూడి, షడంగములతోఁ గలిసియున్న సమస్త చింతనలవలన సొంపైన యితిహాసములతో జర్చింపఁబడిన పదము, క్రమము మొదలగు వేదములను జదువుచున్నవో (అయ్యది మణికొండ యతనికి రాజధానియని యన్వయము.)

వసంతతిలకా

వేశ్యాగృహేషు సురతోత్సవ జాతజేష్టా
శబ్దానుకారి శుకశాబకలోరుశబ్దాః,
సర్వాదిశో ముఖరయంతి దివావిటానాం
కందర్పదర్ప తరలార్ణవ పూర్ణచంద్రాః ॥౪౬.

[తూ. సై. 58—60 ప.]

అర్థము :—వేశ్యల యిండ్లయందు విటుల సురతక్రీడలందు బుట్టిన చేష్టలయొక్క ధ్వనుల ననుకరించు చిలుక పిల్లలయొక్క కలకల మనెడి గొప్పధ్వనులు, పగటియందు గందర్ప దర్పము నెడి చలించుచున్న సముద్రమునకు బూర్ణచంద్రులు కలవై సమస్తదిక్కులను ధ్వనింపఁ జేయుచున్నవి. (రాత్రులు విటులు మాట్లాడు మాటలు, పగలు చిలుకపిల్ల లుచ్చరించుటచే మన్మథ వికారమున కంతట నుద్దీపన కారణములగుచున్నవని తాత్పర్యము.)

నాతిక్రామతి వైష్ణవంపదమితి ద్యాం గాం రితి క్ష్మామిమాం
పాదైః స్పృక్ష్యతి నో తురంగమచయశ్శ్రీరుద్రదేవస్యయః*;
సర్వాశాఃపరిపూరయ న్విజయతే స్పృత్యేన సంభీషయం
చ్ఛ♦త్రూన్యుద్ధమహీతలే ప్రతిదినంవిద్రావయన్మారయన్

[తూ. సై. 60—61 ఉ. సై. 1—3 ప.]

అర్థము :—శ్రీరుద్రదేవ నరపతియొక్క యే గుఱ్ఱములగుంపు, విష్ణుపాదమని యాకాశమును దాటదో, గోవని భూమిని పాదములతో

---

* ఇక్కడనుండి తూర్పువైపు 61 వ పంక్తితోఁ బూర్తియైనది.

♦ శ్ఛత్రూన్ అని డాక్టరు ఫ్లీటు సవరించినాఁడు.

స్ఫురితపద్రోయది (గుఱ్ఱముల సమూహము) అన్ని దిక్కులను వ్యాపించుచు యుద్ధభూమియందు ప్రవేశించినను శత్రువులను నాట్యము చేయ పెట్టుచును, జంపుచును. జయము గాంచుచున్నది.

మాలిని

అతిరమణశరీరా యే చ నీచస్వరాఢ్యా
స్సకలతురగ శాస్త్రోద్భాసి సల్లక్షణాఢ్యాః;
జవభరభరితాంగా స్సత్వసంపన్నగాత్రా
అతిచిరతరజీవాః పంచధారా స్తురంగాః॥ ౮౮.

[ఉ. వై. 4—6 ప.]

అర్థము :—ఏవి మిక్కిలి యందమైన శరీరములుగలవియో, సన్నని కంఠస్వరముతో గూడికొన్నవియో, సమస్తాశ్వశాస్త్రలక్షణములకు దగు సులక్షణములతో గూడియున్నవో, వేగభారమును వహించిన యవయవములుగలవియో, బలసమృద్ధిగల శరీరములుగలవియో. మిక్కిలి చాల కాలమువరకుండు జీవముకలవియో, (యవి) పంచధారలనెడి యశ్వవిశేషములు (అయియున్నవి.)

మందాక్రాంతా

రాజ్యం ప్రాజ్యం* లవణజలధే స్తీరపర్యన్తమస్య
శ్రీశైలాంతాం ప్రచరతి సదా దక్షిణాశాం సమగ్రాం
ప్రాతీచ్యాన్తా కటకనికటస్థాయినీ రాజ్యలక్ష్మీః
కౌబేర్యాశాతటవిలసితే మాల్యవన్తం ప్రదేశే॥ ౮౯.

[ఉ. వై. 7—11 ప.]

---

* 'ప్రాజ్యం' అని తాతిమీద స్పష్టముగానున్నది. 'ప్రాచ్యాం' అనియుండిన బాగుండును. లేఖక ప్రమాదమేమైన జరిగియుండునా? ప్రాజ్యం' అన్నను నర్థములో దోషముండదు.

అర్థము :—ఇతని గొప్పదైన రాజ్యము, సముద్రపు టొడ్డువరకును, శ్రీశైల పర్వతమంతమందుగల దక్షిణదిక్కు నంతటిని (కిని) ఎల్లప్పుడు వ్యాపించుచున్నది. (ఇతని) రాజ్యలక్ష్మి పడమటి దిక్కు మేరగాఁగల (కళ్యాణ) కటకము సమీపమున నిలిచియుండునదియై, యుత్తరపు దిక్కు నొడ్డునందున్న భాగమందు మాల్యవంతము వఱకు సంచరించుచున్నది.

రథోద్ధతా


అర్చనార్థ మిహాదత్తవాన్మహా
న్మద్దిచెలువుల నామఖేటకం,
శ్రీమహేశ రవిశౌరిణాస్థిరం
రుద్రదేవ నృపతి ర్మత స్సతాం॥ ౫౦.

[ఉ. శై. 11–12 ప.]

అర్థము :—ఈలోకమున సజ్జనుల కిష్టుఁడైన రుద్రభూపతి శ్రీమహేశ్వరుడు, సూర్యుడు, విష్ణువు ఉండు నంత కాలము స్థిరముగా (నుండు నట్లు) మద్దిచెలువులయను పేరుగల గ్రామమును పూజకొఱకు దానము చేసికొన్న వాఁడాయెను.

సంపూర్ణము.

The eastern shrine of Soorya Devara
Thousand Pillared Temple.



వేయిస్తంభాలగుడి

శాసనములోఁ బేర్కొనఁబడిన సూర్యదేవర గుడిద్వార

బంధము

వే. గు. శా.

అనుబంధము, అనుక్రమణిక, శుద్ధపత్రము.

వేయిస్తంభాల గుడి శాసనము

అ ను బం ధ ము

౧

మాడిరెడ్డి కుంటశాసనము (చూ:—వే. గు. శా. పుట 19)

1. రడ్డికుంటభక్త్యా * ... ...
2. ధమ్మ్ర (ర్మ) ప్రతిపాలనార్థ (ర్థ) ం [॥] యో రా
3. మె (మే) శ్వరపండి తో (తోం) య మితి దిగ్వ్యా
4. ప్త్రా (ప్తో) యశః (శ) శ్చంద్రికాజాలైర్యో (యో) గు
5. ణరత్నరోహణగిరి మ్మా (మా) హె (హే) శ్వర
6. గ్రామణీః ఎ (ఏ) తె (తే) షాం సురసద్మనాం చ
7. కృతవాన్ పుంజం ఘృణా తత్పరో [।]
8. దాతాన్నం వికలార్త్ర (ర్త) దీనముని
9. విప్రె (ప్రే) భ్య స్తపా (పో) విశ్రుతః॥ కృత్వా సై
10. జనపల్యాః శివపురనామ త్రిపు
11. రుషతి (తీ) ర్థ (ర్థ) స్య [।] దత్తం యస్య భక్త్యాత్రి
12. భువనమల్లావని (నీ) శజనకె (కే) ః॥ వె (వే)
13. త్తా యో లకులె (లే) శ్వరాగమమహా
14. సిద్ధాన్తసారామృతం [।] యె (యే) నాస్యాః ప్ర
15. కటి (టీ) కృతో (తో) వసుమతో ధమ్మ్ర (ర్మ) శ్చ
16. శిస్యా (ష్యో) త్తమః [।] శిష్యో (ష్యోం) సౌ చలమ
17. ర్తి (ర్తి) గండనృపతిః ప్రా (ప్రో) లావని (నీ) వ
18. ల్లభః [।] స్తంభం స్థాపితవాన్
19. స్వ కి (కీ) ర్తి (ర్తి) విమల స్తంభాయితం

---

* ఇటుతరువాత, ఱాయి ఏటవాలుగా విఱిగిపోయినందున అక్షరములు పోయినవి.

20. శాశ్వతం॥ స్వదత్తాం పరదత్తాం
21. వా యో హరె (రే) త వసుంధరాం
22. షష్టిర్వ్వర్ష (ర్ష) షా (షో) సహస్రాణి వి
23. ష్ఠాయాం జాయతె (తే) క్రి (క్రి) మిః॥ శ్రీ
24. పిడిచె (చే) టిప్రభుణా గణ
25. పతిరాజపుత్రె (త్రే) ణ ప్రొ (ప్రో) ల
26. మరాజేన లిఖితం॥

షరా :—ఈ శాసనములోని విషయములు శ్రీ రామేశ్వరదీక్షితునికి సంబంధించినవి కలవు. చరిత్రపరిశోధకులు గమనింపదగినవియు నపూర్వములను గూడ నయియున్నవి. [కం॥ అ॥ శా॥]

౨

ఖాజీపేట దర్గా శాసనము (చూ. అనుక్రమణిక)

తూర్పు

1. సామన్తవిష్టివశః శ్రి (శ్రీ) మా న్కాకతిపు
2. రాధినాథొ (థో) బె (బే) తః [।] చొ (చో) శక్ష్మాపా
3. శ్చమూవార్ద్ధి (ర్ధి) ప్రమథనసమార్జ్జి (ర్జి)
4. తొ (తో) జ్జి (?) తలక్ష్మ్యా (క్ష్మ్యా)ః॥ పుత్ర (త్రి) స్తస్య జగత్ప
5. విత్రచరితః ప్రొ (ప్రో) లక్ష్మాపాల
6. కొ (కో) [।] నిర్వ్వ (ర్వ) క్రి (క్రీ) కృతచక్రకూట విష
7. యో భద్రంగవిద్రావణః [।] జిత్వా
8. కొంకణమణ్డ్లొ (లో) నిజయశశ (శ్శ) ం
9. వా (పా) లితాశః [।] పరాధ్యా (?) త్సాయ్యార్ (యార్) య్యుర్ (యుర్)
10. జనస్తుత్యవిసరత్కి (త్కీ) ర్తి (తిర్) [ః] సమావర్త్త (ర్త)

11. యత్ । స ఎ (ఏ) వ ॥ జిత్వా సాన్త్రర * *¶
12. యాన్ పృథురనా కొడ్వత్రి
13. దుర్గాత్మజం [।] హత్వాజౌ గుణసాగరస్య
14. పురకూదె (దే) శం చ గొన్నాహ్వాయం [।] తత్ర
15. ద్భాయుత మన్మకొండ విషయ [ం] * †
16. ళొ (లో) క్యమల్లక్షమా ధ (ధీ) శా చ్ఛాస
17. నబద్ధ ముద్ధత జయి (యీ) సంలబ్ధవా
18. న్యాశ్వతః ॥ సూ (శూ) ను రస్య పరశూ పద
19. వా న్ని (?) శ్చొ (శ్చో) శమాశవముదె (దే) భమృ
20. గా (గే) శ (శ) ః [।] విక్రమె (మే) ణ భువి విక్ర
21. మచక్రి ((క్రీ) [।] బె (బే) తభూపతి రితి ప్ర
22. థితొ (తోఽ) భూత్ ॥ అన్మకొణ్డాపురి (రీ) వా
23. టి (టీ) ం తి (తీ) ర్థ (ర్థ) ం శివపురాహ్వయం [।]
24 తత్ర స్వ నామ్నా సొ దె (దే) వాలయ మ
25. చి (చీ) కరొ (రో) త్ ॥ * * * * *

షరా :—ఈ శాసన ప్రతిబింబము ధనమిచ్చి తెప్పించుకొనిన హైద్రాబాదు ఆంధ్రపరిశోధకసంఘము వారివద్దనుండగా జూచి వ్రాసికొంటిని. కాని అది వ్రాసికొనినప్పుడు, ఈ గ్రంథమున కనుబంధముగా ప్రకటించెదమను నుద్దేశ్యము లేనందున ఇతరత్ర ప్రకటించిన దానికన్న మేలుతరముగా నుండునట్లు వేయుటకు దగిన జాగ్రత్త పుచ్చుకొనలేదు. [పరిష్కర్త, వే. గు. శా.]

¶ ఇక్కడ రెండక్షరములు విచిత్రముగా వ్రాయఁబడినవి. ఇతరులు 'మన్వ' అని చదివిరి.

† ఇక్కడక్షరము 'త్రై' వలె గానవచ్చినది. కాని 'త్రైలోక్యమల్ల' అని శ్రీయుత మారేమండ రామారావుగారు B. A. (honrs) M.R.A.S. (చూ. ఆంధ్రేతిహాస సంఘపత్రిక, సంపు. 8 సంచిక 1.)

3

గూడూరి శాసనము

శ్రీ

చ. అనుపమదుర్జయాన్వయసు ♦ ధాబ్ధి ననేకులు రాజనందనుల్
సనినబిఱంద వెన్నఁడను ♦ సంభవుఁడయ్యె నతిప్రసిద్ధుఁడై
వినుతవిరోధి మండలిక ♦ వెన్నఁడు వెన్నుఁడపోలె ; వానికిన్
ఘనుఁడగు నెఱ్ఱభూపతి ♦ జగద్వినుతుం డుదయించెఁ గీర్తితోన్

చ. భావితకీర్తి నాతనికి పాండవ ♦ మధ్యమ భీముఁడో యనం
గావిరి యాలభీమనృపు ♦ ఘస్మరుఁడై యుదయించె; వానికిన్
భూవినుతుండు, మండలిక ♦ భూషణుఁ డెఱ్ఱ నరేంద్రుఁ డుత్తమ
శ్రీవినుతుండు, బంధుజన ♦ సేవ్యుఁడు దా నుదయించె నున్నతిన్

చ. అసఁడని బొట్టబేత వసు ♦ ధాధిపుఁ జేకొని వానివైరిను
ద్ధతమునఁ జంపి, యాకొలవి ♦ దేశమునందుఁ బ్రతిష్ఠ సేసి, త
త్తనయుస మేతుఁడో[డగని-◡]యుము బిట్టఱగద్యనంబు? నఁ
ప్రతిముఁడు వానిదా మొగుడు ♦ పర్సియు పంద్రఁడు నెఱ్ఱఁడా
డాం ప్రుఁడై.

చ. అరుదగునట్టి యెఱ్ఱనృపు ♦ నంగన గాము*సా(మ)ని యాకమే
ల్గరదని (?) బేతభూవిభునిఁ ♦ గాకతివల్లభుఁ జేసి వానిఁ దాఁ
బరగఁగఁ జేతఁ బెట్టి ఘనుఁ ♦ బల్లవ రాయని యాగిజొచ్చె భా
స్కరవిభు చక్రవర్తిఁగని ♦ కాకతి నిల్పుట కోటి సేయదే.

---

* లఘ్వక్షర మొకటి తక్కువపడినది. దానిని పూర్తి చేసితిని (కం. అ. శా.)

ఉ. కారక (?) కాలుఁడై పడుసెగాడ (ట) యనాయకుఁ జంపిసూ
రఁడ
న్వేలుపుగొండ [◡] ర్యనృపు ♦ వేలుపుగొండననిల్పి వానిచే
మేలుగ మూడుముప్పయిని(?)మేలుగనేరెడు బోదిపాడునుం
మేలుగ చేకుమావిడులు ♦ మేలుగ రెండయ(?)రాజుసంగఁడై

* * * * *
* * * * *

[ఈ శాసనము ప్రకటింపఁ బడని తెలంగానా శాసనముల ప్రతులలో నిది ఒక మిత్రుని యొద్ద నుండి శాసనశిలమీది వరుసకు సంఖ్యలువేసి వ్రాసికొనియున్న దానిని నిచ్చట పద్యపాదములక్రింద విభాగము చేసి, కొన్ని మార్పులతో నిచ్చినాను. ఇది ప్రతిబింబముతో వేయఁదగిన తెనుఁగు పద్యగద్యయుతంబైన శాసనము. అప్పటి తెనుఁగు భాషయొక్క వైఖరి గొంత తెలిసికొన వీలగును. ప్రస్తుతమింతకంటె మంచిస్థితిలో దీనిని బ్రకటింపఁజాలక పోవుచున్నాను. (కం. అ. శా.)

౪

గణపేశ్వరశాసనము. [Epig. Indica. Vol. III.]

శ్లో. అస్త్యూర్జితాం కాకతి వంశజానాం
నరేశ్వరాణాం కులరాజధానా
ఆంధ్రావనీమండల మన్మకొండ
నామాభిరామం నగరం ధరిత్ర్యాం ౧

శ్లో. తత్ర స్థితః ప్రోలధరాధినాథః
స్వబాహు నిర్యాణధరాంవరక్ష (?)
యస్యప్రతాపోజ్వలనో సమంతా
చ్ఛత్రుక్షితీశాశ్చలభా బభూవుః ౨

శ్లో. కేచిత్తైలపదేవవత్ గజహయం యుద్ధాజిరే త్యాజితాః
కేచిత్ దూరమపోహితాః సమరతో గోవింద దండేశవత్
కేచిత్ స్వస్వపదేషు యేననిహితో చోడోదయక్ష్మేశవత్
* * * * * 3

శ్లో. తస్మాన్నోప్పలన్నృపేశ్వరా
న్ముప్పల (మ) దేవ్యాం బభూవతుః,
పుత్రౌ రిపున్నృపమదేభ సింహౌ
రుద్ర మహాదేవ భూపతీ ఖ్యాతౌ ౪

శ్లో. ఉన్మృష్టాణి పురాణి యేన కథయం త్యాపూర్యత తజ్జనైః
తత్తన్నామభి రోరుగల్లునగరే నిర్మాపితా వాటికాః
కించన్వేషు కృతేషు తేష్వథ పురేష్వాపూర్యనూత్నైః జనైః
శ్రీరుద్రేశ్వరసంజ్ఞయా విరచితాః ప్రఖ్యాత దేవాలయాః ౫

[షరా :—ఈ శాసనము మ. రా. శ్రీ మారేమండ రామారావుగారి దగ్గరనుండగా వారుచదువగా నేనువ్రాసికొంటిని. అనుబంధముకొఱకు శాసనములకై వెదకుచుండగా నిది కనఁబడినది. వేయి స్తంభాలగుడిలోని యంశములను స్థిరపరచు కొన్ని విషయము లుండుటఁబట్టి దీని ప్రాముఖ్యత గమనింపఁ దగినది. అయినను మూఁడవశ్లోకములోని నాల్గవపాదము నేను వ్రాసికొను

వే. గు. శా.

The supposed head of Pratap Rudra lying in the Sambhuni Gudi, Warangal Fort



ఓరుగంటి కోటలోని శంభునిగుడి యం దున్న
ప్రతాపరుద్రుని శిరస్సు

టలోఁ గాఁ బోలు మఱచుటచే దానినిఁ బూర్తిచేయ నాకు వీలుచిక్కినది కాదు. ఆ నాల్గవపాదమున ప్రోలరాజు మంథెన్న గుండరాజును చంపిన విషయము నెత్తికొని యుండునని నేనూహించుచున్నాను. అచ్చుతొందఱలో నీ శాసనశ్లోకములను సరియగు పాఠముతో నీయలేక పోవుచున్నాను.

[కం. అ. శా.]

వే. గు. శా. అనుక్రమణిక

ప

బ

భ

మ

ల

వ

వే. గు. శా. అనుక్రమణిక

శ

స

హ

షరా : అనుక్రమణికలోని శ్లోకములసంఖ్య అనగా 'మూలము అనువాదము' అను శీర్షిక క్రింద నున్న శ్లోకములసంఖ్య యని భావింపవలయును. etc.

వే. సు. శా. అనుక్రమణిక.

అ

ఆ

వే. గు. శా. అనుక్రమణిక

గ

వే. గు. శా. అనుక్రమణిక

చ

ఛ

జ

ఝ

ట

డ

ణ

త

ద

వే. గు. శా. అనుక్రమణిక

న

శుద్ధపత్రము

పుట.	తప్పు.	ఒప్పు.	పఙ్క్తి
3	బెంగాల్ ఏషియాటిక్ జర్నలులో	బెంగాలు ఏషియాటిక్ సొసైటి జర్నలులో	5, 6
,,	బెంగాలురోయల్	బొంబయి బ్రాంచి రోయల్	7
8	అనుష్ఠుభ్	అనుష్టుభ్	15, 16
9	క్రీ. శ. 1162	క్రీ. శ. 1163	2
11	అట్టికవిత్వ సంపద.	అట్టి కవిత్వసంపద	8
,,	వెయ్యి స్తంభాలగుడి	వేయి స్తంభాలగుడి	21
12	పండితుఁ డన్నాఁడట	పండితుఁడన్నాఁడఁట	10
,,	శ్రీయుత కృష్ణశాస్త్రిగారు	శ్రీయుత రా. బ. హెచ్. కృష్ణశాస్త్రిగారు	15
13	బెంగాలు ఏషియాటిక్ రోయల్ సొసైటిలో	బొంబయి బ్రాంచి రోయల్ ఏషియాటిక్ సొసైటి జర్నలులో	1
13	వే. గు. శా. పీఠిక	వే. గు. శా. ఉపక్రమణిక	9
13	అట	అఁట	
	చదివిరట	చదివిరఁట	22
	తెలిపిరట	తెలిపిరఁట	61
	చున్నారట	చున్నారఁట	15
13	దంతామాతికాంతాశ్రయ	దంతామాతికాంత్యాశ్రయ	25
19	చారిత్రక స్త్రీపురుషులు	చారిత్రిక స్త్రీపురుషులు	1
20	విధవత్వము	విధవాత్వము	10
23	వెయ్యి స్తంభాల	వేయి స్తంభాల	పఙ్క్తి
23		* స్టారుమార్కు ఇదివరకున్న పఙ్క్తికి తరువాతి పఙ్క్తిలో శా. శ. ౧౦౩౭ తరువాతనున్నట్లు పాఠకులు తలపవలెను.	

23	బ్రశంస	ప్రశంస	24
24	జలంధేశ్వర	జలంధరేశ్వర	22
25	వలసియున్నను	వలసియున్నది అని మార్చుకొనవలెను. దీని తరువాత 'పేరా' చివరవఱకున్న వాక్యములు వదలివేయవలెను. దీనికి సంబంధించిన ఫుట్ నోటును గూడ వదలివేయఁదగు.	,,
26	No. 1005	No. 1095	ft. note.
28	కృష్ణశాస్త్రి (బి.ఎ.) గారు	శ్రీయుత రా. బ. హెచ్. కృష్ణశాస్త్రి బి. యే. గారు, ఇట్లు వీరిపేరు వచ్చినప్పుడెల్ల సవరించుకొనవలె.	16
29	మంధన్యగుండాధిపు......	మంధన్యగుండాధిపు...—	12
35	Ref. List of Antiquaries	Ref. List of Antiquities.	ft. Note.
34-35		'కాని ఇంతకుముందు .... రుద్రదేవుఁడు రాజ్యమునకు వచ్చినట్లు నిర్ణయింపవలసియుండును' అను మాటలు పూర్తిగా విడిచిపెట్టవలెను. 34 పుటలో 27 పఙ్క్తినుండి 35 వ పుట 2 వ పఙ్క్తి వఱకు	
39	శా. శ. ౧౦౪౧ అనగా క్రీ. శ. 1219_20.	శా. శ. ౧౦౪౧ అనగా క్రీ. శ. 1119-20	23
42		రుద్రుని భార్య అన్నమదేవుల శాసనము 1148 ఎ. డి. నుఅ వాక్యమును విడిచిపెట్టవలెను.	15, 16
42	దుర్వ్యయశః	దుర్వ్యశః	32
42	వెయ్యిస్తంభాలగుడి	వేయిస్తంభాలగుడి	22

42	సంపు, ౧-౧ సంచిక	సంపు. ౨-౧ వ సంచిక	ft. Note
44	యాది విభుండిల	యా విభుండిల	పద్యపఙ్క్తి ౧
45	... చరిత్రలనుండి	చరిత్రనుండి	22
46	గ్రంధభాగములను	గ్రంథభాగములను	10
48	వెయ్యి స్తంభాల	వేయి స్తంభాల	1
,,	జిత్వా పా నర మన్వయా పృధువపాగోడ్వ్ర ...	జిత్వా పా నరమన్వయాన్ప్ర ధువనాశోడ్వ్రి	శ్లో. ప. ౧
48	శాశ్వతః	శాశ్వతం	శ్లో. 4 వ పఙ్క్తి.
,,	దొరకినది	దొరకినది	20
,,	పోలరాజు	ప్రోలరాజు	21
50	పేరున	పేర	24
52	వెయ్యిమంది	వేయిమంది	17
54	మల్లికారునుఁడే	మల్లికార్జునుఁడే	54
	సిఢ్దాద్రి	సిద్ధాద్రి	26
59	కృపానది	కృష్ణానది	8
61		మద్ది చెఱువుల గ్రామమనుటకు బదులుగా శ్రీశైలమని శీర్షికను చదువవలెను.	
61	అప్చర్	అప్పర్	చివరపఙ్క్తి.
62	నేమారెడ్డి	వేమారెడ్డి	8
66		'త' అని చదువవలెను. అని రెండు సార్లు పడినది. మొదటిపఙ్క్తిలో నిది విడిచివేయవలెను.	ft. Note
66	సా (సోఁ)	సా (సోఽ)	శా. ప. 18
,,	(పి)	(ప్రీ)	శా. ప. 13
67	దజా [।]	ఈ బ్రాకెట్టు, దీనిలోని నిలువుగీత యు శా. ప. 33 లోని లీలయా అనుమాట తరువాతఁ జేర్పవలెను.	శా.ప.32

,,	యుద్దైబబంధ	యుద్ధ (ద్ధే) బబంధ	శా. ప. 28
69	వర (ర)	వర (రే)	శా. ప. 22-63
,,	శ్రీగిరిశై (శ్రే)	శ్రీ (శ్రీ) గి etc.	శా. ప. 7_48
,,	ఉనత్తా	ఉన్మత్తా	శా. ప. 27_68
70	క్షితిలతల etc.	క్షితితల etc.	శా. ప. 36_77
72	జగన్మండలం	జగన్మండలం [।]	శా. ప. 20_109
,,	నగరి (రి)	నగరి (రీ)	శా. ప. 16_105
,,	వసంతస్య	వసంతస్య	శా. ప. 17_106
73	య (ం)	య [ం]	శా. ప. 30_119
74	పృధ్వీ (ద్వీ)	పృథ్వీ (థ్వీ)	శా. ప. 31_120
,,	శశ్వద్వి (ద్ధ్వి)	శశ్వద్వి (ద్ధ్వి)	,,
,,	కు (ం)	కు [ం]	శా. ప. 33_122
,,	తె (తే)	తె (తే)	శా. ప. 36_125
75	స్పర్ధాణ (ధాణ ?)	స్పర్ధాణ (ధాణ) ం	శా. ప. 43_132
,,	మాక్రృధాః	మాక్రృథాః	శా. ప. 43_132
,,	జౌదార్యేణ	ఔదార్యేణ	శా. ప. ,,
,,	దైర్యేణ	ధైర్యేణ	శా. ప. 44_133
,,	[శా] (ః)	[శా]. తప్పులోగల బ్రాకెట్టు, పైపజ్క్తిలోని 'రచితం' తరువాతి స్టారుమార్కు తరువాత నుండవలసినది క్రిందికి జరుపఁబడినది పైకి తెచ్చుకొనవలెను.	శా: ప. 46_135
76	ద్య * దఖండ	ద్య * ద్యదఖండ	శా. ప. 52_141
,,	హె (హే)షుజాకుర etc.	గ్రృహె(హే)షుకుర etc.	శా. ప. 58_147
,,	జాతచె (చె)	జాతచె (చే)	,,
77	యం [।] చ్ఛత్రూ etc.	యం [।] చ్ఛత్రూ etc.	శా. ప. 2_152

78	ఖేటకం	లనామఖేటకం	శా. ప. 15_164
88	దస్త్రీకుమారే	దస్రౌకుమారా	14 శ్లో. 3వ పాదము
90	కులేనాహీనో	కులే నహీనో	శ్లో. 17
106	తస్యాస్తేనునుమ కొండమనాపు etc	తస్యాస్తేనుమ కొండనామ etc	43 శ్లో. 1వ పాదము
,,	(పుటసంఖ్య) 166	106	
107	[తూ. వై. 54-50 ప.]	[తూ. పై. 54_56 స.	44 శ్లో. క్రింద

పూలతోఁట గ్రంథమాలకు

శాశ్వత చందాదారులు

౧ శ్రీయుత గోవిందరావు దేశపాండ్యాగారు, తహస్సీల్‌దారుఁడు, నైజాం.

పోషకులు

౨ మ. రా. శ్రీ రాజారంగరావు బహద్దరుగారు, జాగీర్దారు, గాలీగూడెం. హైద్రాబాదు దక్కన్.

సహాయకులు

౧ మ.రా. శ్రీ మారేమండ నరసింగరావు పంతులుగారు, రిటైర్డుఅసిస్టెంట్ ఆడిటరు, నైజాం రైల్వే, మకాం:—హనుమకొండ.

౨ బ్రహ్మశ్రీ చావలి వేంకటనర్సింహశాస్త్రిగారు, గుల్బర్గ, నైజాం.

౩ మ. రా. శ్రీ అయితంరాజు కొండలరావుగారు, హెడ్‌మాష్టరు, వనపర్తి.

౪ మ. రా. శ్రీ శ్రీరాం రావుగారు హైకోర్టువకీలు, హనుమకొండ.

౫ మ. రా. శ్రీ జగన్నాథరెడ్డిగారు, పిండిప్రోలుదేశముఖు, మానుకోట తాలూకా, నైజాం.

౬ Mr. N. T. Rajah, కిషనుపురం, హనుమకొండ.

౭ మ. రా. శ్రీ నాయని రంగారెడ్డిగారు, సిరిపోలుదేశముఖు, నైజాం.

౮ ,, నెల్లుట్ల శేషగిరిరావుగారు, మక్తేదారు, వకీలు, హనుమకొండ.

౯ ,, ఎతిరాజులుగారు, కంట్రాక్టరు, పి. డబ్ల్యూ. డి. కరీంనగర్.

౧౦ Mr. Nallaballi, Supervisor P. W. D. నైజాం.

౧౧ ,, పామలపర్తి సదాశివరావుగారు, దేశముఖు దేవునూరు, వరంగల్ త ॥

వెల సులభము !　　　　　　　　　　　　　　　ఫల మధికము !

వ్రణాంతక నవనీతము

(పైన వ్రాయుటకు మాత్రమే)

ఇది గజ్జి, చిడుము, గోకుడుపుండ్లు, సెగ గడ్డలు, తల మీది పుండ్లు, తామర, రణములు, నారిపుండ్లు, విషపుపుండ్లు, ఇంక నిట్టి వాటిని శీఘ్రముగా మాన్పును. మండదు. చల్లగా ఉండును. చెప్పులు కరుచుట వలన కలిగిన పుండ్లు, కాలిన పుండ్లు వీటిని గూడ మాన్పును.

అనేకులచే వాడబడి మిగుల హెచ్చుగా కొనియాడ బడినది. వేలకొలది యోగ్యతా పత్రములు పొందినది.

వెల సీసా　0—5—0

దేశ మంతటా ఏజంట్లు కావలెను. మంచి కమిషను ఇవ్వబడును.

ఆనందాశ్రమము

హనుమకొండ

(Via) కాజీపేట, N. S. Ry.